RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

Gk MEDIA

ప్రచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 95, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, బుధవారం - 09 - జూలై - 2025 , వెల రూ.5/-

# శ్రీశైలం వద్ద కృష్ణమ్మకు జలహారతి ఇచ్చిన సీఎం చంద్రబాబు

శ్రీశైలంలో సీఎం చంద్రబాబు పర్యటన

జులై తొలివారంలోనే నిండిన జలాశయం

4 గేట్లు ఎత్తి కృష్ణమ్మకు జలహారతి

రాయలసీమను రతనాల సీమగా మార్చడమే లక్ష్యం

జీడిపల్లి, కుప్పానికి నీటి విడుదలకు గడువు నిర్దేశం

గత ప్రభుత్వం సీమను పట్టించుకోలేదని విమర్శ



వివరాలు 2లో..

అమరావతి: శ్రీశైలంలో పర్యటించిన ఏపీ సీఎం చంద్రబాబు, కృష్ణమ్మకు జలహారతి సమర్పించి, ప్రాజెక్టు నాలుగు గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో రాయలసీమ అభివృద్ధికి తన ప్రభుత్వ ప్రాధాన్యతలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కూడా పాల్గొన్నారు.

రాయలసీమకు జలకళ

ప్రాజెక్టుకు నీటిని విడుదల చేయడానికి ముందు శ్రీశైల మల్లన్నకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాయలసీమను రతనాల సీమగా మార్చాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. మల్లన్న ఆశీస్సులతో ఈ ప్రాంతం సుభిక్షంగా వర్ధిల్లుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. "నా జీవితంలో ఇది అత్యంత సంతోషకరమైన రోజు. జులై మొదటి వారంలోనే శ్రీశైలం జలాశయం నిండుకుండలా మారడం శుభపరిణామం. జలాలే మన నిజమైన సంపద, సాగునీటి ప్రాజెక్టులే ఆధునిక దేవాలయాలు. వాటితోనే రైతుల కష్టాలు తీరతాయి. ప్రస్తుతం శ్రీశైలం జలాశయంలో 200 టీఎంసీల నీరు అందుబాటులో ఉంది" అని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు.

## డీకే శివకుమార్ ముఖ్యమంత్రి కావడం ఖాయం మరో కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆసక్తికర వ్యాఖ్యలు



2లో

కర్ణాటకలో మరోసారి తెరపైకి వచ్చిన ముఖ్యమంత్రి మార్పు అంశం

ముఖ్యమంత్రి కావాలన్న ఆకాంక్షను ఇటీవల బహిరంగంగా వెల్లడించిన డీకే శివకుమార్

డీకేకు మెజారిటీ ఎమ్మెల్యేల మద్దతు ఉందని తాజాగా ఎమ్మెల్యే యోగేశ్వర్ వ్యాఖ్య

దాదాపు 100 మంది ఎమ్మెల్యేలు డీకే వైపేనంటూ జోరుగా ప్రచారం

## కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్‌తో అచ్చెన్నాయుడు భేటీ



2

★ ఏపీకి మూడు కొత్త బోర్డులు.. కేంద్ర మంత్రికి అచ్చెన్నాయుడు కీలక వినతులు

★ గుంటూరు, శ్రీకాకుళం, చిత్తూరులకు వ్యవసాయ బోర్డుల ప్రతిపాదన

★ విభజన చట్టం ప్రకారం శ్రీకాకుళంలో అగ్రికల్చర్ యూనివర్సిటీకి విజ్ఞప్తి

## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం... మరింత క్లారిటీ ఇచ్చిన సీఎం చంద్రబాబు!




2లో

● ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై సీఎం చంద్రబాబు స్పష్టత

● స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15 నుంచి పథకం ప్రారంభం

● ఉచిత ప్రయాణం కేవలం జిల్లా పరిధిలోనేనని కీలక వెల్లడి

● శ్రీశైలం పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ప్రకటన



2లో

## తండ్రిని మించిన తనయుడు జగన్.. మళ్లీ అధికారంలోకి వస్తాం

కూటమి ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడుతోందన్న వైవీ

కూటమి అరాచకాలపై పోరాడాలని పార్టీ శ్రేణులకు పిలుపు

తండ్రిని మించిన సంక్షేమాన్ని జగన్ అందించారని కితాబు

## ఢిల్లీలో వైఎస్సార్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు



2లో

ఢిల్లీలో వైఎస్సార్ జయంతి సందర్భంగా నివాళులర్పించిన ముఖ్యమంత్రి రేవంత్

ఇందిరమ్మ ఇళ్లు, రుణమాఫీతో వైఎస్సార్ ప్రజల మనసు గెలిచారన్న ముఖ్యమంత్రి

రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలన్నది వైఎస్సార్ ఆశయమని వ్యాఖ్య

ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తామని స్పష్టీకరణ

మాజీ ప్రధాని చంద్రశేఖర్ వర్ధంతి సందర్భంగా ఆయనకూ నివాళు

## మా అనుభవం ముందు కేటీఆర్ ఒక జీరో.. చిన్నపిల్లాడిలా మాట్లాడుతున్నారు: జగ్గారెడ్డి

● మా రాజకీయ అనుభవం ముందు కేటీఆర్ జీరో

● ముఖ్యమంత్రి రేవంత్‌తో చర్చించే స్థాయి కేటీఆర్‌కు లేదు

● కేటీఆర్ సర్పంచ్‌గానైనా గెలిచారా అని ప్రశ్న

● పదవి పోగానే కేటీఆర్ అల్లాడిపోతున్నారని వ్యాఖ్యలు

● గాడిదలు లాంటి మాటలంటే సహించేది లేదని హెచ్చరిక

● కేటీఆర్ విమర్శలు ఆపితే మేమూ ఆపేస్తామన్న జగ్గారెడ్డి




హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. తమ సుదీర్ఘ రాజకీయ అనుభవం ముందు కేటీఆర్ ఒక జీరో అని, ఆయన ఒక చిన్న పిల్లాడిలా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చర్చకు పిలిచే స్థాయి కేటీఆర్‌కు లేదని అన్నారు. మంగళవారం నాడు గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడిన జగ్గారెడ్డి, కేటీఆర్ రాజకీయ

## ఏపీ రియాలిటీ రంగంలో పెట్టుబడులు పెట్టండి... ప్రెస్టీజ్ గ్రూప్‌కు మంత్రి నారా లోకేశ్ ఆహ్వానం



2లో

బెంగళూరులో ప్రెస్టీజ్ గ్రూప్ ఛైర్మన్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ

ఏపీ రియాల్టీ రంగంలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానం

అమరావతి, విశాఖ, రాయలసీమలో అభివృద్ధిని వివరించిన లోకేశ్

## వైఎస్సార్ జయంతి - ఇడుపులపాయలో వైఎస్ఆర్ ఘాట్ వద్ద వైఎస్ జగన్ నివాళి



2లో

వైఎస్సార్ జిల్లా : దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి నేడు. ఈ సందర్భంగా వైఎస్సార్ తనయుడు, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పించారు. ఆ సమయంలో ఆయన తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో విజయమ్మ, వైఎస్ భారతి,



2లో

## తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిని కలిసిన మంద కృష్ణ మాదిగ!

▶▶ పెన్షన్ల పెంపు హామీపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసిన మందకృష్ణ

▶▶ దివ్యాంగులను ప్రభుత్వం మోసం చేసిందని తీవ్ర ఆరోపణలు

▶▶ ఆగస్టు 13న ఎల్బీ స్టేడియంలో 'దివ్యాంగుల మహాగర్జన'కు పిలుపు

▶▶ ఈ నెల 13 నుంచి జిల్లాల వారీగా సన్నాహక సమావేశాలు

# బాహుబలి బలంతో కాంగ్రెస్ క్యాడర్.. సర్పంచ్ ఎన్నికలకు సై..!

★ 27 మంది వైస్-ప్రెసిడెంట్లు, 69 మంది జనరల్ సెక్రటరీలతో జంబో కమిటీని ఏఐసీసీ ప్రకన

★ సంస్థాగతంగా పార్టీ బలోపేతానికి, పదవుల భర్తీపై కీలక ఆదేశాలు

★ జూలై 7న ఉమ్మడి జిల్లాల వారీగా 10 మంది నేతలను ఇంచార్జ్‌లుగా నియామకం

★ జూలై 14న 2.89 లక్షల మందికి కొత్త రేషన్ కార్డుల జారీకి ప్రభుత్వం శ్రీకారం

★ సామాజిక న్యాయ సమరభేరి కీలక పరిణామం



2లో

హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్‌లో పదవుల జోష్ కనిపిస్తోంది. సమర్థవంతమైన నాయకత్వానికి బాధ్యతలు అప్పగించి క్షేత్రస్థాయిలో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయానికి ఆ పార్టీ పూర్తి స్థాయిలో దృష్టి కేంద్రీకరించినట్టు తెలుస్తోంది. ఇటీవల తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ)లో వైస్-ప్రెసిడెంట్లు, జనరల్ సెక్రటరీలు, జిల్లా ఇన్‌చార్జ్‌ల నియామకాలతో పార్టీలో కొత్త ఊపు సంతరించుకుంది. ఈ నియామకాలు కేవలం పదవుల భర్తీ కోసం మాత్రమే కాకుండా, పార్టీ కోసం దశాబ్దాలుగా కష్టపడిన నాయకులకు గుర్తింపు ఇవ్వడం, సామాజిక న్యాయాన్ని పార్టీ పదవుల్లో అమలు చేసి చూపడం, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి జరిగినట్టు టీపీసీసీ వర్గాలు చెబుతున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో విజయం, లోక్‌సభ ఎన్నికల్లో గణనీయంగా సీట్లు పెంచుకున్న కాంగ్రెస్ తదుపరి స్థానిక సంస్థల ఎన్నికల్లో తన ఆధిపత్యాన్ని ప్రదర్శిచేందుకు క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతంపై దృషిసారించింది. అందులో భాగంగా ముందుగా టీపీసీసీ కొత్త కార్యవర్గ కూర్పును ప్రకటించింది. 27 మంది వైస్-ప్రెసిడెంట్లు, 69 మంది జనరల్ సెక్రటరీలతో జంబో కమిటీని ఏఐసీసీ ప్రకటించింది.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం.. ప్రభుత్వానికి చేరిన కీలక నివేదిక.. వీడనున్న మిస్టరీ!

✤ 241 మంది మృతికి కారణాలపై కొనసాగుతున్న దర్యాప్తు

✤ విమానం బ్లాక్ బాక్స్‌ల డేటాను విశ్లేషిస్తున్న అధికారులు

✤ రెండు ఇంజిన్లు ఒకేసారి ఆగిపోవడంపై ప్రధానంగా దృష్టి



2

ఢిల్లీ:దేశవ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని నింపిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై దర్యాప్తులో కీలక ముందడుగు పడింది. ఈ ఘోర దుర్ఘటనకు సంబంధించిన ప్రాథమిక నివేదికను ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో పౌర విమానయాన మంత్రిత్వ శాఖకు సమర్పించింది. గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ సహా 241 మందిని బలిగొన్న ఈ ప్రమాదంపై దర్యాప్తు బృందం



2

## సీఎం రాకున్నా పర్లేదు, మంత్రులైనా చర్చకు రావాలని కేటీఆర్ డిమాండ్

రైతు సంక్షేమంపై చర్చకు సిద్ధమంటూ ప్రెస్ క్లబ్‌కు కేటీఆర్

## డీకే శివకుమార్ ముఖ్యమంత్రి కావడం ఖాయం

## మరో కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆసక్తికర వ్యాఖ్యలు

ఢిల్లీ:అధిష్ఠానం ఎంత సర్దిచెప్పినా కర్ణాటక కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి మార్పు వ్యవహారం సద్దుమణగడం లేదు. నాయకత్వ మార్పు ఉండదని పార్టీ హైకమాండ్ స్పష్టం చేసినా, క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు మద్దతుగా ఎమ్మెల్యేలు ఒక్కొక్కరిగా గళం విప్పుతుండటంతో ఈ వివాదం మరోసారి భగ్గుమంది. డీకే శివకుమార్ తదుపరి ముఖ్యమంత్రి కావడం ఖాయమని, ఆయనకు మెజారిటీ ఎమ్మెల్యేల మద్దతు ఉందని కాంగ్రెస్ ఎమ్మెల్యే సీపీ యోగేశ్వర్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. మంగళవారం నాడు యోగేశ్వర్ మాట్లాడుతూ "డీకే శివకుమార్‌ను ముఖ్యమంత్రిగా చూడాలని చాలామంది ఎమ్మెల్యేలు కోరుకుంటున్నారు. ఇది నా ఒక్కడి అభిప్రాయం కాదు, రాష్ట్ర ప్రజల ఆకాంక్ష కూడా ఇదే" అని అన్నారు. అయితే, తుది నిర్ణయం పార్టీ అధిష్ఠానం చేతిలోనే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల పార్టీ ప్రధాన కార్యదర్శి రణదీప్ సూర్జేవాలా.. సీఎం సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లతో చర్చలు జరిపి, నాయకత్వ మార్పు ప్రసక్తే లేదని ప్రకటించారు. అయితే, ఆ ప్రకటన వెలువడిన కొద్ది రోజులకే సోమవారం నాడు డీకే శివకుమార్ స్వయంగా తన మనసులోని మాటను బయటపెట్టారు. "ముఖ్యమంత్రి పదవిని ఆశించడంలో తప్పేముంది?" అని ఆయన ప్రశ్నించడం ఈ వివాదానికి మరింత ఆజ్యం పోసింది. డీకే వ్యాఖ్యల తదనంతరం ఆయనకు మద్దతుగా ఎమ్మెల్యేలు ముందుకు రావడం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

## ఏపీ రియాలిటీ రంగంలో పెట్టుబడులు పెట్టండి...

## ప్రెస్టీజ్ గ్రూప్‌కు మంత్రి నారా లోకేశ్ ఆహ్వానం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు పెట్టాలని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రముఖ నిర్మాణ రంగ సంస్థ ప్రెస్టీజ్ గ్రూప్‌ను ఆహ్వానించారు. ఈ మేరకు బెంగళూరులో ప్రెస్టీజ్ గ్రూప్ ఛైర్మన్ ఇర్ఫాన్ రజాక్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జాయాద్ నౌమాన్‌లతో లోకేశ్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ప్రస్తుతం పూర్తి అనుకూల వాతావరణం ఉందని ఈ సందర్భంగా ఆయన వారికి వివరించారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని లోకేశ్ వారికి వివరిస్తూ, "సుమారు రూ.65 వేల కోట్ల వ్యయంతో అమరావతి రాజధాని పనులు వేగంగా సాగుతున్నాయి. గూగుల్, టీసీఎస్ వంటి దిగ్గజ సంస్థల రాకతో విశాఖపట్నం ఐటీ హబ్‌గా రూపాంతరం చెందుతోంది. మరోవైపు రాయలసీమలో రిలయన్స్, రెన్యూ వంటి సంస్థలు గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి" అని తెలిపారు. గడిచిన ఏడాది కాలంలోనే వివిధ సంస్థలు రాష్ట్రంలో రూ.9.5 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టాయని ఆయన గుర్తుచేశారు. ఏపీలో 'ప్లగ్ అండ్ ప్లే' పద్ధతిలో మౌలిక వసతుల కల్పనకు సహకరించాలని లోకేశ్ కోరారు. మంత్రి విజ్ఞప్తిపై ప్రెస్టీజ్ గ్రూప్ ఛైర్మన్ ఇర్ఫాన్ రజాక్ సానుకూలంగా స్పందించారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టే అవకాశాలను తప్పకుండా పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కాగా, దేశంలోని 13 ప్రధాన నగరాల్లో కార్యకలాపాలు సాగిస్తున్న ప్రెస్టీజ్ గ్రూప్ ఇప్పటివరకు 350కి పైగా ప్రాజెక్టులను పూర్తి చేసింది. రియల్ ఎస్టేట్ రంగంలో క్రిసిల్ డీఏ1 రేటింగ్ పొందిన ఏకైక భారతీయ సంస్థ ఇదే కావడం గమనార్హం.

## వైఎస్సార్ జయంతి - ఇడుపులపాయలో

## వైఎస్ఆర్ ఘాట్ వద్ద వైఎస్ జగన్ నివాళి

మొదటి పేజి తరువాయి

అనంతరం నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో విజయమ్మ, వైఎస్ భారతి, ఇతర కుటుంబ సభ్యులు, వైఎస్సార్సీపీ నేతలు, పెద్దఎత్తున అభిమానులు పాల్గొన్నారు. వైఎస్ జగన్ రాకతో ఇడుపులపాయ కోలాహలంగా మారింది. జననేతను చూసేందుకు, కరచలనం చేసేందుకు, ఫొటోలు దిగేందుకు భారీ ఎత్తున అభిమానులు ఘాట్ వద్దకు పోటెత్తారు.

మిస్ యూ డాడ్..

వైఎస్సార్ జయంతిని ఆయన తనయుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి భావోద్వేగానికి లోనయ్యారు. మిస్ యూ డాడ్ అంటూ ఎక్స్ ఖాతాలో ఇవాళ ఇడుపులపాయలో వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పించిన ఫొటోలను పంచుకున్నారు.

ఆందోళన వద్దు.. అండగా ఉంటాం

కడపలోని వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ విద్యార్థులు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని కలిశారు. కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అనుమతి లేకపోవడం, ఎడిసిఇటి విడుదలపై వారం రోజులుగా స్టూడెంట్స్ ఆందోళన చేస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం ఇడుపులపాయలో వైఎస్ జగన్‌ను వాళ్లు కలిసి తమ సమస్యలను చెప్పుకున్నారు. సమస్య పరిష్కారానికి తాను కృషి చేస్తానని వైఎస్ జగన్ అన్నారు. "విద్యార్థులకు మంచి యూనివర్సిటీ కడితే ఈ ప్రభుత్వం దాన్ని నిర్వీర్యం చేస్తోంది. వైఎస్సార్సీపీ విద్యార్థులకు అన్ని విధాల అండగా ఉంటుంది వైఎస్ జగన్ హామీ ఇచ్చారు. ఈ సమయంలో వైఎస్సార్సీపీ విద్యార్థి, యువజన విభాగాల నేతలు విద్యార్థుల వెంట ఉన్నారు.

## తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిని కలిసిన మంద కృష్ణ మాదిగ!

హైదరాబాద్: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగుల పింఛన్లను పెంచకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వారిని మోసం చేస్తోందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ తీవ్రంగా విమర్శించారు. ఈ విషయంలో ప్రభుత్వ తీరును నిరసిస్తూ పెద్ద ఎత్తున ఉద్యమ కార్యాచరణకు సిద్ధమైనట్లు ఆయన ప్రకటించారు. హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 13న హైదరాబాద్‌లో 'ఛలో దివ్యాంగుల మహాగర్జన' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. మంగళవారం ఆయన హైదరాబాద్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్‌చందర్‌రావును కలిసి తమ పోరాటానికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ, దివ్యాంగుల సమస్యలపై ప్రతిపక్షాలు కూడా సరిగా స్పందించకపోవడం వల్లే తాము ప్రత్యక్ష పోరాటానికి దిగుతున్నామని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే అన్ని రాజకీయ పార్టీల నాయకులను కలిసి మద్దతు కోరుతున్నట్లు వివరించారు. 'మహాగర్జన'కు సన్నాహకంగా ఈ నెల 13 నుంచి అన్ని జిల్లాల్లో సమావేశాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ఎక్కడైతే హామీ ఇచ్చిందో అదే ఎల్బీ స్టేడియంలో మహాగర్జన సభ పెట్టి ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేస్తామని అన్నారు. దీంతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికలలో దివ్యాంగులకు రాజకీయంగా అవకాశం కల్పించేందుకు ప్రత్యేక ఆర్డినెన్స్‌ను తీసుకురావాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మా అనుభవం ముందు కేటీఆర్ ఒక జీరో..

## చిన్నపిల్లాడిలా మాట్లాడుతున్నారు: జగ్గారెడ్డి

మొదటి పేజి తరువాయి

మంగళవారం నాడు గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడిన జగ్గారెడ్డి, కేటీఆర్ రాజకీయ ప్రస్థానాన్ని ప్రశ్నించారు. "మేమంతా ఎన్నో వ్యయప్రయాసలకోర్చి క్షేత్రస్థాయి నుంచి నాయకులుగా ఎదిగాం. కేటీఆర్ తన తండ్రి సీటిస్తే నేరుగా ఎమ్మెల్యే అయ్యారు. ఆయనెప్పుడైనా సర్పంచ్‌గా గెలిచారా? జడ్పీటీసీగా గెలిచారా? రాజకీయాల్లోని కష్టనష్టాలు, ఒడిదుడుకులు ఆయనకు ఎలా తెలుస్తాయి?" అని జగ్గారెడ్డి నిలదీశారు. కేటీఆర్ నోరు తెరిస్తే అబద్ధాలు చెబుతున్నారని, కాంగ్రెస్ నేతలను "గాడిదలు" అంటూ విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. "మీరు మమ్మల్ని ఒక మాట అంటే మేము పది మాటలు అంటాం. మీరు ముఖ్యమంత్రిని దూషించడం ఆపేస్తే, మేము కూడా ప్రతి విమర్శలు ఆపేస్తాం" అని స్పష్టం చేశారు. 18 నెలలు అధికారం లేకపోయేసరికి కేటీఆర్ గట్టున పడ్డ చేపలా కొట్టుకుంటున్నారని జగ్గారెడ్డి విమర్శించారు. సోదరి కవిత అరెస్టు వ్యవహారంతో ఆయన తీవ్ర ఒత్తిడిలో ఉన్నారని, అందుకే తరచూ విదేశీ పర్యటనలకు వెళుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌ను విమర్శించే ముందు కేటీఆర్ బాగా అధ్యయనం చేయాలని సూచించారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం..

## ప్రభుత్వానికి చేరిన కీలక నివేదిక.. వీడనున్న మిస్టరీ!

మొదటి పేజి తరువాయి



గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ సహా 241 మందిని బలిగొన్న ఈ ప్రమాదంపై దర్యాప్తు బృందం తన ప్రాథమిక అంచనాలను ఈ నివేదికలో పొందుపరిచింది. గత నెల జూన్ 12న అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విమానాశ్రయం నుంచి లండన్‌కు బయలుదేరిన ఈ విమానం, టేకాఫ్ అయిన కేవలం 32 సెకన్లకే కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో విమానంలోని ఇద్దరు పైలట్లు, 10 మంది సిబ్బంది, ప్రయాణికులు సహా 241 మంది సజీవ దహనమయ్యారు. అదృష్టవశాత్తు సీటు నంబర్ 11ఏలో కూర్చున్న ఒక్క ప్రయాణికుడు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాడు. ప్రమాదానికి గల కారణాలను ఛేదించేందుకు అధికారులు ముమ్మర దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ప్రమాద స్థలంలో లభ్యమైన కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ (సీవీఆర్), ఫ్లైట్ డేటా రికార్డర్ (ఎఫ్‌డీఆర్)లను విశ్లేషిస్తున్నారు. ముఖ్యంగా విమానం టేకాఫ్ అయ్యే కీలక సమయంలో పైలట్లు ప్రమాదవశాత్తు ఫ్యూయల్ స్విచ్‌లను ఆఫ్ చేశారా? అనే కోణంలో దర్యాప్తు బృందాలు దృష్టి సారించాయి. బ్లాక్ బాక్స్‌ల డేటాను, విమాన శకలాల్లో లభించిన ఫ్యూయల్ స్విచ్‌ల భాగాలను పోల్చి చూస్తున్నారు. అదే సమయంలో రెండు ఇంజిన్లు ఒకేసారి ఫెయిల్ అయ్యాయా? అనే కోణంలో కూడా విచారణ జరుగుతోంది. విమానం 400 అడుగుల కంటే తక్కువ ఎత్తులో ఉన్నప్పుడు రెండు ఇంజిన్లు ఆగిపోతే ఎలా స్పందించాలనే దానిపై పైలట్లకు శిక్షణ ఉండదని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో దర్యాప్తు అధికారులు సమర్పించిన నివేదిక కీలకంగా మారింది. ఈ వారంలోనే ఈ నివేదికను ప్రజలకు విడుదల చేయనున్నట్లు, దాని ద్వారా ప్రమాద కారణాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వ ఉన్నతాధికారులు తెలిపారు.

# బాహుబలి బలంతో కాంగ్రెస్ క్యాడర్.. సర్పంచ్ ఎన్నికలకు సై..!

మొదటి పేజి తరువాయి



27 మంది వైస్-ప్రెసిడెంట్లు, 69 మంది జనరల్ సెక్రటరీలతో జంబో కమిటీని ఏఐసీసీ ప్రకటించింది. ఈ నియామకాల్లో సామాజిక న్యాయం ఒక కీలక అంశంగా ఉంది. 70 శాతం మందిని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల నుంచి ఎంపిక చేసింది. పార్టీలో సీనియర్లతోపాటు యువకులకు కూడా అందలమెక్కించింది. మరోవైపు జూలై 7న ఉమ్మడి జిల్లాల వారీగా 10 మంది నేతలను ఇంచార్జ్‌లుగా నియమించారు. స్థానిక నాయకత్వాన్ని బలోపేతం చేయడంతో పాటు, రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీని సమర్థవంతంగా నడిపించే బాధ్యతను పార్టీ వీరికి అప్పగించింది. ఇక ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే ఇటీవల హైదరాబాద్ పర్యటన సందర్భంగా పీఏసీ, టీపీసీసీ విస్తృత కార్యవర్గ సమావేశాల్లో పాల్గొని పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. సంస్థాగతంగా పార్టీ బలోపేతానికి, పదవుల భర్తీపై కీలక ఆదేశాలు ఇచ్చారు. అందులో భాగంగానే ఉమ్మడి జిల్లాలకు ఇంచార్జ్‌ల నియామకం జరిగినట్టు తెలుస్తోంది. ఇక గ్రామ స్థాయి అధ్యక్షులతో జరిగిన సామాజిక న్యాయ సమరభేరి కాంగ్రెస్‌లో కొత్త జోష్ నింపినట్టు తెలుస్తోంది. గతంలో ఎన్నడ లేని విధంగా గ్రామ స్థాయి అధ్యక్షులతో ఏఐసీసీ అధ్యక్షుడు సమావేశం నిర్వహించడం ఇదే తొలిసారి అని, పార్టీ క్షేత్ర స్థాయి నాయకత్వానికి అధినాయకత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు ఇదే నిదర్శనమని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రాబోయే రోజుల్లో కష్టపడి పనిచేసిన వారిని స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించే బాధ్యత తనదే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన క్యాడర్‌లో ఫుల్ జోష్ నింపింది. జూలై 4న జరిగిన సామాజిక న్యాయ సమరభేరి తెలంగాణ కాంగ్రెస్‌లో సంస్థాగత మార్పులకు కీలక పరిణామంగా నేతలు అభివర్ణిస్తున్నారు. ఇప్పటికే కులగణన, ఎస్సీ వర్గీకరణ వంటి అంశాలతో దేశవ్యాప్త చర్చను లేవనెత్తడం ద్వారా కాంగ్రెస్ అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ అంశాలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు అనుకూలంగా పనిచేస్తాయని ఆశాభావంగా ఉంది. బీసీలకు ఇచ్చిన హామీ మేరకు పెంచిన రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలనే కృతనిశ్చయం కాంగ్రెస్ ఉన్నట్టు తెలుస్తోంది. దీనికి తోడుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పార్టీని ప్రజలకు మరింత చేరువ చేస్తాయని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. ముఖ్యంగా సన్నబియ్యం పథకం గేమ్ ఛేంజర్‌గా ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. ఖర్గే కూడా ఇదే అంశాన్ని లేవనెత్తాని గుర్తు చేస్తున్నారు. ఇక ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత కరెంటు, సన్నబియ్యం, రూ.500కే గ్యాస్ వంటి హామీలకు గ్రామీణా ప్రాంతాల్లో ప్రజల ఆమోదం ఉండడం తమకు అనుకూలాంశం అని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఇక జూలై 14న 2.89 లక్షల మందికి కొత్త రేషన్ కార్డుల జారీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. ఈ పరిణామాల నేపథ్యంలో సంస్థాగతంగా పార్టీ బలోపేతం, సంక్షేమ పథకాల అమలు స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు తిరుగులేని విజయాన్ని అందిస్తాయని కాంగ్రెస్ నేతలు ఆశాభావంగా ఉన్నట్టు కనిపిస్తోంది.

## ఢిల్లీలో వైఎస్సార్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు

హైదరాబాద్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, వైఎస్సార్ తన సంక్షేమ పథకాలతో ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు రుణమాఫీ, జలయజ్ఞం, ఔటర్ రింగు రోడ్డు, పింఛన్ల పెంపు వంటి కార్యక్రమాల ద్వారా ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని గుర్తుచేశారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలన్నదే వైఎస్సార్ ఆశయమని, ఆయన కలను నెరవేర్చేందుకు తామంతా కృషి చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం, మాజీ ప్రధానమంత్రి చంద్రశేఖర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ప్రధానిగా చంద్రశేఖర్ అందించిన సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు. నెహ్రూ, ఇందిరాగాంధీ హయాంలో కాంగ్రెస్ నేతగా కీలక విధాన నిర్ణయాల్లో పాలుపంచుకున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ క్రీడా సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్‌తో అచ్చెన్నాయుడు భేటీ

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ రంగ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో ఆయన మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని రైతులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలోని రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు మూడు ప్రధాన వ్యవసాయ బోర్డులను ఏర్పాటు చేయాలని అచ్చెన్నాయుడు కోరారు. గుంటూరులో మిర్చి బోర్డు, శ్రీకాకుళంలో జీడిపప్పు బోర్డు, చిత్తూరులో మామిడి బోర్డును ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. వీటితో పాటు, విభజన చట్టంలోని హామీ మేరకు శ్రీకాకుళం జిల్లాలో కేంద్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యంగా, తోతాపురి మామిడి రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర నష్టాలను అచ్చెన్నాయుడు కేంద్రమంత్రికి వివరించారు. మార్కెట్‌లో ధర కిలోకు రూ. 8కి పడిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని, ధరల లోటు చెల్లింపు పథకం కింద మద్దతు ధరగా రూ. 12 నిర్ణయించిందని పేర్కొన్నారు. ఇందుకోసం 6.5 లక్షల మెట్రిక్ టన్నుల మామిడిని కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 260 కోట్లు ఖర్చు చేస్తోందని, ఈ భారాన్ని తగ్గించేందుకు కేంద్రం కూడా భాగస్వామ్యం కావాలని అభ్యర్థించారు. అలాగే, వెనుకబడిన జిల్లాలకు మైక్రో ఇరిగేషన్ పథకం కింద రాయితీని పెంచాలని, ఉత్తరప్రదేశ్‌లోని బుందేల్‌ఖండ్ తరహాలో ఆంధ్రప్రదేశ్‌కు కూడా ప్రత్యేక ప్యాకేజీ మంజూరు చేయాలని కోరారు. అచ్చెన్నాయుడు చేసిన వినతులపై కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం...

## మరింత క్లారిటీ ఇచ్చిన సీఎం చంద్రబాబు!

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకంపై ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. ఆగస్టు 15వ తేదీ నుంచి ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. అయితే, ఈ ఉచిత ప్రయాణ సౌకర్యం కేవలం జిల్లా పరిధికి మాత్రమే వర్తిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఏ జిల్లాకు చెందిన మహిళలు ఆ జిల్లాలో మాత్రమే ఉచితంగా ప్రయాణించే అవకాశం ఉంటుందని తెలిపారు. శ్రీశైలం పర్యటనలో భాగంగా సున్నిపెంటలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చంద్రబాబు ఈ విషయంపై స్పష్టత ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను కచ్చితంగా అమలు చేస్తామని ఆయన పునరుద్ఘాటించారు. సంక్షేమం, అభివృద్ధి తమ ప్రభుత్వానికి రెండు కళ్ల లాంటివని పేర్కొన్నారు. తమ ప్రభుత్వానికి, గత ప్రభుత్వానికి ఉన్న తేడాను ప్రజలు గమనించాలని కోరారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్‌ను దేశంలో ఎక్కడా లేని విధంగా పెంచామని గుర్తుచేశారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో వెయ్యి రూపాయలు పెంచితే, తాము ఒకేసారి ఆ మొత్తాన్ని పెంచామని వివరించారు. పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కు ఒక పెద్ద వరమని, రాయలసీమ అభివృద్ధికి తన వద్ద స్పష్టమైన బ్లూ ప్రింట్ ఉందని చంద్రబాబు అన్నారు. గోదావరి నీటిని బనకచర్లకు తరలిస్తే రాయలసీమలో కరువు ఉండదని ఆయన అభిప్రాయపడ్డారు.

## తండ్రిని మించిన తనయుడు జగన్..

## మళ్లీ అధికారంలోకి వస్తాం

అమరావతి: రాష్ట్రంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు రాజకీయాలకే అధికారాన్ని వినియోగిస్తోందని, వారి పాలనలో అరాచకం కొనసాగుతోందని వైసీపీ పార్లమెంటరీ పార్టీ నేత వైవీ సుబ్బారెడ్డి తీవ్రంగా విమర్శించారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా తాడేపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కూటమి పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. దివంగత నేత వైఎస్సార్‌ను స్మరించుకుంటూ, ఆయన రెండు తెలుగు రాష్ట్రాల రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని సుబ్బారెడ్డి అన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్ వంటి పథకాలతో పేదలకు విద్య, వైద్యం అందుబాటులోకి తెచ్చిన ఘనత వైఎస్సార్‌దేనని కొనియాడారు. సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి ఆయన పాలన సాగించారని గుర్తు చేసుకున్నారు. వైఎస్సార్ ఆశయాలను ఆయన తనయుడు జగన్ పది అడుగులు ముందుకు తీసుకెళ్లారని సుబ్బారెడ్డి ప్రశంసించారు. తండ్రిని మించిన సంక్షేమాన్ని అందించి, విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేశారని తెలిపారు. వైఎస్సార్, జగన్ ఇద్దరూ 'రైతే రాజు'గా ఉండాలనే లక్ష్యంతో పాలన అందించారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ అరాచకాలను సమష్టిగా తిప్పికొట్టి, మళ్లీ వైసీపీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## శ్రీశైలం వద్ద కృష్ణమ్మకు

## జలహారతి ఇచ్చిన సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

వాటితోనే రైతుల కష్టాలు తీరతాయి. ప్రస్తుతం శ్రీశైలం జలాశయంలో 200 టీఎంసీల నీరు అందుబాటులో ఉంది" అని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. గతంలో రాయలసీమను ఎవరూ కాపాడలేరని చాలామంది అన్నారని, కానీ స్వర్గీయ ఎన్టీఆర్ ఆ పరిస్థితిని మార్చేందుకు నడుం బిగించారని గుర్తుచేశారు.

సాగునీటిపై నిర్దిష్ట లక్ష్యాలు

రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చంద్రబాబు స్పష్టం చేశారు. జీడిపల్లికి నీటిని తీసుకెళ్లే బాధ్యత తమ ప్రభుత్వానిదేనని హామీ ఇచ్చారు. ఈ నెల 15వ తేదీ నాటికి ఆ ప్రాంతానికి నీరు అందించాలని అధికారులకు లక్ష్యం నిర్దేశించినట్లు వెల్లడించారు. అలాగే, జులై 30 నాటికి కుప్పం, మదనపల్లెకు సాగునీరు చేరాలని ఆదేశించినట్లు తెలిపారు. పోతిరెడ్డిపాడు, గాలేరు-నగరి, గండికోట వంటి ప్రాజెక్టులను తామే తీసుకువచ్చామని చెప్పారు.

అభివృద్ధిపై బ్లూప్రింట్ సిద్ధం

గత వైసీపీ ప్రభుత్వం రాయలసీమను పూర్తిగా విస్మరించిందని చంద్రబాబు ఆరోపించారు. తమ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.68 వేల కోట్లు ఖర్చు చేసిందని అన్నారు. రాయలసీమ సమగ్రాభివృద్ధికి తన వద్ద స్పష్టమైన బ్లూప్రింట్ ఉందని, పోలవరం వల్లే సీమకు నీళ్లు వస్తున్నాయని పేర్కొన్నారు. కొప్పర్తి, ఓర్వకల్లు ప్రాంతాలను పారిశ్రామిక హబ్‌లుగా తీర్చిదిద్దుతామని, దేశంలోనే అత్యుత్తమ రోడ్ల వ్యవస్థను ఈ ప్రాంతంలో నిర్మించామని తెలిపారు. తెలుగుజాతి ప్రపంచంలోనే నంబర్ వన్‌గా నిలవాలన్నదే తన లక్ష్యమని పునరుద్ఘాటించారు.

## సీఎం రాకున్నా పర్లేదు,

## మంత్రులైనా చర్చకు రావాలని కేటీఆర్ డిమాండ్

హైదరాబాద్: రైతు సంక్షేమంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌ను స్వీకరించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, చెప్పినట్టుగానే చర్చ కోసం మంగళవారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌కు చేరుకున్నారు. పార్టీ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలతో కలిసి తెలంగాణ భవన్ నుంచి ఆయన ప్రెస్ క్లబ్‌కు బయల్దేరడంతో హైదరాబాద్ రాజకీయాల్లో వేడి రాజుకుంది. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత పాలన సాగిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను వంచిస్తోందని అన్నారు. రైతు రుణమాఫీ, బోనస్ వంటి కీలక అంశాలపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, అభివృద్ధిపై చర్చకు రావాలని సీఎంను ఎన్నోసార్లు ఆహ్వానించామని గుర్తుచేశారు. "అసెంబ్లీలో చర్చిద్దామంటే మాకు మైకు ఇవ్వరు. కనీసం ప్రెస్ క్లబ్‌లోనైనా చర్చకు రావాలి" అని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనలో ఉన్నారని తనకు తెలిసిందని, ఆయన హాజరుకాలేకపోతే మంత్రులనైనా చర్చకు పంపాలని కేటీఆర్ సూచించారు. సీఎంకు వీలైన మరో తేదీ, ప్రదేశం చెప్పినా తాము చర్చకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. అసెంబ్లీలో తమ మైక్ కట్ చేయకుండా మాట్లాడే అవకాశం ఇస్తే అక్కడే చర్చించడానికి కూడా తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన తెలిపారు.

## ఢిల్లీలో సీఎం రేవంత్ బిజీ బిజీ.. కేంద్రమంత్రికి వినతి పత్రం



న్యూఢిల్లీ, జులై 08: న్యూఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ వరుసగా భేటీ అవుతున్నారు. అందులోభాగంగా మంగళవారం కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని ఆయనకు సీఎం వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అందులోభాగంగా జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, అమలు ట్రస్ట్ ఆమోదించిన రూ. 596. 61 కోట్లను త్వరగా విడుదల చేయాలని కేంద్ర మంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ సిటీకి అవసరమైన నీటి సరఫరా, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలకు ఆర్థిక సహాయం అందించాలని అడిగారు. హైదరాబాద్ - వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా వరంగల్ విమానాశ్రయానికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ఈ సందర్భంగా సీఎం రేవంత్ అభ్యర్థించారు. హైదరాబాద్ - బెంగళూరు ఏరో డిఫెన్స్ కారిడార్ మంజూరు చేయాలని కోరారు. అలాగే హైదరాబాద్ - విజయవాడ పారిశ్రామిక కారిడార్ ఫిజిబిలిటీని అధ్యయనం చేస్తున్నట్లు కేంద్ర మంత్రి దృష్టికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. ఆదిభట్లలో అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో ప్రత్యేక రక్షణ, ఏరోస్పేస్ పార్కును తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని.. ఈ నేపథ్యంలో హైదరాబాద్ - బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌ను ఏరో-డిఫెన్స్ కారిడార్‌గా మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. పెట్టుబడులకు సిద్ధంగా ఉన్న వంద ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పిస్తామని.. వాటికి సైతం మోదీ ప్రభుత్వం మద్దతుగా నిలవాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పీయుష్ గోయెల్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

## గతంలో ప్రసన్నకుమార్ రెడ్డి నాపై కూడా అనుచిత వ్యాఖ్యలు చేశారు: అనిత

### టీడీపీ ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై ప్రసన్నకుమార్ వ్యాఖ్యల దుమారం

### వైసీపీలో మహిళలను అగౌరవపరిచే సంస్కృతి ఉందంటూ విమర్శ

### గతంలో తనపైనా ప్రసన్నకుమార్ అనుచిత వ్యాఖ్యలు చేశారని వెల్లడి



అమరావతి: టీడీపీ మహిళా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని ఉద్దేశించి వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రంగా స్పందించారు. ప్రసన్న కుమార్‌ను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని వైసీపీ అధినేత జగన్‌కు ఆమె సూచించారు. మహిళలను అగౌరవపరిచే వారిపై చర్యలు తీసుకోవాలని, దీనిపై జగన్ సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. విజయనగరం జిల్లా బొబ్బిలి పర్యటనలో భాగంగా ఆమె 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "మహిళా ఎమ్మెల్యేలను మరింత గౌరవించాల్సింది పోయి, ఇలా అనుచితంగా మాట్లాడటం దుర్మార్గం. దమ్ముంటే ఆ వ్యాఖ్యల వీడియోను తన తల్లికి, భార్యకు, బిడ్డకు చూపించాలి" అని ప్రసన్న కుమార్‌కు అనిత సవాల్ విసిరారు. గతంలో తనపై కూడా ప్రసన్న కుమార్ ఇలాగే ఇష్టానుసారంగా మాట్లాడారని ఆమె గుర్తుచేశారు. వైసీపీలో మహిళలను అగౌరవపరిచే సంస్కృతి ఉందని, సజ్జల రామకృష్ణారెడ్డి మొదలు అనేక మంది నేతలు మహిళలను కించపరిచేలా మాట్లాడారని ఆమె విమర్శించారు. "సొంత తల్లిని, చెల్లిని గౌరవించని జగన్‌కు రాజకీయ విలువలు ముఖ్యమా? ఈ తరహా వ్యాఖ్యల వల్లే మహిళలు రాజకీయాల్లోకి రావాలంటే భయపడుతున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో శాంతిభద్రతలను గాలికొదిలేశారని, ఎన్డీఏ ప్రభుత్వంలో పోలీస్ శాఖలో మార్పులు తెస్తున్నామని అనిత తెలిపారు. గంజాయిపై ఉక్కుపాదం మోపుతున్నామని, గంజాయి కేసుల్లో పట్టుబడిన వారి ఆస్తులను సైతం జప్తు చేస్తున్నామని వెల్లడించారు.

## వ్యక్తిగత దూషణలు తగదు..

## ప్రసన్నకుమార్‌రెడ్డిపై పవన్ ఆగ్రహం

### కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై వైసీపీ నేత ప్రసన్నకుమార్‌రెడ్డి వ్యాఖ్యలు

### తీవ్రంగా ఖండించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

### మహిళల గౌరవానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని వ్యాఖ్య

### వైసీపీ నేతలకు మహిళలను కించపరచడం అలవాటైపోయిందని విమర్శ

### ఇలాంటి వ్యాఖ్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలని పవన్ పిలుపు

హైదరాబాద్: నెల్లూరు జిల్లా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై వైసీపీ నేత నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడటం దారుణమని, ఇలాంటి చర్యలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ విషయంపై పవన్ కల్యాణ్ ఒక ప్రకటన విడుదల చేశారు. "మహిళలపై అసభ్యకరంగా, అవమానకరంగా మాట్లాడటం వైసీపీ నేతలకు ఒక అలవాటుగా మారిపోయింది. ప్రశాంతిరెడ్డి వ్యక్తిగత జీవితాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అత్యంత అభ్యంతరకరమైనవి" అని ఆయన పేర్కొన్నారు. మహిళల గౌరవానికి భంగం కలిగించేలా ప్రవర్తిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని జనసేనాని స్పష్టం చేశారు. గతంలో శాసనసభలోనూ వైసీపీ నేతలు ఇలాగే ప్రవర్తించారని, అందుకే ప్రజలు ఎన్నికల్లో వారికి సరైన బుద్ధి చెప్పారని పవన్ గుర్తుచేశారు. మహిళలను కించపరిచే ఇలాంటి చర్యలను ప్రజాస్వామ్యవాదులు అందరూ ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. ఇలాంటి రాజకీయాలను రాష్ట్రంలోని మహిళా సమాజం మరోసారి తిప్పికొడుతుందని ఆయన వ్యాఖ్యానించారు.

## ప్రతిష్టాత్మక నేషనల్ మ్యాగజైన్ ధ వింటేజ్ లెగాసి జూనియట్ పవర్ స్టార్ అవార్డు అందుకున్న కళ్యాణ్ రాజా జూనియర్ పవన్..





హైదరాబాద్(నేటి శుభోదయ): ఎంతో ప్రతిష్టాత్మక రాజకీయ సినీ రంగాలకు సంబంధించిన ప్రముఖుల సమక్షంలో బిర్లా సైన్స్ ఆడిటోరియం హైదరాబాద్ లో అంగరంగ వైభవముగా జరిగిన నేషనల్ ది వింటేజ్ లెగసి అవార్డుల ప్రధానోత్సవం హైదరాబాదులో జరిగింది దీనికి ప్రముఖులు సినీ రాజకీయ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాల్లో అందరికీ జూనియర్ పవన్ కళ్యాణ్ గా పరిచయమై అందరి అభిమానులు పొందుతున్న కళ్యాణ్ రాజా కరటూరి వారికి ది వింటేజ్ నేషనల్ మ్యాగజైన్ వారు లెగసి జూనియర్ పవర్ స్టార్ అవార్డు అవార్డును ప్రముఖుల చేతుల మీదుగాప్రధానం చేశారు కళ్యాణ్‌రాజ్యం మాట్లాడుతూ తను ఇష్టపడే వీరాభిమాని శ్రీ పవన్ కళ్యాణ్ బిరుదును జూనియర్ పవర్ స్టార్ గా నాకు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు త్వరలో ఆయన పుట్టిన రోజు వేడుకలు జరుగుతున్న సందర్భంగా పవన్ కళ్యాణ్ అభిమానులకు ఒక సర్ప్రైజ్ ఉంటుందని త్వరలో వివరాలు తెలియపరుస్తారని తెలిపారు మరియు స్టిల్ ఫోటోగ్రాఫర్ ఫౌండర్ ఫిల్మ్ అకాడమీ డైరెక్టర్ శ్రీ గిరి రాజు మరియు జబర్దస్త్ చిట్టిబాబు ప్రముఖులు సాలువ కప్పి సత్కరించారు సత్కరించారు దీనికి నేషనల్ మ్యాగజైన్ ఇంటెక్స్ ఫౌండర్ నిఖిల్ వారి టీం కి జూనియర్ పవన్ కళ్యాణ్ కృతజ్ఞత తెలిపారు






## ఘనంగా జరిగిన మోక్ష శ్రీ జన్మదిన వేడుకలు






నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి /పామూరు): పామూరు పట్టణ తెలుగు యువత అధ్యక్షులు, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య యువజన విభాగం ఉపాధ్యక్షులు మెంటా నరసింహారావు కుమార్తె మెంటా మోక్ష శ్రీ జన్మదిన వేడుకలు మెంటా నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పామూరు గ్రామపంచాయతీ కార్యదర్శి జివి అరవింద రెడ్డి మోక్ష శ్రీ నీ ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ గరికపాటి వెంకట్రావు, స్థానిక పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## మాజీ మంత్రి కేటీఆర్ ను కలసిన మైలర్ దేవ్ పల్లి డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నేతలు



రాజేంద్రనగర్ ప్రతినిధి.జులై8(నేటి శుభోదయ): మాజీమంత్రి, బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసెడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)ను నంధీనగర్ లో గల అయన నివాసంలో రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవుపల్లి డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొంపల్లి జగదీష్, భాస్కర్,యాదగిరిలు మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని సాధారణంగా ఆహ్వానించిన కేటీఆర్ వారితో మాట్లాడుతూ.... రాబోయే దినాలు బిఆర్ఎస్ పార్టీ వేనని పార్టీ కార్యకర్తలు నాయకులు సమిష్టిగా పార్టీ బలోపేటానికోసం పనిచేయాలన్నారు. ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కారంలో నిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించాలని సూచించారు. పార్టీ పటిష్టత కోసం పనిచేసే ప్రతి ఒక్క కార్యకర్తకు పార్టీ తగిన గుర్తింపుని ఇస్తుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్కరికి పార్టీ తగిన గుర్తింపు నిస్తుందని దీని దృష్టిలో ఉంచుకొని ప్రతి కార్యకర్త నాయకులు పార్టీ ఎదుగుదల కోసం పనిచేయాలని రాబోయే దినాలన్నీ బిఆర్ఏ పార్టీ దే అని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కిందని దీనిని అస్త్రాలుగా వినియోగించి ప్రజల్ని చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా బిఆర్ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే సుఖ సంతోషాలతో ఉన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పూటకో మాట రోజుకో వాగ్దానం చేస్తూ ప్రజల్ని మోసం చేస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల కోసం పనిచేసినప్పుడే మన పార్టీపై ప్రజల్లో నమ్మకం కలుగుతుందని ఆయన అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను ప్రజలు నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుందని దీనిని అవకాశంగా తీసుకోవాలని ఆయన అన్నారు. మన ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే అన్ని వర్గాల ప్రజలతో పాటు రైతన్నలు సైతం సుఖసంతోషాలతో ఉన్నారన్న విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. అందుకు కేటీఆర్ ను కలిసిన కొంపల్లి జగదీష్, యాదగిరి, భాస్కర్లు పార్టీ కోసం పని చేస్తామని కేటీఆర్ కు హామీ ఇచ్చారు.

## స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి.. గారి 76వ జయంతి సందర్భంగా ఘనంగా నిర్వహించడం జరిగింది



పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం..(నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు /కృష్ణ /ప్రకాశం): పెదకూరపాడు గ్రామంలో జరిగిన దివంగత నేత, పేదల పెన్నిధి, స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి.. గారి 76వ జయంతి సందర్భంగా ఆ మహానేత నీ స్మరించుకుంటూ పెదకూరపాడు మండల వైఎస్ఆర్ సీపీ పార్టీ అధ్యక్షులు, బెల్లంకొండ మీరయ్య , క్రోసూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఈదా సాంబిరెడ్డి , ఇరువురి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచి వైయస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది ... ఈ కార్యక్రమంలో, పెదకూరపాడు వైసిపి పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు, భారీగా మైనార్టీ యువత... గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది ...



# వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలు ఎన్నటికీ మరువలేనివి

## రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 8(నేటి శుభోదయ): మంగళవారం మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జిల్లా మరియు నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్,నూడా చైర్మన్ కేశ వేణు,పిసిసి ప్రధాన కార్యదర్శి రాంభూపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాహేర్ బిన్ హందాన్ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డికి నిజామాబాద్ జిల్లాతో ఎంతో అవినాభావ సంబంధం ఉంది అని,ఆయన ఒక పుట్టినరోజును నిజాంసాగర్ లో జరుపుకున్నారు అని, అదేవిధంగా గుత్ప అలీ సాగర్ ఎత్తిపోతల పథకం ద్వారా లక్షల ఎకరాలకు నీరు అందించిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డిది అని ఆయన అన్నారు.రాజశేఖర్ రెడ్డి ప్రస్తుతం మనతో ఉంటే జాతీయ కాంగ్రెస్లో ఉన్నత స్థాయిలో ఉండేవారు అని రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర నాయకత్వంలో ఉన్నప్పుడు జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులుగా ఉన్న మహేష్ కుమార్ గౌడ్ ని రాష్ట్ర నాయకులుగా తీర్చిదిద్దింది ఆయనే అని ప్రస్తుతం ఆయన శిష్యుడుగా మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నారు అని,వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేరు అని, ఆయన ఆశయాలను ఆలోచనలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు తీసుకు వెళు తున్నారని దానికి మనందరం మద్దతుగా ఉండాలని ఆయన తెలిపారు. నూడా చైర్మన్ కేశ వేణు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్ర అభివృద్ధి కొరకు ప్రజల సంక్షేమం కొరకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిన నాయకుడని రైతులకు 24 గంటల విద్యుత్ అందించిన ఘనత రాజశేఖర్ రెడ్డిది అని ఆయన అన్నారు,విద్యార్థుల చదువుల కోసం స్కాలర్షిప్ లు అందించి ఎంతో మందికి ఉచిత విద్యుత్ అందించాడని,రాష్ట్రాన్ని ఐటీ రంగాన్ని ముందుకు తీసుకువెళ్లిన నాయకుడని ఆయన అన్నారు. పిసిసి ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివి అని,జిల్లాకు ఎత్తిపోతల పథకాలు అందించి సాగు,తాగు నీరు అందించాడని ఆయన అన్నారు.వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చారని ఆయన మార్గంలోనే రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళు తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్,జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు యాదగిరి,సేవాదళ్ అధ్యక్షులు సంతోష్,జిల్లా ఫిషర్మాన్ చైర్మన్ శ్రీనివాస్,నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు వినయ్,డిసిసి డెలిగేట్ లవంగ ప్రమోద్,స్వామి గౌడ్,ముశు పటేల్,సంగెం సాయిలు మరియు తదితరులు పాల్గొన్నారు

## గుంటూరు లో సుపరిపాలనలో తొలిఅడుగు - ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం



ఈరోజు (8-7-2025) మంగళవారం ఉదయం (నేటి శుభోదయ): బ్యూరో వంశీ గుంటూరు /కృష్ణ /ప్రకాశం గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 19 వ డివిజన్ నల్లచెరువు సుపరిపాలనలో తొలిఅడుగు - ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి తిరిగి ఈ సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను ప్రజలకు అందచేస్తున్న గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర (నాని) , గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి ఈ కార్యక్రమం లో రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వర్ రావు , గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిశీలకులు సింహాద్రి కనకాచారి గారు 19 వ డివిజన్ కార్పొరేటర్ తెలుకుట్ల హనుమయమ్మ గారు, 19 వ డివిజన్ అధ్యక్షులు రామరాజు ,స్థానిక మరియు గుంటూరు పశ్చిమ నియోజకవర్గం లోని (%చీణూ%) టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ముఖ్యనాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## నగరంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలి ు- తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

### ఖమ్మం కార్పొరేషన్ పరిధి 15వ డివిజన్ లో రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



ఖమ్మం,(నేటి శుభోదయ): నగరంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రివర్యులు, మంగళవారం ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 15వ డివిజన్ లో మునిసిపల్ సాధారణ నిధులు రూ. 23.75 లక్షలతో కాకతీయ హిల్స్ నుండి మెయిన్ రోడ్డు వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, రూ. 24.5 లక్షలతో జిఆర్ఆర్ శ్రీనివాసం నుండి పుట్టకోట బి.టి. రోడ్డు వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నగరంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో సకాలం లో పూర్తి చేయాలని తెలిపారు. ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా తమ వంతు సహకారం అందించాలని, పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని, మొక్కలు పెద్ద ఎత్తున నాటి, వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కాలనీలో ఉన్న నీటి సరఫరా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, 15వ డివిజన్ కార్పొరేటర్ రావూరి కరుణ సైదుబాబు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## క్రీడలు ఆరోగ్యాన్ని, ఉల్లాసాన్ని, ఉద్యోగాన్ని కల్పిస్తాయి

### డాక్టర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ




వైరా, (నేటి శుభోదయ): చిన్ననాటి నుండే విద్యార్థిని విద్యార్థులు క్రీడలు ద్వారా ఎంతో ఆరోగ్యంగాను, ఉల్లాసంగా, ఉత్సాహంగా మానసిక ఆనందం పొందటంతో చదువులోనూ రాణిస్తారని జీవితంలో స్థిరపడతారని తద్వారా తల్లిదండ్రులకు పాఠశాలకు, గ్రామానికి దేశానికి మంచి పేరు తెస్తారని లయన్స్ క్లబ్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ పేర్కొన్నారు. స్థానిక గుట్ట బడి పాఠశాల యందు లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఏడు నూతల బుచ్చి రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ జిల్లా గవర్నర్ అయిన మదన్మోహన్ రేపాల పుట్టినరోజును పురస్కరించుకొని వారి దాతృత్వంతో ప్రభుత్వ పాఠశాలకు పదివేల రూపాయలు విలువచేసే స్పోర్ట్స్ మెటీరియల్ ఇవ్వటం చాలా అభినందనీయమని, ప్రభుత్వాలు కూడా ఆటలకు ఎంతో విలువనిస్తున్నాయని వాటిని విద్యార్థిని విద్యార్థులు వినియోగించుకోవాలని, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పిస్తారని వాటిని వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ఉత్తేజాన్ని శారీరిక దారుఢ్యం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చెరుకూరి శ్రీనివాసరావు, జిల్లా అసోసియేట్ ఎడిటర్ పెనుగొండ ఉపేంద్రరావు, జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ టు ఏపూరి రాజారావు, గాట్ మెంబర్ కొల్లా రాంబాబు, సహాయ కోశాధికారి కట్ల సురేష్, గజ్జల కృష్ణమూర్తి, పూర్ణకంటి దాసు, లక్ష్మీనారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామడుగు శ్రీనివాసచారి, ఉపాధ్యాయిని గంగవరం గృహలక్ష్మి కల్వలక్ష్మి సల్మా, ఆఫీస్ సిబ్బంది యాస కృష్ణకుమారి ,సైదా ,వైష్ణవి తదితరులు పాల్గొని మదన్మోహన్ రేపాల పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.





## మున్నూరు కాపు ముద్దు బిడ్డ శెట్టి రంగారావుకు అభినందనలు



ఖమ్మం,(నేటి శుభోదయ): రాష్ట్ర మున్నూరు కాపు నాయకులు, పెద్దలు, జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు 59 వ జన్మ దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక కార్పొరేటర్ రాపర్తి శరత్ డివిజన్లలో గల రాపర్తి శరత్ క్యాంప్ కార్యాలయం నందు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కుల బంధువులు, హితులు, సన్నిహితులు హాజరయ్యి శుభాకాంక్షలు తెలియచేసారు. మున్నూరు కాపు పెద్దలు జిల్లా వ్యాపితంగా హాజరయ్యి శెట్టి రంగారావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు. అనంతరం కేక్ కటింగ్ చేపించటం జరిగింది. అందరి ఆత్మీయ బంధువు శెట్టి రంగారావు ని వచ్చిన వారంత అయన సేవలను కొనియాడారు. అనంతరం రాపర్తి శరత్ అధ్యక్షతన జరిగిన అభినందన సభలో పుట్టినరోజు జరుపుకుంటున్న శెట్టి రంగారావు మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యి మొదటిసారి తన పుట్టినరోజు వేడుకలు ఆత్మీయ బంధువుల మధ్య జరుగుతున్నందుకు ఆనందంగా వున్నదని తెలియచేసారు. మున్నూరు కాపు రాష్ట, జిల్లా నాయకులు పొదిల రవి,పసుపులేటి దేనేందర్, కనిశెట్టి నర్సయ్య, నగర కార్పొరేటర్ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి, సిపిఎం మహిళా నాయకురాలు జి శ్రీదేవి, నగర అధ్యక్షులు మదూరి పూర్ణ, జివివియల్ నరసింహారావు, సముద్రాల శ్రీను, చెరుకూరి పూర్ణ, మదూరి సైదారావు, యర్రా అప్పారావు, తోటకూరి శివయ్య, మాటేటి రవి, పత్తిపాక రమేష్, చౌడం నరసింహరావు, రాపర్తి రవి, తీగల నరేష్, ఘంటా భాస్కర్ రావు, ఆర్, కె నాయుడు, సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి, నాంపల్లి శంకరయ్య, ఆకుల సురేష్,హారికా నాయుడు, పసుపులేటి నాగరాజు, కనపర్తి మైహన్ రావు, పిన్ని సత్యనారాయణ, కట్టెకోల మల్లికార్జునరావు, జమ్మిశెట్టి నిరంజన్,కూసు శ్రీను, అన్నం వీర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బీవీ పట్టాభిరాం సంస్మరణ సభలో వక్తలు



ఖమ్మం,(నేటి శుభోదయ): కొందరి జనానికికారణముంటుంది అలాంటి కారణ జన్ముడు, బహుముఖ ప్రజ్ఞాశాలి దివంగత మానసిక వికాస నిపుణులు డా.బీవీ పట్టాభిరాం అని వక్తలు కొనియాడారు. మంగళవారం ఖమ్మం భక్తరామదాసు కళాక్షేత్రంలో ప్రముఖ ఇంద్రజాలికుడుకేవీ చారి అధ్యక్షతన పట్టాభిరాం సంస్మరణ సభ జరిగింది.పట్టాభిరాం క్రమశిక్షణ, సమయపాలన,విలువలతో కూడిన పరిపూర్ణ వ్యక్తియని చారి శ్లాఘించారు. తొలుత పట్టాభిరాం చిత్రపటానికి పూలదండ సమర్పించి ఘన నివాళులర్పించారు.ముఖ్య అతిధిగా పాల్గొన్న సీనియర్ రంగస్థల నటులు,రచయిత కాంతేశ్వరరావు మాట్లాడుతూ పట్టాభిరాం హిప్నాటిస్ట్ గా,మెజీషియన్ గా,సైకలాజికల్ గా,ఎన్నో పుస్తకాలు రాసిన రచయితగా పేరుగాంచారని, కుటుంబాల్లో తలెత్తిన సమస్యలకు పరిష్కరించి ఎన్నో జీవితాల్లో వెలుగులు నింపిన మానవతావాదని పేర్కొన్నారు.ఈ సందర్భంగా దివంగత కళాకారునితో తనకున్న అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. మొగిలి ఎంటర్ టైన్మెంట్స్ మొగిలి గుణకర్ మాట్లాడుతూ ఖమ్మంతో పట్టాభిరాంకు మంచి అనుబంధం వుందని మల్లం రమేష్ తోపాటు మల్లం శిష్యులు రామడుగు వసంత్ ,కేవీ చారి,జిల్లేపల్లి రమేష్,బహుదూర్ లకు ప్రత్యక్ష సంబంధాలు కలిగి వున్నారని, మల్లం రమేష్ ఆధ్వర్యంలో పట్టాభిరాం ప్రదర్శనలు ఖమ్మంలో జరిగాయని వివరించారు. స్వరసుధ ఉపాధ్యక్షులు,ప్రముఖ గాయకులు వీవీ రెడ్డి నివాళులర్పించి ప్రసంగిస్తూ విద్యార్థులనుంచి ఐఏఎస్,ఐపీఎస్ ల వరకు పట్టాభిరాం మార్గదర్శకులై స్ఫూర్తి నింపారని,పోటీ పరీక్షలు రాసే విద్యార్థుల్లో స్థైర్యాన్ని ధైర్యాన్ని నింపి వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఎన్నో పుస్తకాలు రచించారని తద్వారా ఎవరో విజేతలుగా రాణించడానికి బాటలు వేశారని కొనియాడారు. కళాకారులు జుజ్జూరు మాట్లాడుతూ పట్టాభిరాం ప్రభావం తనపై అమితంగా వుందని తెలిపారు. మరో కళాకారుడు రాజు,నాగేంద్రబాబు మాట్లాడుతూ సమాజానికి పట్టాభి చేసిన సేవలు నెమరు వేసుకున్నారు.మెజిషియన్ రాజా మాట్లాడుతూ తనకెంతో ప్రేరణ కలిగించిన పట్టాభిరాం మరణం తీరని లోటన్నారు.మల్లం రమేష్ ద్వారా తనకు పట్టాభిరాంతో ప్రత్యక్ష అనుభవం కలిగిందని వ్యాఖ్యాత జిల్లేపల్లి రమేష్ అన్నారు. జ్ఞానవంతుడైన పట్టాభిరాం ఎన్నో రంగాల్లో రాణించి వాటికి తన పేరుకు తగ్గట్టుగా పట్టాభిషేకం చేశారని అభివర్ణించారు. కార్యక్రమంలో రచయిత విద్యాసాగర్ తోపాటు పలువురు కళాకారులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.



## డొంకేశ్వర్ లో వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతిని ఘనంగా నిర్వహించారు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:జులై 8(నేటి శుభోదయ): మంగళవారం డోంకేశ్వర్ మండల కేంద్రం లో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గొడిశేరం భుమేష్ రెడ్డి,మోర్తాడ్ బోజారెడ్డి,దెగం గంగారెడ్డి,సుంకరి నాగరాజు,వంశీ,ఫారిద్,గంగాధర్,సుమన్,భీమ్ నాయక్ లు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# కొల్లూరు(గౌడపాలెం) గ్రామము లో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం లో పాల్గొన్న వేమూరు శాసన సభ్యులు శ్రీ నక్కా ఆనందబాబు





(నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు/ కృష్ణ/ ప్రకాశం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమము లో వేమూరు శాసన సభ్యులు శ్రీ నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. కొల్లూరు(గౌడపాలెం) గ్రామము లోని ఇంటి ఇంటికి వెళ్ళి ఏడాది కాలంలో గ్రామంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి పాంప్లెట్ రూపంలో అందజేసి అలాగే వారు ఎదుర్కొంటున్న సమస్యలను నోట్ చేసుకొని ఆ సమస్యలను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ డోర్ టు డోర్ కార్యక్రమాన్ని మై టిడిపి ఆప్ ద్వారా అప్డేట్ చేశారు. కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఎంప్లాయిస్ రీక్రియేషన్ క్లబ్ లో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేమూరు శాసనసభ్యులు శ్రీ నక్కా ఆనందబాబు పాల్గొన్నారు ఈ సమావేశంలో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చి ఏడాది కాలం పూర్తి



చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన ఇంటింటికి తీసుకువెళ్లాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలు నాయకులు మీద ఉంది. ప్రతిరోజు 25 నుంచి 30 గృహాలను సందర్శించి ఈ సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన పనులను అలాగేమీ గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను వారికి తెలియజేసి, ఇంకా వారి సమస్యలు ఏమైనా ఉంటే వాటిని నోట్ చేసుకొని నా దృష్టికి తీసుకురావాలి. మీరు డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేసినప్పుడు వెంటనే అక్కడే మై టిడిపి ఆప్ లో ప్రోగ్రాంను అప్డేట్ చేయాలి. అలాగే ఇంకా మిగిలిపోయి ఉన్నటువంటి అనుబంధ సంఘాల కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలి. బూత్ యూనిట్ క్లస్టర్ ఇంచార్జిలు కుటుంబ సాధికార సారథులను వెంటనే నియమించుకోవాలి. ఈ కార్యక్రమంలో కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మావోయిస్టు సీనియర్ నేతలు నాగరాజు అలియాస్ కమలేష్, అరుణ అలియాస్ మాలతి మంగళవారం డీజీపీ కార్యాలయం లో డిజిపి ఎదుట లొంగుబాటు

గుంటూరు..**(నేటి శుభోదయ):** డి జి పి మావోయిస్టు సీనియర్ నేతలు నాగరాజు అలియాస్ కమలేష్, అరుణ అలియాస్ మాలతి మంగళవారం డీజీపీ కార్యాలయం లో డిజిపి ఎదుట లొంగుబాటు. నాగరాజు అరుణ చత్తీస్గఢ్ లోని బస్తర్ దండకారుణ్య జోన్ బాధ్యులుగా వ్యవహరిస్తున్నారు. వీరిపై భారీ రివార్డు పెండింగ్లో ఉంది. మరి కొద్ది సేపట్లో డిజిపి అధికారికంగా లొంగుబాటు గురించి వెల్లడించే అవకాశాలు ఉన్నాయి.

## బాపట్ల జిల్లా రేపల్లెలో మాన్యశ్రీ శ్రీ అనగాని.సత్యప్రసాద్ ఆదేశాల మేరకు సుపరిపాలన ఇంటింటితొలి అడుగు కార్యక్రమానికి



(నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు/ కృష్ణ/ ప్రకాశం): ది7-7-2025న రేపల్లెపట్టణ 19 20 వార్డులు 41 42 బూత్ లో సాయంత్రం నాలుగు గంటలకు గౌరవనీయులు మాన్యశ్రీ శ్రీ



అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు సుపరిపాలన ఇంటింటితొలి అడుగు కార్యక్రమానికి ముఖ్య అతిథి కోస్తా చేనేతవి బాగా అధ్యక్షులు జీవి నాగేశ్వరరావు రేపల్లె పట్టణ అధ్యక్షుడు మేకా రామకృష్ణ రేపల్లె పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు తాడిపర్తి మల్లికార్జున రావు గారు క్లస్టర్ 2 ఇన్చార్జి పంతాన్ని నరేష్ రేపల్లె పట్టణ మాజీ అధ్యక్షులు గోగినేని రామారావు వార్డు ఇన్చార్జి పంతగాని ప్రేమలత గారు 18 వ వార్డు ఇన్చార్జి దున్న.జయ ఇంటింటికి వెళ్లికూటమి ప్రభుత్వం ఇచ్చిన పథకాలనుప్రజల ను అడిగి తెలుసుకోవడం వారు పరిపాలన బాగుంది అని వారు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమానికి పంతగాని చార్లెస్ ఎస్సై మల్లేశ్వర రావు, నల్లూరి అజయ్, నీలిశ్రీనివాసరావు నీలి వెంకయ్య



గారు టిడిపి మహిళా కార్యకర్తలు టిడిపివార్డు నాయకులు కార్యకర్తలు కార్యక్రమానికి పాల్గొనడం జరిగింది

# చేతివృత్తుల ధర్జీలకు కూటమి ప్రభుత్వం పెన్షన్ సౌకర్యం కల్పించాలి




**వి.ఆర్.పురం,జులై 8(నేటి శుభోదయ ప్రతినిధి): చేతి వృత్తులకు ప్రభుత్వ సహాకారం అంతంత మాత్రంగానే ఉన్నా దర్జీలు దర్జాగానే వృత్తిలో కోన సాగుతున్నారు.వచ్చిన పనిని వదిలేయలేక,అరకొర పనులతో కుటుంబాన్ని పోషించుకోలేక,అనేక ఆర్థిక ఇబ్బందులుపడుతున్నారు.ఫ్యాషన్ రంగం అభివృద్ధి చెందడంతో ఆన్లైన్లో వ్యాపారం,ధర్జీలపై భారీగా దెబ్బకొట్టిందనేది నిజం. ప్రభుత్వం ఆదుకోవాలని,చేతివృత్తులను బ్రతికించాలని,విన్నవించుకున్నారు. పేరుకు దర్జీ,ప్రస్తుత పరిస్తితులను బట్టి దర్జీ ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టు మిట్టాడుతున్నాడు.కూటమి ప్రభుత్వం ధర్జీలను అన్నీ విధాలుగా ఆదుకోవాలని కోరుతున్నారు.60 సంత్సరాలు నిండిన ధర్జీలకు నెలకు10,000/రూపాయలు పెన్షన్ సౌకర్యం కల్పించాలని చేతి వృత్తులగా పరిగణలోకి తీసుకొని ఈ ఏర్పాటు చేయాలని కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.**

# జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా బిల్లా మహేష్ నియామకం

### పద్మశాలి సంఘం లో మీడియా తో ముఖాముఖి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 8(నేటి శుభోదయ): అఖిలభారత పద్మశాలి సంఘం అనుబంధమైన తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం తరపున నిజామాబాద్ జిల్లా పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడిగా బిల్లా మహేష్ను నియమించారు. కీర్తి శేషులు పద్మశాలి జాతిపిత కొండ లక్ష్మణ్



బాపూజీ ఆశయాలకు అనుగుణంగా నడుస్తున్న అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి ఆదేశాల మేరకు, అఖిల భారత ప్రధాన కార్యదర్శి జగన్నాథం,రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళి ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. పద్మశాలి ఐక్యతకు పాటుపడి సంఘాల అభివృద్ధికి కృషి చేయాలని ఈ



సందర్భంగా మురళి సూచించారు. ఈ నియామకాన్ని తెలియ జేయడానికి ఈరోజు (మంగళవారం) నగర పద్మశాలి సంఘం కల్యాణ మండపంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.

### పద్మశాలి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

ఈ సందర్భంగా,తెలంగాణ రాష్ట్ర ప్రాంత పద్మశాలి సంఘం నియమించిన జిల్లా అధ్యక్ష పదవి నిజమైనదని నమ్ముతూ,జిల్లాలో పద్మశాలి సమస్యలు ఏమైనా ఉంటే వాటిని రాష్ట్ర పద్మశాలి సంఘం ద్వారా ప్రభుత్వానికి వివరించడానికి రాష్ట్ర సంఘాలు కీలక పాత్ర పోషిస్తాయని నిర్వాహకులు తెలిపారు.అందుకే రాష్ట్ర పద్మశాలి సంఘంతో అనుబంధమైన జిల్లా పద్మశాలి సంఘం సమస్యల పరిష్కారానికి పాటుపడుతూ, పద్మశాలి అభ్యున్నతికి తోడ్పడాలని కోరారు. నిజామాబాద్ పట్టణ నగర పద్మశాలి సంఘం మరియు నిజామాబాద్ యువజన సంఘం తరపున బిల్లా మహేష్కుశుభాకాంక్షలుతెలియజేస్తూ, మున్ముందు చేపట్టే కార్యక్రమాలకు కలిసికట్టుగా కృషి చేసి అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సంఘం ఉపాధ్యక్షులు కన్నా దుబ్బ రాజాం,బాగుల శ్రీనివాస్,కార్యదర్శులు సుభాష్,బూస రవి, కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి గంగరాజు,ప్రచార కార్యదర్శి బుస శ్రీనివాస్,యువజన సంఘం నాయకులు సురుకుట్ల భాస్కర్,దోర్నాల రవి,భూమేష్,మురళి, ఎర్రగుంట శ్రీనివాస్,నగర సంగం మాజీ అధ్యక్షులు ఎస్ఆర్ సత్యపాల్,మాజీ కోశాధికారి దోర్నాల రాజు , నాయకులు బొట్టు వెంకటేష్, పల్నాటి రఘు,శిలివేరి గణేష్, కోడూరు స్వామి తర్ప అధ్యక్షులు గంగుల రవి,కృష్ణ, పొన్నం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# దివంగత నేత వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఎన్నోసంక్షేమ పథకాలు అమలు చేశారు...

**76 వ జయంతి వేడుకలో...ఆర్.టి.ఐ,జిల్లా విభాగం అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ**





వి.ఆర్.పురం,జులై8(నేటి శుభోదయ ప్రతినిధి): బడుగు బలహీనవర్గాలకు ,వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి,ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడుఎంతోమేలు చేశారని, ఆర్.టి. ఐ, జిల్లా విభాగం అధ్యక్షులు బొడ్డు సత్య నారాయణ,స్పష్టంచేశారు. మంగళ వారం ,వై.ఎస్.రాజశేఖర్రెడ్డి,76వ జయంతి వేడుకలు,రేఖపల్లిలో వై.సి.పి,మండల కమిటి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు .వై.ఎస్.ఆర్, విగ్రహంవద్ద మహిళా ప్రజా ప్రతినిధులు రేఖపల్లి,ఏం.పి.టి.సి, బంధం విజయలక్ష్మి,రాజుపేట సర్పంచ్ వడ్డాణపు శారద, వడ్డీగూడెం సర్పంచ్ సోడి నరసమ్మ,చేతుల మీదుగా కేక్ కటింగ్ చేశారు.ఈకార్యక్రమంలో జిల్లా అధికారప్రతినిధి, చిక్కాల బాలకృష్ణ,(బాలు )సెల్ రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య, మాట్లాడుతూ,వై.ఎస్.ఆర్,మన మధ్య లేకపోయినా అయన ముఖ్యమంత్రిగా వున్నప్పుడు పేద, బడుగు బలహీన వర్గాలకు,ఎన్నో పథకాలు పెట్టి బడుగు బలహీన వర్గల ప్రజలకు,చేరువయ్యారని చెప్పారు.ఆరోగ్యశ్రీ,ఫీజు రియాంబర్





మెంట్,పోడు భూములకు పట్టాలు,ఇందిరమ్మ ఇల్లు ఇలాఎన్నో పథకాలు పెట్టి ప్రజల గుండెల్లోచిరస్థాయిగా నిలిచారాని,గుర్తు చేశారు.ఆయన అకాల మరణం అనంతరం తనయుడు వై.ఎస్, జగన్మోహన్ రెడ్డి, వైస్సార్సీపీ పార్టీ పెట్టి,తక్కువ కాలంలోనే అధికారంలోకి వచ్చి తండ్రిని మించి పరిపాలన అందించ్చారని,వారు చెప్పారు.కొన్ని కారణాలచేత ఈరోజు మనం అధికారంలో లేకపోవచ్చు, గెలుపోటములు సహజమని,మళ్ళీ పూర్వవైభవం కోసం,పట్టుదలతో పనిచేద్దామని, సూచించారు.మళ్ళీ వై.ఎస్.ఆర్.సి.పి,అధికారం లోకి రావటం తథ్యమని వారన్నారు.అనంతరం రేఖపల్లి గౌర్నమెంట్ హాస్పిటల్ కి వెళ్లి రోగులకు రొట్టెలు,అరటిపండ్లు, పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో పార్టీపెద్దలు చినమ్మట్టపల్లి సర్పంచ్ పిట్టరామారావు,మండల కమిటి నాయకులు ముత్యాల గౌతమ్, వడ్డాణపు చిన్నరాజారావు,కోటం జయరాజు,రాజుపేట ఉప సర్పంచ్ ముంజుపు రాము,రేఖపల్లి మాజీ సర్పంచ్ బేతి నాగేశ్వరావు, రెడ్డిమల్ల శ్రీనివాస్,మామిడి బాలాజీ,చీమల కాంతారావు, మాచర్ల వెంగళ రావు,మోడెమ్ నరేష్,వార్డు మెంబర్లు గూటల నవీన్,గూటల ఫణి,కొల్లుబోయన, కన్నం రాజులు,బేతి తిరుపతయ్య, యాత్ సభ్యులు,శ్రీరామగిరి, రాజుపేట,చింతరేవుపల్లి,వి.ఆర్. పురం,వడ్డీగూడెం, రేఖపల్లి, గ్రామాల కార్యకర్తలుతదితరులుపాల్గొన్నారు.

# ఖమ్మం లో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



ఖమ్మం,**(నేటి శుభోదయ):** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి 76 జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మేయర్ పునుకొల్లు నీరజ శ్రేణులతో కలిసి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో స్థిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిన మహోన్నత నాయకుడు దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ని ఈ సందర్భంగా ఆయనను గుర్తు చేసుకున్నారు. ఈ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలని వారి అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకొని రాష్ట్రాన్ని పరిపాలించారని తెలిపారు. అదేవిధంగా ఒక పక్క సంక్షేమాన్ని మరోపక్క రాష్ట్ర అభివృద్ధిని రెండు కళ్ళలో భావించి అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి పార్టీ కోసం నిరంతరం శ్రమించే ఆయన యువజన కాంగ్రెస్ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి దాకా ఎదిగిన విధానం అతని క్రమశిక్షణ నిబద్ధత దీనివల్ల ఆయన పెద్ద నాయకుడుగా ఎదిగి రాష్ట్రంలో సుస్థిరమైన పరిపాలన అందించి ప్రజలు మన్ననలు పొందిన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మనం



అందరం వారు చూపిన బాటలో నడవడమే మనం వారికిచ్చే ఘన నివాళులు అని అన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, వేజెండ్ల , సాయి కుమార్, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ,నగర అనుబంధ సంఘ అధ్యక్షులు షేక్ అబ్బాస్ భేగ్,దేవత్ శంకర్ నాయక్, బాణాల లక్ష్మణ్, కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు,దుద్దుకూరి వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు నాయకులు మిక్కిలినేని నరేంద్ర, కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, జాకీర్ హుస్సేన్, లింగాల రవికుమార్,కమతం రామకృష్ణ, బండి నాగేశ్వరరావు, జహీర్ భాయ్, రజ్జీ, గడ్డం వెంకటయ్య,తూములూరి లక్ష్మీ నరసింహారావు, పర్వత శ్రీనివాస్, హరినాథ్, శ్రీనివాస్, నల్లపు శ్రీనివాస్, యూసఫ్, రమణ,ఊరుకొండ చంద్రిక, కొత్తపల్లి పుష్ప, చల్లా ప్రతిభారెడ్డి, బలుసు లక్ష్మీ,అన్నపూర్ణ, సుకన్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# శ్రీశైలం ప్రాజెక్టు నాలుగు గేట్లు ఎత్తి దిగువకు నీరు విడుదల చేసిన

## రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



శ్రీశైలం, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోఆర్డినేటర్, నేటి శుభోదయ )::: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంప్రదాయ పట్టు వస్త్రాలతో శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల దర్శనం అనంతరం నీలం సంజీవరెడ్డి శ్రీశైలం ప్రాజెక్టు వద్దకు మధ్యాహ్నం 2.10 గంటలకు చేరుకున్నారు. స్థానిక రైతులతో కలిసి ప్రాజెక్టుపై నడుచుకుంటూ వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో ఆలయ వేద పండితులు ఆహ్వానం పలికారు. శ్రీశైలం ప్రాజెక్టుకు సంబంధించి ఇరిగేషన్ శాఖ అక్కడ ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను, రాయలసీమ ప్రాజెక్టుల స్కీమాటిక్ రేఖాచిత్రం మ్యాపును సీఎం తిలకించారు. ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వేద పండితుల ఆధ్వర్యంలో





శాస్త్రోక్తకంగా పూజా కార్యక్రమాలు నిర్వహించిన పిమ్మట కృష్ణమ్మకు జల హారతులు ఇచ్చి, రైతుల హర్షధ్వానాల మధ్య కృష్ణమ్మకు పట్టు వస్త్రాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సమర్పించారు. శ్రీశైలం ప్రాజెక్టులోని 6, 7, 8, 11 నెంబర్ల రేడియల్ గేట్లను తెరచి నీటిని నాగార్జునసాగర్ వైపు దిగువకు వదిలారు. పరవళ్ళు తొక్కుతూ దిగువకు ప్రవహిస్తున్న కృష్ణమ్మను చూసి ముఖ్యమంత్రి పులకరించి పోయారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, ఎన్ఎండి ఫారూఖ్, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జల వనరుల శాఖ సీఈ ఎస్.కబీర్ భాష, ఇరిగేషన్ అధికారులు, నీటి సంఘాల ప్రతినిధులు, రైతులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు





శ్రీశైలం, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోఆర్డినేటర్, నేటి శుభోదయ ) ::: ద్వాదశాలలో రెండవ జ్యోతిర్లింగం, ఆరవ అష్టాదశ శక్తిపీఠం, ఇలలో వెలసిన కైలాసంగా ప్రసిద్ధి చెందిన శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దర్శనార్థం మంగళవారం ఉదయం 12.40 గంటలకు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు. ఆలయ సంప్రదాయం ప్రకారం, రాష్ట్ర ముఖ్యమంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి, వేదమంత్రాలతో స్వామివారి దర్శనార్థం ఆలయంలోకి తీసుకువెళ్లిన అర్చకులు. ఆలయంలో ప్రధమంగా రత్నగర్భ గణపతిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దర్శించుకున్నారు. అనంతరం శ్రీశైల మల్లికార్జున స్వామిని, శ్రీ భ్రమరాంబ అమ్మవారిని దర్శించుకుని అర్చన కార్యక్రమంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ముఖ్యమంత్రి పూజలు





నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో రుద్ర హోమం పూర్ణాహుతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం స్వామివారి మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, బీసీ జనార్దన్ రెడ్డి, ఎన్ ఎం డి ఫరూక్, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, దేవదాయ శాఖ సెక్రెటరీ వినయ్ చంద్, కమిషనర్ రామచంద్ర మోహన్, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, ఆలయ ఈవో శ్రీనివాసరావు, జేఈవో, పిఆర్వోలు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువు, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## – అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

### పెనుబల్లి మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



ఖమ్మం, పెనుబల్లి, **(నేటి శుభోదయ):** విద్యార్థులు చదువు, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, పెనుబల్లి మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ పాఠశాలను మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి రెసిడెన్షియల్ పాఠశాలలో డార్మెటరీ రూమ్, కిచెన్, పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను విన్నారు. విద్యార్థులతో అదనపు కలెక్టర్ ఇంటరాక్ట్ అయ్యారు. విద్య బోధన ఎలా జరుగుతుంది, హాస్టల్ లో భోజనం నాణ్యత, వసతులు ఉన్నాయా, పారిశుధ్యం ఎలా ఉంది, యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు అందాయా వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వినియోగించుకుంటూ బాగా చదువుకోవాలని, విద్య ద్వారా జీవితంలో మంచి మార్పులు సాధ్యం అవుతాయని, గొప్ప స్థాయికి చేరుకునేందుకు అవకాశం లభిస్తుందని అన్నారు. విద్యార్థులు నాణ్యమైన ఆహారాన్ని స్వీకరించాలని, ప్రతిరోజు కొంత క్రీడలు వ్యాయామం కొరకు సమయం కేటాయించాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# భద్రత లేని భరోసా.....!

**మునిగాక పరామర్శలు వద్దు ముందే రక్షణ చర్యలు చేపట్టాలి.**

**సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు.**

**కూలిన రక్షణ గోడను పరిశీలించిన సిపిఐఎం బృందం.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం, జూలై 08, (నేటి శుభోదయ),ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ భద్రాద్రి భద్రతకు భరోసా లేకుండా పోతుందని మునిగాక రాజకీయాల కోసం పరామర్శలు చేయటం మాని ముందే రక్షణ చర్యలు చేపట్టాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం కరకట్ట రక్షణ గోడ కూలిన ప్రదేశాన్ని సీ పి ఎం ఆధ్వర్యం లో మచ్చ వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా మచ్చ మాట్లాడుతూ కరకట్ట పైన 50 మీటర్ల మేర రక్షణ గోడ కూలిపోయినప్పటికీ జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరావు భద్రాచలం పర్యటించి కూడా



ఆ ప్రదేశాన్ని పరిశీలించకపోవడం లోతట్టు ప్రాంత ప్రజల పట్ల కాంగ్రెస్ నిర్లక్ష్య వైఖరి స్పష్టం చేస్తుందని అన్నారు. గతంలో రక్షణ గోడ ఉన్నప్పటికీ కొత్త కాలనీ ఏఎంసి కాలనీ అయ్యప్ప కాలనీ తదితర ప్రాంతాలు ముంపుకు గురవుతున్నాయని ఇప్పుడు ఆ గోడ సైతం పడిపోవడంతో ఆ ప్రాంత ప్రజల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం ప్రారంభం కాకముందే కరకట్ట స్లుయిాసులు కరకట్ట భద్రతపై అధ్యయనం చేయాల ని సిపిఐఎం పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర చేసి అధికారుల దృష్టికి మంత్రుల దృష్టికి తీసుకువెళ్లిన ఇటు ప్రజాప్రతినిధులు గాని అధికారులు గానీ నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరించిన ఫలితంగానే ఈరోజు పెను ప్రమాదం ముంచుకొస్తుందని మచ్చ స్పష్టం చేశారు. గోడ కూలి అంశాన్ని ఇరిగేషన్ అధికారుల వద్ద ప్రస్తావిస్తే ఆంధ్ర భూభాగంలో పడిపోయిన గోడకి తెలంగాణ నిధులతో మరమ్మతులు చేయడం సాధ్యపడదని తీర్చి చెప్తున్నారు అని గోడ ఆంధ్ర ప్రాంతాల్లో ఉన్న ముప్పు తెలంగాణకే వస్తుందన్న విషయం అధికారులు గుర్తించాలని ఆయన హితవు పలికారు. వెంటనే జిల్లా మంత్రులు ఉన్నత అధికారులు వెంటనే కరకట్టను పరిశీలించి రక్షణ గోడ నిర్మించడంతోపాటు కట్టపై వచ్చిన పగుళ్ల వద్ద మరమ్మతులు చేపట్టాలని అదేవిధంగా కొత్త కాలనీ అయ్యప్ప కాలనీ స్లూ ఈజ్ లను మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. గతం కంటే ఈ సంవత్సరం అధిక వర్షపాతం నమోదయ్య అవకాశం ఉందని వాతావరణ అధికారులు హెచ్చరిస్తున్న నేపథ్యంలో ముంపు కూడా అదే స్థాయిలో ఉంటుందని ఈ నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలను చేపట్టి లోతట్టు ప్రాంత ప్రజలను రక్షించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి కొలగాని బ్రహ్మాచారి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు పారేల్లి సంతోష్ కుమార్ పట్టణ కమిటీ సభ్యులు కుంజా శ్రీనివాస్ అజయ్ కుమార్ డివైఎఫ్ఐ నాయకులు సతీష్ బాబు శాఖ కార్యదర్శి గోవర్ధన్ ఝాన్సీ ఎర్రంశెట్టి పూర్ణిమ స్థానికులు లంబ రమణ సాయి దేవి ఉమారెడ్డి కళావతి తదితరులు పాల్గొన్నారు

## దివంగత వైయస్సార్ 76 వ జయంతి వేడుకలను

# ఘనంగా నిర్వహించిన వైసీపీ శ్రేణులు



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) (వరికుంటపాడు/ ఉదయగిరి):సంక్షేమాన్ని రాష్ట్ర ప్రజలకు పరిచయం చేసిన మహోన్నతమైన వ్యక్తి రాష్ట్ర చరిత్రలో సుపరిపాలన అందించి తనకంటూ ప్రజల్లో చెరగని



ముద్ర వేసుకున్న మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు వరికుంటపాడు మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్ అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు మాట్లాడుతూ వైయస్సార్ పాలనలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి గా అభివృద్ధి చెందింది అని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల కుటుంబాల అభివృద్ధి లక్ష్యంగా వైయస్ రాజశేఖర్ ఫీజు రీయంబర్స్మెంట్, 108, ఆరోగ్యశ్రీ, రైతు రుణమాఫీ లాంటి గొప్ప పథకాలను రాష్ట్ర ప్రజలకు పరిచయం చేసి పేదల కుటుంబాల్లో వెలుగులు నింపిన మహానేతగా రాష్ట్ర ప్రజల మనసులో శాశ్వతంగా నిలిచాడని వారన్నారు. ఈ వరికుంటపాడు మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఓటమి అంటే తెలియని నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి

హైదరాబాద్, నేటి శుభోదయ ::: (మాధవరావు యెగినాటి, నేటి శుభోదయ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: పులివెందుల శాసనసభ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి ఎరుగని నేతగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చరిత్ర లో నిలిచారు. 1978 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 20496 మేజార్టి, 1983 లో 13367 మేజార్టి, 1985 లో 30842 మేజార్టి, 1999 లో 53881 మేజార్టి, 2004 లో 40777 మేజార్టి, 2009 లో 68681 మేజార్టి. ఇదిలా ఉండగా కడప లోక్ సభ స్థానం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. 1989 లో 166752 మేజార్టి ,1991 లో 418925 మేజార్టి,1996 లో 5445 మేజార్టి, 1998 లో 53881 మెజార్టి. 33 ఏళ్లుకే పీసీసీ ప్రెసిడెంట్ పోటీ చేసిన ఏ ఒక్క ఎన్నికల్లో ఓడిపోని నాయకుడు. రాజశేఖర్ రెడ్డి నిలిచారు. 6 సార్లు ఎమ్మెల్యే, 4 సార్లు ఎంపీ, 3 సార్లు మంత్రి, 2 సార్లు ముఖ్యమంత్రి గా పనిచేసి చరిత్ర లో నిలిచి పోయారు. ఇది ఒక చరిత్ర, ఇది వైఎస్ రాజశేఖరరెడ్డి కి మాత్రమే సాధ్యం అనేది నగ్నసత్యం.

## శెట్టి అన్నపూర్ణమ్మ మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం



ఖమ్మం,**(నేటి శుభోదయ):** ఖమ్మం జిల్లా, చింతకాని మండలం, రామకృష్ణాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు శెట్టి మోహన్ రావు సతీమణి శెట్టి అన్నపూర్ణ అనారోగ్యంతో హైదరాబాద్లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ సోమవారం కన్నుమూశారు. ఈ విషయం తెలిసిన బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నపూర్ణమ్మ మృతి పట్ల సంతాపం తెలిపారు. అన్నపూర్ణమ్మ మృతి వారి కుటుంబానికి తీరని లోటు అని అన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఈ విషాద సమయంలో వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని నామ పేర్కొన్నారు.

# వరికుంటపాడు పంచాయతీ సర్పంచ్ రేసులో పోలుబోయిన శ్రీకాంత్ యాదవ్

**పార్టీ ఆదేశించిన ప్రతి కార్యక్రమాన్ని ముందుండి నడిపిన నేతగా గుర్తింపు**

**మాజీ ఎంపీపీ తనయుడిగా గుర్తింపు పొందిన శ్రీకాంత్ యాదవ్**

**బలమైన బీసీ సామాజిక వర్గానికి చెందిన నేతగా పేరు**

**పార్టీ అధిష్టానం దృష్టిలో గుర్తింపు పొందిన నేత**

**అధిష్టానం అవకాశం కల్పిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానంటున్న పోలు బోయిన**



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( వరికుంటపాడు/ ఉదయగిరి): వరికుంటపాడు మండలంలో 24 పంచాయతీలు ఉంటే అందులో బలమైన మేజర్ పంచాయతీ వరికుంటపాడు పంచాయతీ ఆ పంచాయతీలో అనాదిగా రాజకీయ కుటుంబంగా పేరు పొందిన నాయకునిగా పోలుబోయిన శ్రీకాంత్ యాదవ్ ఉన్నారు. రానున్నటువంటి పంచాయితీ ఎన్నికల్లో ఆయన పోటీ చేసేందుకు ఇప్పటికే సన్నాహాలు సిద్ధం చేసుకుంటున్నారు. పంచాయతీలోని ప్రజలకు ఏ సమస్య ఉన్న ఆ సమస్యను పరిష్కరిస్తూ ప్రజలకు చేదోడు వాదోడుగా నిలుస్తూ ముందుకు సాగుతున్నారు. 1983 సంవత్సరం లో ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుంచి పోలుబోయిన మాలకొండయ్య (వాజ్ పాయ్) పార్టీకి వీర విధేయులుగా ఉంటూ స్వర్గీయ మాజీ మంత్రి మాదాల జానకిరాములకి ప్రియ శిష్యునిగా పేరు తెచ్చుకున్నారు. అంతేకాకుండా ఆయన తల్లి పోలుబోయిన వెంగమ్మ వరికుంటపాడు మండలం ఎంపీపీగా కూడా పనిచేసే మండలంలో ఉండేటువంటి ఎంతోమందికి జీవం ఉపాధి కల్పించింది. అంతేకాకుండా వాజ్పాయ్ వరికుంటపాడు పంచాయతీ ఉప సర్పంచ్గా, ఏఎంసి డైరెక్టర్గా, చెరువు ప్రెసిడెంట్గా, టిడిపి మండల ప్రధాన కార్యదర్శిగా, బీసీ సెల్ మండల అధ్యక్షునిగా ఎన్నో పదవులు చేసి మండలంలోని గుర్తింపు తెచ్చుకున్న నేతగా ఎదిగారు. ఆయన స్థానంలో ఆయన తనయుడు శ్రీకాంత్ యాదవ్ ఆయన ఆశయాలను పునికి పుచ్చుకొని తెలుగుదేశం పార్టీ యువత అధ్యక్షునిగా, మండల ప్రధాన కార్యదర్శిగా యూనిట్ ఇంచార్జిగా బాధ్యతలు నిర్వహించారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఆయన శక్తివంచన లేకుండా పార్టీ కోసం కష్టపడి పనిచేశాడు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వైసిపి చేస్తున్నటువంటి ఆగడాలను అడ్డుకొని పనిచేసి ఎన్నో కేసులను సైతం ఎదురొడ్డి నిలబడి పోరాడిన నాయకుడు శ్రీకాంత్ యాదవ్ మొన్న జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో వరికుంటపాడు పంచాయతీలో పార్టీకి మంచి మెజార్టీ తీసుకొచ్చేందుకు కృషి చేశారు. ఆయన ఎన్నో కష్టాలలో ఉన్నను పార్టీ కోసం లక్ష రూపాయలు అప్పు చేసి మరి శాశ్వత సభ్యత్వం తీసుకొని ఎంతోమంది కోటీశ్వరులకు ఆదర్శంగా నిలిచారు. అంతేకాకుండా బలమైన బీసీ సామాజిక





వర్గానికి చెందిన నేతగా మండలంలో గుర్తింపు ఉన్న నాయకుడు శ్రీకాంత్ యాదవ్ ఆయన కానీ పంచాయతీ సర్పంచ్ గా పోటీ చేస్తే ఏకగ్రీవం అయ్యేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయని పోటీ వచ్చినా కూడా ఎవరు ఆయన తాటికే తట్టుకునే పరిస్థితి లేదని పలువురు రాజకీయ నాయకులు చర్చించుకోవడం విశేషం. ప్రస్తుత తెలుగుదేశం పార్టీ పెద్దల ఆశీస్సులు కూడా ఆయనకు మెండుగా ఉన్నాయి.

# పిల్లల సంరక్షణ మన అందరి భాధ్యత

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**జిల్లా బాలల సంరక్షణ యూనిట్ డి సి పి యు సమావేశం.**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూలై 08, (నేటి శుభోదయ),: జిల్లా బాలల సంరక్షణ యూనిట్ (డి సి పి యు) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా ఉండాలని, మారుమూల ప్రాంతాల ప్రజలకు దీనిపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని కోళ్ల ఫామ్స్,ఇటుక బట్టీలు మరియు షాపింగ్ మాల్ లో తదితర అన్నిచోట్ల తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. మణుగూరులో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ గృహం జిల్లా కేంద్రం కి దూరంగా ఉండటం వలన పర్యవేక్షించడానికి అనువుగా లేదని జిల్లా కేంద్రంలో కొత్తగూడెంలో బాలల సంరక్షణ గృహం ఏర్పాటుకు




ప్రణాళికల రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం మణుగూరు లో ఉన్న బాలల సంరక్షణ గృహమును సిడిపిఓ కార్యాలయంగా మార్చాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలోని బాలల సంరక్షణ గృహంలో పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని, సంరక్షణ గృహాలలో నెలకొన్న సమస్యలు మరియు వాటి పరిష్కారానికి చేపట్టవలసిన చర్యల పై వారంలోగా సమగ్ర నివేదిక అందించాలని వెంటనే సమస్యలు పరిష్కరిస్తాము అన్నారు. సంరక్షణ గృహాలలో పిల్లల ఆరోగ్య పై శ్రద్ధ చూపించాలని, ఏదైనా పెద్ద ఆరోగ్య సమస్యలు పిల్లలకు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అధికారుల ను కలెక్టర్ ఆదేశించారు. పిల్లలకు నెలకి ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో బాల్య వివాహాలు అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని పాఠశాలల్లో విద్యార్థినిల హాజరు పర్యవేక్షించాలని ఎవరైతే పది రోజుల కంటే ఎక్కువ సెలవులు ఉన్నాయో అట్టి విద్యార్థినిలను ఆరోగ్య సమస్య లేదా వివాహం ఏమైనా జరిగిందా అని విచారణ చేపట్టాలని అధికారులు ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పిల్లల సంరక్షణ చేపట్టాలని, పిల్లల సంరక్షణ మన అందరి బాధ్యత అని ఆయన అన్నారు. జిల్లాలో ఎన్ని పోక్సో కేసులు నమోదయ్యాయి, జిల్లా స్థాయి, మండల, గ్రామ స్థాయిలలో నమోదు అయిన కేసుల పూర్తి వివరాలను వారం రోజులలోగా నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ నివేదికల ద్వారా ఏ ప్రాంతంలో అయితే ఎక్కువ పోక్సో కేసు నమోదు అయ్యాయో ఆ ప్రాంతంలో అవగాహన సదస్సులు, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి చర్యలు చేపడతామని కలెక్టర్ అన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ కు వచ్చే ఫిర్యాదుల ను జిల్లా, మండల మరియు గ్రామ స్థాయిలో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా చైల్డ్ హెల్ప్ లైన్ అధికారులు ప్రతి నెల మొదటి వారంలో జిల్లాలోని అన్ని పాఠశాలలు, హాస్టల్స్ ల హెడ్మాస్టర్లు మరియు వార్డెన్ లకు ఫోన్ చేసి పాఠశాల లో ఎవరైనా లైంగిక వేధింపులకు గురి అయ్యారా, ఉపాధ్యాయులు పిల్లలను కొట్టడం వంటి చర్యలకు పాల్పడుతున్నారా అని అడిగి,విద్యార్థుల పూర్తి బాధ్యత హెడ్మాస్టర్ లది మరియు హాస్టల్ వార్డెన్ లదే అని స్పష్టం చేయాలన్నారు. ఎవరైనా అటువంటి చర్యలకు పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. అనంతరం చైల్డ్ హెల్ప్ లైన్ 1098 పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి జయలక్ష్మి , సిపిఓ సంజీవరావు, మహిళా శిశు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి లెనీనా,బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిరా మరియు ఐటీ కోర్ సిఐ రాము సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాధికకు ఆర్థిక సహాయం అందించిన హైదరాబాద్ వాసి చంద్రకాంత్ కు అభినందనలు..

**కమిషనర్ పులి శ్రీనివాసులు**



నగర పాలక సంస్థ, గుంటూరు తేది: 8-7-2025 నేటి (శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు/ కృష్ణ/ ప్రకాశం): గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని జిజిహెచ్ ఎదుట జీవనోపాధి కోసం టిఫిన్ బండి పెట్టుకోవాలని కలెక్టర్ ని కోరిన అలవాల రాధికకు నగరపాలక సంస్థ కమిషనర్ స్థలం కేటాయించడంపై వివిధ మీడియా కథనాలకు స్పందించిన హైదరాబాద్ నివాసి సిహెచ్ చంద్రకాంత్ మంగళవారం నగర కమిషనర్ చాంబర్ లో రాధిక, తన కుమారుడు యశ్వంత్ కు రూ.5 వేల నగదు, నూతన బట్టలు అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత రాధికకు జిజిహెచ్ వద్ద పెట్టుకున్న టిఫిన్ బండి దగ్గర ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, రోజువారీ వ్యాపారం ఎలా ఉంది, యశ్వంత్ ఆరోగ్యంపై వివరాలు అడిగి తెలుసుకొని, మాట్లాడుతూ రాధికకు ఏ సమస్య ఎదురైనా తమ దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. రాధిక సమస్యను మీడియా కథనాల ద్వారా తెలుసుకొని గుంటూరు వచ్చి ఆర్థిక సహాయం అందించిన చంద్రకాంత్ ని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు.

## ప్రమాదాల నివారణకు చర్యలు : ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు



ఖమ్మం,**(నేటి శుభోదయ):** ప్రమాదాల నివారణకై విధి నిర్వహణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల కోసం టీ.జీ.ఎస్.ఆర్టీసీ ఖమ్మం రీజియన్ పరిధిలో, ఉమ్మడి ఖమ్మం జిల్లా రీజనల్ మేనేజర్ ఆధ్వర్యంలో, డ్రైవర్లకు శిక్షణా తరగతులను మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు హాజరై శిక్షణా కార్యక్రమం లో పాల్గొన్న ఉద్యోగులందరికీ మద్యపానం వలన జరిగే అనర్థాల గురించి సోదాహరణలతో వివరించారు. అదేవిధంగా బ్రహ్మకుమారిస్ సిస్టర్స్ నుండి గీత ఈ శిక్షణా కార్యక్రమానికి హాజరై, మానసిక ఒత్తిడులను ఎలా అధిగమించాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజనల్ మేనేజర్ మల్లయ్య, ఖమ్మం ఆర్టీసీ డిపో మేనేజర్ దినేష్ కుమార్, మణుగూరు డిపో మేనేజర్, శ్యాం సుందర్ , పిజేడిఐ వినాయకరావు, డి ఐ సురేశ్, అధిక సంఖ్యలో డ్రైవర్లు పాల్గొన్నారు.





## బోనాల పండుగ నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కనీస వసతులు కల్పించాలి కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి



రాజేంద్రనగర్ ప్రతినిధి.జులై8(నేటి శుభోదయ): రాజేంద్ర నగర్ నియోజక వర్గ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని రానున్న బోనాల పండుగ సందర్భంగా ముందస్తు ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలు కోసం రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి జిహెచ్ఎంసి - హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ సర్వీస్ -, మాన్ సూన్ , రాంకీ హైడ్రా అధికారులతో కలిసి డివిజన్ లోని అమ్మవారి దేవాలయాలను పరిసర ప్రాంతాలను పర్యటించడం జరిగింది. రానున్న ఆదివారం బోనాల పండుగ సందర్భంగా దేవాలయ పరిసర ప్రాంతాల్లో రోడ్లు, ప్యాచ్ వర్క్ మరమ్మతు పనులు, భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ గని, విద్యుత్ దీపాలు గని, టెంపరరీ లైట్స్ గానీ, దేవాలయాలకు వచ్చే భక్తులకు ఇబ్బందుకు తలెత్తకుండా పూర్తి స్థాయిలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. అదే విధంగా డివిజన్ పరిధిలోని పల్లెచెరువు ఊర పోచమ్మ, కట్ట మైసమ్మ, దేవాలయంలో సోమవారం, మరియు మంగళ వారం బోనాలు జరుగుతాయి కాబట్టి %+ఎవీజ% సిబ్బంది టెంపరరీ లైట్స్ ఫిట్టింగ్ ప్రజలకు అసౌకర్యంగా కలగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాటు దేవాలయ సుందరీకరణ పనులు పూర్తి చేసి భక్తులకు అసౌకర్యంగా కలగకుండా ఉండే విధంగా చూడాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బలరామ కృష్ణ భక్త భజన మండలి, ఉమ్మడి దేవాలయ కమిటీ సభ్యులు నోముల ప్రకాష్ రావుల భాస్కర్ కాశమౌని అనిల్ ముదిరాజ్ ప్రతాప్ రెడ్డి సురేష్ ముదిరాజ్ డివిజన్ ప్రెసిడెంట్ పాండు యాదవ్ బబ్లు శంకర్ రెడ్డి రాజు మరియు%+ఎవీజ% వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, %ఎవీఔ ఽ ాదీ% సూపర్ వైజర్ లోక్ నాథ్, %ఝాజూఎఽ% సిబ్బంది సురేందర్ %=ూవీఖ×% సిబ్బంది నరసింహ %+ఎవీజ% జవాన్ శేఖర్ సిబ్బంది, పార్టీ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.



# ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పై అసత్య ప్రచారాలు చేసే వారిని కఠినంగా శిక్షించాలి

**- పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్...**

**పొన్నూరు అర్బన్ పోలీస్ స్టేషన్లో టిడిపి నాయకులు ఫిర్యాదు...**



ఉమ్మడి గుంటూరు జిల్లా పొన్నూరు లో.(నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు /కృష్ణ/ ప్రకాశం): విద్వేషాలు రెచ్చగొడుతున్న అంబటి మురళీకృష్ణ ను అరెస్ట్ చేయాలని ఎమ్మెల్యే ధూళిపాల నరేంద్ర కుమార్ అనని మాటలను అన్నట్లుగా అసత్య ప్రచారాలు చేయడమే కాకుండా ఎమ్మెల్యే గారి మాటలను ఎడిట్ చేసి, వీడియోలను మార్ఫింగ్ చేసి వైసీపీ నాయకుడు అంబటి మురళీకృష్ణ బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని, ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన దాడిని రాజకీయ ప్రేరేపిత దాడిగా చిత్రీకరించి దురుద్దేశంతోనే ఈ అసత్య ప్రచారాలకు దిగారని, అంతేకాకుండా గతంలో నియోజకవర్గంలో జరిగిన కొన్ని సంఘటనలను ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ గారి పై ఆపాదించి సమాజంలో ప్రజల్లో ఆయన పట్ల వ్యతిరేక భావం తీసుకుని వచ్చేలా కుట్రపూరితంగా అమ్మటి మురళీకృష్ణ ఆయన బృందం గత కొన్ని రోజులుగా పథకం ప్రకారం పని చేస్తున్నారని వీరందరిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని మరియు ఈ అసత్య కథనాలను





అబూత కల్పనల ప్రచారాలను నిలిపి వేయించాలని పొన్నూరు అర్బన్ సిఐ వీర నాయక్ కి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ మాదల వెంకటేశ్వరరావు, గుంటూరు జిల్లా రైతు విభాగ ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు, పొన్నూరు నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పట్టణ ఫిరోజ్ ఖాన్, అంజుమాన్ కమిటీ అధ్యక్షులు మక్బూల్ బేగ్, మాజీ కౌన్సిలర్లు ఆకుల సాంబశివరావు, అనిశెట్టి వీరబాబు, యర్రసాని శ్రీరామ్ మూర్తి, తోట ప్రసాద్, నాయకులు బాజీ సాహెబ్, చలంశెట్టి సీతారామయ్య, అరె వర ప్రసాద్, కత్తుల రవికిరణ్, కరీముల్లా బాజీ, సుధాకర్ రెడ్డి, సుబ్బారెడ్డి, జఫరుల్లా ఖాన్ ఏపండు, చెన్నయ్య, మద్ది శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి సీనియర్ జర్నలిస్ట్ ఆర్థిక సహాయం



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): కేశంపేట మండల కేంద్రంలో మంగళవారం ఆకస్మికంగా చనిపోయిన నారని హంసమ్మ కుటుంబానికి కేశంపేటకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ సూర్య దినపత్రిక విలేకరి రమణ గౌడ్ రూ. ఐదు వేలు అందజేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షురాలు జూలపల్లి అనసూయమ్మ, పగడాల ఆంజనేయులు, కోట చందు, సాకలి రాములు, గంజి చంద్రయ్య, నారని శ్రీను, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజశేఖర్రెడ్డి సేవలు మరవలేనివి



నేలకొండపల్లి, **(నేటి శుభోదయ):** దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్రెడ్డి సేవలు మరవలేనివని కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ నాయకులు నాయకులు రావెళ్ల కృష్ణారావు అన్నారు. మండలం లోని మోటాపురం లో వైఎస్ఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విగ్రహం కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఆరోగ్య శ్రీ ద్వారా అనేక పేదల ప్రాణాలను కాపాడారని అన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ఫీజు రియింబర్స్మెంట్ పెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రయ్య, బెల్లం శ్రీనివాసరావు. చావా కృష్ణమూర్తి, లక్ష్మణ్, చంటి, కృష్ణమూర్తి,చావాకోటయ్య, కోటేశ్వరరావు, హనుమంత రావు, ప్రభాకర్రావు, టీడీపీ నాయకులు భాగం మురళీ, తెలంగాణ ఉద్యమ నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు. నేలకొండపల్లి లో మార్కెట్ లికమిటి చైర్మన్ సీతారాములు, జెర్రిపోతుల అంజిని, బచ్చలకూరి నాగరాజు బోయిన వేణు కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేట గ్రామంలో కరెంటు కష్టాలు?

**డివిజనల్ ఇంజనీర్ ని కలిసిన నాయకులు**

**21పేజీల వినతి పత్రంతో వివరణ**

**10రోజులలో పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన డి.ఈ శ్యామ్ సుందర్ రెడ్డి**



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో గత కొన్ని నెలల నుంచి రైతులు డీడీలు కట్టిన ట్రాన్స్ఫార్మర్ల మంజూరు, లూజు వైర్లు వేలాడుతున్న విషయంలో అలసత్వం వహిస్తున్న స్థానిక విద్యుత్ అధికారుల తీరుపై 21 పేజీల వివరణాత్మక వినతి పత్రం సమర్పించగా, పది రోజులలో పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారాని, లైన్మెన్ లేక పడుతున్న అవస్థల గురించి వివరించగా సాధ్యమైనంత త్వరగా అలాట్మెంట్ చేస్తామని చెప్పారని కొత్తపేట తాజా మాజీ సర్పంచ్ కామ్లె కార్ నవీన్ కుమార్, తాజా మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్,నాయకులు జగన్ రెడ్డి, కృష్ణ తెలిపారు.

# వైఎస్.రాజశేఖర్ రెడ్డి" జయంతి సందర్భంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే తెల్లం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, జూలై 08, (నేటి శుభోదయ): భద్రాచలం పాత మార్కెట్ సెంటర్ నందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత మహానేత "డా!!వైఎస్.రాజశేఖర్ రెడ్డి" జయంతి సందర్భంగా పాత మార్కెట్ సెంటర్ నందు ఆయన విగ్రహానికి పూలమాల వేసి మహనీయుడికి ఘన నివాళులు అర్పించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ భోగాల శ్రీనివాస్ రెడ్డి మరియు మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జనహృదయ నేత వైయస్

## వైఎస్ అడుగుజాడల్లో యువత నడవాలి

## యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజని



నేలకొండపల్లి,**(నేటి శుభోదయ):** ప్రజల మదిలో తనకంటూ చెరగని ముద్ర వేసుకున్న జనహృదయ నేత స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి అన్నారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజని. మంగళవారం నేలకొండపల్లి మండల కేంద్రం లో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 76 వ జయంతి తో పాటు,నేలకొండపల్లి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగూరి వాసవి జన్మదినాన్ని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహానేత వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈసందర్భంగా అంజిని మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్,రైతులకు రుణమాఫీ లాంటి కార్యక్రమాలు అమలు చేసిన గొప్పనాయకుడన్నారు.ఆయన మరణించినా తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వారు తెలిపారు.రాజశేఖర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తూ ఆయన అడుగు జాడల్లో ముందుకు నడవాలని యువతకు పిలుపు నిచ్చారు. ఈసందర్భంగా పేదలకు అన్నదానం చేశారు.ఈకార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య,పాలేరు నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు, నెల్లూరి భద్రయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ,ఖమ్మం జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బోయిన వేణు,మాజీ సర్పంచి మామిడి వెంకన్న,వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్,దోసపాటి శేఖర్,కుక్కల హనుమంతరావు, రేగురి హనుమంతరావు,లక్కం ఏడుకొండలు,మైస శంకర్,లక్కం ఏడుకొండలు,నేలకొండపల్లి మండల బీసీ సెల్ అధ్యక్షుడు గుడిబోయిన వెంకటేశ్వర్లు,నేలకొండపల్లి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగురి వాసవి,గల్లా జగన్మోహన్ రావు,మార్కెట్ డైరెక్టర్ సూర్య పెల్లి రవి,నేలకొండపల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు యడవెల్లి నాగరాజు,నేలకొండపల్లి ఎస్టీ సెల్ అధ్యక్షుడు దేరావత్ రాధాకృష్ణ,నేలకొండపల్లి సోషల్ మీడియా కోఆర్డినేటర్ ధనావత్ సంతోష్,నేలకొండపల్లి మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మారుతి కోటి,మాజీ ఎంపీటీసీ చిలకల సీతారామమ్మ,నాగిరెడ్డి, కుక్కల ఆదం,మోర మల్లయ్య, కోడి రెక్కల వినోదు,రాయపూడి నారాయణరావు,సుభాన్, బోయినపల్లి శీను,సోడిపొంగు వెంకన్న,కొండబాల రాంబాబు,తోట వాసు,మదర్ సాహెబ్, సోమన బోయిన సాయి నవీన్,గోరింట్ల చంటి,ఆత్మ కమిటీ డైరెక్టర్ కృష్ణ ప్రసాద్ చిట్టింశెట్టి వెంకటేష్ ,కైలాసపు వెంకటేశ్వర్లు,కడియాల నరేష్,పొన్నగని రాంభాస్కర్, కైలాసపు గోపి,రాచకొండ అయ్యప్ప,షేక్.సోందు,సీతారాం సింగ్,రాయపూడి రోహిత్, కర్ణాకర్,లాల్ సాబ్,మన్నె నరేష్, చింతల లక్ష్మీనారాయణ,సతీష్, బాలెబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.

# బడంగ్పేట్లో భూ కబ్జాల వెనుక అధికారుల మౌనం కమిషనర్ కమిషన్లకు తలవంచిన నిర్వాకంపై బీజేపీ ఆందోళన





మహేశ్వరం ప్రతినిధి.జులై8(నేటి శుభోదయ): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పార్కుల స్థలాలు, పబ్లిక్ ప్రాపర్టీలు క్రమంగా భూ మాఫియా చేతుల్లోకి వెళ్తున్నాయి. ప్రజల కోసం కేటాయించిన ఈ స్థలాలు కబ్జా అవుతున్నా, అధికార యంత్రాంగం చేతులెత్తేసినట్టుగా వ్యవహరిస్తోంది. భారతీయ జనతా పార్టీ తరఫున కలెక్టర్ కార్యాలయం, సీడీఎంఏ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయానికి అనేకసార్లు ఫిర్యాదులు చేసినా ం స్పందన శూన్యం. ముఖ్యంగా మున్సిపల్ కమిషనర్ గారు కమీషన్ల కోసం అక్రమాలను ప్రోత్సహిస్తూ, కబ్జాదారుల పక్షాన వ్యవహరిస్తుండటం తీవ్రంగా ఖండించదగిన విషయం.ఇప్పటివరకు ఒక్క విచారణ కూడా ప్రారంభించకుండా, వారి చర్యలతో కబ్జాలను పెంపొందించే పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో బీజేపీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ఈరోజు నిరసన కార్యక్రమం చేపట్టింది. అధికారుల నిర్వాకాన్ని తీవ్రంగా ఖండించిన బీజేపీ నాయకులు, భవిష్యత్తులో ఇటువంటి అక్రమాలను సహించబోమని, ప్రజల హక్కుల కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. "కబ్జాదారులకు కమిషన్లు తీసుకుని అండగా నిలుస్తున్న అధికారుల్ని కూడా బీజేపీ ప్రశ్నించక తప్పదు. ప్రజాసంపత్తి పరిరక్షణకు ఇది ఒక శంఖనాదం" – బీజేపీ హెచ్చరిక. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్లగుడం రామకృష్ణారెడ్డి రాముడి వీర కర్ణ రెడ్డి మాజీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి గౌరవ మాజీ కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి దడిగా శంకర్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తర మల్లేష్ యాదవ్ నవార శ్రీనివాస్ రెడ్డి జక్కిడి మధుసూదన్ రెడ్డి మంగపతి నాయక్ కొంతం ప్రకాష్ రెడ్డి తీగల సురేందర్ రెడ్డి లాల సందీప్ కుంటి భాస్కర్ బంగారు రాజ్ కుమార్ హేమంత్ రెడ్డి అగ్రిసెట్టి సైదులు బిట్టు శశి రెడ్డి కొంత మురళీధర్ రెడ్డి ప్రవీణ్ గౌడ్ లక్ష్మీనారాయణ నగేష్ రాష్ట్ర జిల్లా కార్పొరేషన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చదువుకున్న పాఠశాల పై అభిమానం చాటుకున్న పూర్వ విద్యార్థి ఎమ్ ఏ కే ఫైసల్

## 10వ తరగతి విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్స్ పంపిణీ




సంగారెడ్డి **(నేటి శుభోదయ):** సంగారెడ్డి పట్టణ కేంద్రం జలాల్ బాగ్ లోని గాంధీ సెంట్నరీ హై స్కూల్ 1987-88 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థి ఎమ్.ఏ.కే ఫైసల్ ఉచితంగా స్టడీ మెటీరియల్స్,డిజిటల్ క్లాస్ కంటెంట్ ను అందజేశారు.తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ ఫైసల్ సంగారెడ్డి పట్టణ కేంద్రంలో విదుర పబ్లికేషన్ సహకారంతో గాంధీ సెంట్నరీ పాఠశాలలో నాలుగు లక్షల విలువ చేసే పదవ తరగతి స్టడీ మెటీరియల్స్,డిజిటల్ క్లాస్ కంటెంట్ ను ఉచితంగా అందజేశారు.పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న దాదాపు 36 మంది విద్యార్థులకు ప్రాక్టీస్ మేడ్ ఈజీ స్టడీ మెటీరియల్స్ సంబంధించి 7 పుస్తకాలు, టెక్స్ట్ బుక్ మేడ్ ఈజీ కి సంబంధించిన 6 వర్క్ బుక్ లను ఉచితంగా అందజేయడం జరిగింది. ఒక్కొక్క విద్యార్థికి మొత్తం 13పుస్తకాల చొప్పున రెండు సెట్స్ అందజేయడం జరిగింది. అదేవిధంగా 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థుల కోసం డిజిటల్ క్లాస్ కంటెంట్ ఉచితంగా అందించారు.ఇలాంటి సేవా కార్యక్రమం తో ముందుకు వచ్చిన సీనియర్ జర్నలిస్ట్ ఫైసల్ కు కృతజ్ఞతలు తెలియజేస్తూ శాలువాతో సత్కరించిన పాఠశాల యాజమాన్యం.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ ఫైసల్ మాట్లాడుతూ ప్రపంచంతో పోటీ పడేలా ఇప్పటి నుంచే విద్యార్థులకు మంచి శిక్షణ అందాలనే ఉద్దేశంతో స్టడీ మెటీరియల్స్ డిజిటల్ క్లాస్ కంటెంట్ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. డిజిటల్ కంటెంట్ తో విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభంగా అర్థమవుతాయని అన్నారు.ఇప్పుడు ప్రపంచం మొత్తం డిజిటల్ మయంగా మారిందని, విద్యావ్యవస్థలో కూడా డిజిటల్ లెర్నింగ్ కు ప్రాధాన్యం పెరిగిందని అన్నారు.ఇలాంటి తరుణంలో విద్యార్థులకు ఆన్లైన్ లెర్నింగ్ తప్పనిసరిగా మారింది అన్నారు.10వ తరగతి ప్రతి విద్యార్థి జీవితంలో ఒక టర్నింగ్ పాయింట్ అని,జీవితం లో మనం ఏం చేయాలనుకుంటున్నామొ ఒక నిర్ణయం తీసుకొని ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు.విద్యార్థుల్లో నైపుణ్యం తో పాటు పోటీ తత్వం పెంపొందించుకోవాలని అన్నారు, ఇప్పటి నుండే ప్రతి విద్యార్థి కష్టపడి చదివి 10వ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలతో జిల్లాకు, పాఠశాలకు,తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు.పాఠశాల కరస్పాండెంట్ వినోద్ రెడ్డి మాట్లాడుతూ గాంధీ సెంట్నరీ పూర్వ విద్యార్థి సీనియర్ జర్నలిస్ట్ ఫైసల్ చేసిన సేవా కార్యక్రమం,పాఠశాల పై ఉన్న అభిమానం, అతని మంచితనం సేవాగుణం అభినందనీయమని అన్నారు. అతనిని స్ఫూర్తిగా తీసుకొని పూర్వ విద్యార్థులు పాఠశాల పురోగతికి ముందుకు రావాలని కోరారు.కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు మొహమ్మద్ సిద్దిఖ్, జిల్లా ఫోటో జర్నలిస్ట్ అధ్యక్షులు మహమ్మద్ అరిఫ్, జిల్లా జర్నలిస్టు మసూద్ ఇంతియాజ్ అహ్మద్ ఖాన్, సదాశివ పేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు హాజీ అలీ, జహీరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మిన్ హాజ్, పాఠశాల ప్రిన్సిపల్ పద్మావతి, అకాడమిక్ ఇంచార్జ్ తేజస్విని, కృష్ణ తోపాటు జర్నలిస్టులు హరి, ఆమీర్, ఇబ్రహీం, పాఠశాల సిబ్బంది,ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కరకట్ట పనులు, గోదావరి డ్రైనేజ్ వాటర్ స్లూయిజ్ల ను
# పరిశీలించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూలై 08, (నేటి శుభోదయ),: భద్రాచలంలో రామాలయం టెంపుల్ పరిసరి ప్రాంతం లో వర్ష కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు భాగంగా డ్రైనేజ్ వాటర్ స్లూయిజ్లను, కరకట్ట పనులను పరిశీలించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఐటిడిఏ పిఒ బి.రాహుల్ , ఆర్డీవో



,ఎమ్మార్వో మరియు మండల అధికారులు బృందం. ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి వరద నీరు ఊర్లోకి రాకుండా ముందస్తు చర్యల్లో భాగంగా మోటార్లను తెప్పించి అమర్చారు. అధికారులందరూ అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పై అధికారులకి సమాచారం తెలియజేయాలని తెలిపారు.కరకట్ట పనులను నాణ్యత పాటించి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరా మహిళా శక్తి సంబరాల సమావేశం




కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): కేశంపేట్ మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి సంబరాల సమావేశం ఏర్పాటు చెశారు.ఈ సమావేశానికి మండల అభివృద్ధి అధికారి కిష్టయ్య హాజరైయ్యారు.అనంతరం వారు మాట్లాడుతూ..ప్రభుత్వ సహకారంతో మహిళా సంఘాలు ఎంతో ప్రగతి సాధించయని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు కేంద్రాలు, అమ్మ ఆదర్శ పాఠశాలలకు చైర్మన్ గా ఏర్పాటు. పోల్ట్రీ , డైరీ , పాడి పరిశ్రమ, ఎంటర్ ప్రైజెస్ , సోలార్ యూనిట్లు , ఆర్టీసీ బస్సులు, గోదాం లు , పెట్రోలు బంక్ లు మొదలైన స్కీములు ఏర్పాటు చేసి కోటి మహిళా లను కోటీశ్వరులను చెయ్యడమే ప్రభుత్వం లక్షం అన్నారు.ఈ సమావేశంలో సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య లక్ష్మి ,కార్యదర్శి సుగుణమ్మ కోశాధికారి గీత , మండల ఎపియం భగవంతు , సీసీ లు రామచంద్రయ్య, మల్లేష్ , యాదయ్య , నర్సింహా , సమాఖ్య అకౌంటెంట్ కవిత , వివిధ గ్రామాల అధ్యక్ష , కార్యదర్శి లు మరియు వివోఏ లు పాల్గొన్నారు.

## వెల్నెస్ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 8(నేటి శుభోదయ): మంగళవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రాజశ్రీ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉద్యోగుల వెల్నెస్ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఉద్యోగుల హాజరు రిజిస్టర్ను,ఓపి విభాగాన్ని,ల్యాబ్ ను,స్టోర్ లో ఉన్న ఫార్మసీ విభాగాన్ని, మందుల



నిల్వను,తనిఖీ చేసి రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ సిబ్బంది అందరూ సమయపాలన పాటిస్తూ,రోగులకు అవసరమైన నాణ్యమైన సేవలను అందించాలని, మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, అవసరమైన రోగుల వద్ద నుండి బ్లడ్ శాంపిల్స్ తీసి టీ హబ్ కు పంపించాలని విధుల పట్ల ఎవరు నిర్లక్ష్యం వహించరాదని,లేనిచో శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో వెల్నెస్ సెంటర్ వైద్యాధికారిని డాక్టర్ కృష్ణవేణి మరియు వెల్నెస్ సిబ్బంది ఉన్నారు.

## ఎన్కెపల్లి రైతులకు నష్టపరిహారం తేల్చకుండా
# భూములు తీసుకోవడం సరైంది కాదు
### సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్



చేవెళ్ల నియోజకవర్గం **(నేటి శుభోదయ):** మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎన్కెపల్లి వార్డ్ రెవెన్యూలో సర్వేనెంబర్ 180లో 99.14 ఎకరాల భూమి ప్రభుత్వం గోశాలకు కేటాయిస్తూ సర్కులర్ జారీ చేసి భూమి పూజ చేయడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా కండించారు ఈ సందర్భంగా సిపిఎం చేవెళ్ల డివిజన్



కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంకేపల్లి రైతుల భూములకు ఎలాంటి నష్టపరిహారం తేల్చకుండా భూమి పూజ చేయడం సరైనది కాదు అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో కేంద్రంలో ఉన్నప్పుడు తీసుకువచ్చిన 2013 భూ సేకరణ చట్ట ప్రకారం రైతులకు నష్టపరిహారం చెల్లించాలి లేదా రైతుల కోరుతున్న విధంగా నష్టపరిహారాన్ని తేల్చి తర్వాత రైతుల భూములు తీసుకోవాలని అన్నారు తరతరాలుగా ఆ భూములలో సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పేదలకు అన్యాయం చేయాలని చూస్తే సిపిఎం పార్టీ ఎర్రజెండా ఊరుకోదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు రెవెన్యూ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించి నష్టపరిహారం తేల్చకుండా ఆ భూముల జోలికి రావద్దని విజ్ఞప్తి చేశారు ఎన్కెపల్లి రైతులకు నష్టపరిహారం వచ్చేంతవరకు సిపిఎం పార్టీ వారికి అండగా ఉంటుందని తెలిపారు. ఆ భూమి సాగు చేసుకుంటున్నా వారందరూ దళితులు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే కాబట్టి ప్రభుత్వం రెవెన్యూ యంత్రాంగం వారికి మేలు జరిగేటట్లు నష్టపరిహారాన్ని వెంటనే తేల్చాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మొయినాబాద్ సిపిఎం నాయకులు యెంకెపల్లి రైతులు తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు
# గేటుగా జవాబు ఇచ్చిన కేటీఆర్



రాజేంద్రనగర్ ప్రతినిధి.జులై8(నేటి శుభోదయ): తెలంగాణ రాష్ట్ర ప్రస్తుత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేసిన సవాలును ధీటుగా స్వీకరించిన కల్వకుంట్ల తారక రామారావుకు మద్దతుగా, బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పట్లొల్ల కార్తీక్ రెడ్డి పిలుపు మేరకు తెలంగాణ భవనుకు తరలి వెళ్ళిన మణికొండ మున్సిపాలిటీ నాయకులు గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, గోరుకంటి విఠల్, సుమనలిని, మహేశ్వరం సుమన్, కందాడ ప్రవీణ్, తిరుపతి, రవి సాగర్ తది తరులు పాల్గొన్నారు..

## ఘనంగా ఉండ్రు శ్యాంబాబు పుట్టినరోజు వేడుకలు




వైరా,**(నేటి శుభోదయ):** వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఏడు నూతల బుచ్చి రామారావు గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షుడు జాల పుల్లారావు ఆధ్వర్యంలో మంగళవారం లయన్స్ కంటి హాస్పిటల్ నందు ఉండ్రు శ్యాంబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాటూరుపేటకు చెందిన అనారోగ్యంతో మరణించిన అంబడిపూడి నాగరాజు కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక




సాయం అందజేశారు. గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో వల్లపురం కు చెందిన ఎంద్రాతి మంగయ్య పదివేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ లయన్స్ సభ్యులందరూ తమ తమ పుట్టినరోజులు పెళ్లిరోజుల సందర్భంగా నిండు




మనసుతో సేవా కార్యక్రమాలు చేపట్టాలని తద్వారా మానసిక సంతృప్తి కలుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం పుట్టినరోజు పురస్కరించుకొని కేక్ కట్ చేసి లయన్స్ సభ్యులందరూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు, జిల్లా మహిళా సెలబ్రేషన్ కోఆర్డినేటర్ ఉండ్రు వరలక్ష్మి, లయన్స్ క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు, కోశాధికారి గద్దె నీరజ, జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు, విజిటింగ్ జెడ్ సి బెల్లంకొండ ఆంజనేయులు, తల్లాడ క్లబ్ అధ్యక్షులు కోదూరు నాగేశ్వరరావు, రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేంద్ర రావు, ఎల్ సి ఎఫ్ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు తోటకూర శ్రీకాంత్, నూకల ప్రసాదరావు, గాట్ సభ్యులు కొల్ల రాంబాబు, క్లబ్బు సహాయ కార్యదర్శి కట్ల సురేష్, నల్లమోతు లక్ష్మీనారాయణ, ఏపూరి రాజారావు, పులి కృష్ణార్జున రావు, గొల్లమందల బాబు, మిట్టపల్లి సత్యంబాబు, గ్రేట్ డివిజన్ క్లబ్ కోశాధికారి ఉయ్యూరు రామకృష్ణ, మచ్చా రామారావు,కొమ్మన బోయిన గోపి, గోగుల నాగేశ్వరరావు, చిన్న, లయన్స్ ఐ హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగామహానేత జయంతి వేడుకలు





ఏన్కూర్, **(నేటి శుభోదయ):** దివంగత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేంద్ర ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.... వైయస్సార్ ఒక వైద్యుడిగా ప్రస్థానం ప్రారంభించి రాజకీయ రంగంలో కిందిస్థాయి నుంచి అంచలంచెలుగా ఎదిగి ముఖ్యమంత్రి స్థాయి వరకు ఎదిగిన మహానేత అని అన్నారు. ముఖ్యమంత్రిగా రెండు పర్యాయాలు కొనసాగారని మధ్యలో ప్రమాదవశాత్తు మరణించటం పేద ప్రజలకు తీరని లోటని, బడుగు బలహీన వర్గాలకు సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశపెట్టి పేదల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారని, పేదవాడికి ఆరోగ్యశ్రీ, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి పేదల గుండెల్లోచెరగని ముద్ర వేశారని, ఒక రాజకీయ నేతగా మానవతా విలువలు కలిగిన మహోన్నత వ్యక్తిగా కీర్తిని సంపాదించుకున్నారని కొనియాడారు. వైయస్సార్ పేదలకు ఏది అవసరము చేసి నిరూపించారని, మరణం లేని మహా నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని చెరగని చిరునవ్వుతో రాజకీయాలు చక్కని విలువలు కలిగిన నేతగా పేరు సంపాదించుకున్నారని ఆయన స్పష్టం చేశారు. ఎన్నటికీ ఆయన సేవలు మర్చిపోలేని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లచ్చిరాం నాయక్, మేడ ధర్మారావు, చందులాల్ నాయక్, భూక్య లాలు నాయక్, వాసిరెడ్డి నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సమస్యల పరిష్కరించాలి
### ఖాళీగా ఉన్న ఉర్దు టీచర్ పోస్టులు భర్తీ చేయాలి
### మంత్రి అడ్లూరిని కలిసిన పీసీసీ సభ్యులు మహమ్మద్ జావేద్



హైదరాబాద్, ఖమ్మం, **(నేటి శుభోదయ):** మైనార్టీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని పీసీసి సభ్యులు, ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ కోరారు. ఈ మేరకు అంబేద్కర్ సచివాలయంలో ఆ శాఖా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ముస్లిం మైనార్టీ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రితో మాట్లాడుతూ 24/ఆర్ సి -1/టిఆర్ టి /డిఎస్సీ /2024 ద్వారా డిఎస్సీ ద్వారా 1183 పోస్టులను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అందులో భాగంగా ప్రభుత్వం 29.02.2024 నంబరు అయితే, శిక్షణ పొందిన ఉర్దూ ఉపాధ్యాయ పోస్టుల 523 పోస్టులు భర్తీ చేసింది. మిగిలిన 672 పోస్టులను గత 16 సంవత్సరాలుగా ఖాళీగాఉన్నాయని, వాటిని భర్తీ చేయాలని కోరారు. వీటిని భర్తీ చేయకపోవడంతో ఉర్దూ మీడియం విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని వివరించారు. అంతేకాక ఎస్ సి, ఎస్ టి, బిసి వర్గాల వంటి ఇతర వర్గాల నుండి ఉర్దూ మీడియం శిక్షణ పొందిన ఉపాధ్యాయుల కొరత ఉందని మంత్రికి జీవేద్ చెప్పారు. ఒక్క ఉర్దూ మీడియం టీచర్ పోస్టులు మనిహా తెలుగు, ఇంగ్లీష్, హిందీ, కన్నడ, మరాఠీ వంటి ఇతర మాధ్యమాలకు చెందిన 10,000 కి పైగా నోటిఫైడ్ టీచర్ పోస్టులు పూర్తిగా భర్తీ చేవారని చెప్పారు. ఈ విషయంలో, ఉరు మీడియం ట్రైన్డ్ టీచర్ల వాస్తవ సమస్యను దయచేసి పరిశీలించి, ఖాళీగా ఉన్న 672 ఉర్దూ మీడియం టీచర్ పోస్టుల నియామకానికి వీలైనంత త్వరగా సాధారణీకరించడానికి (డి-రిజర్వ్) అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని నేను మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను. అంతేకాక విదేశాల్లో చదువకునే విద్యార్థులకు ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ లోన్స్ ను వెంటనే విడుదల చేయాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో మహమ్మద్ జావేద్ తో పాటు అబ్దుల్ హఫీజ్, బషీర్, సమీర సుల్తానా, అన్వర్, ఫాతిమా, నిషా సభా, అస్మా తబస్సుం, ఫహిమిదా బేగం, అహ్మదీ బేగం తదితరులున్నారు.





## ఘనంగా శీతల భవాని వేడుకలు



ఏన్కూరు**(నేటి శుభోదయ):** శీతల భవాని పండుగను ఏన్కూర్ మండల వ్యాప్తంగా బంజారా సంస్కృతి, సంప్రదాయాల ప్రకారం ఘనంగా నిర్వహించుకున్నారు. వివిధ తండా ప్రజలు పెద్ద మనుషుల కలిసి మంగళవారం రోజున శీతల పండగ వేడుకను సంప్రదాయ బద్ధంగా చేశారు. ఎంతో పవిత్రంగా జరుపుకొని, శీతల పండగ రోజున ప్రజలు పశుపక్షాదులు ఆరోగ్యంగా ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని నిండుగా వర్షాలు కురవాలని మొక్కుకున్నారు. తండా సరిహద్దు పొలిమేరలో కూడలి వద్ద శీతల భవాని ని ప్రతిష్టించి పూజించి, పురుషులు డప్పు వాయిద్యాలతో కోళ్లు మేకలతో ,మహిళలు బోనాలు ఎత్తుకొని నృత్యాలు చేసుకుంటూ అమ్మవారి ఉన్న ప్రదేశానికి వెళ్లి ప్రత్యేకంగా పూజలు చేసి నైవేద్యం సమర్పించారు .

# అకస్మికంగా ఆర్.ఎం.పి క్లినిక్ లు తనిఖీ
### ఇంచార్జ్ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీదేవి




మంథని/భూపాలపల్లి, జూలై-08 (నేటిశుభోదయ): భూపాల్ పల్లి జిల్లా కేంద్రం లో మంగళవారం మూడు ఆర్ఎంపి, పిఎంపి చికిత్స కేంద్రాలను భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ వైద్యాధికారిణి డాక్టర్ శ్రీదేవి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ఆర్.ఎం.పి, పి.ఎం.పి లు ప్రథమ చికిత్స కేంద్రము అని బోర్డు పెట్టాలని తెలిపారు. రోగ నిర్ధారణ చేసి



మందులు ఇచ్చుట లేదా ఇంజక్షన్లు చేయుట,ఎటువంటి వైద్య మందుల చిట్టిని వాడకూడదు, సెలైన్ బాటిల్స్ ఎక్కించడము చేయకూడదు, రక్త పరీక్షలు,మూత్ర పరీక్షలు, చేయరాదు. అధిక మోతాదు మందులు వాడడం రక్త పరీక్షలు చేయడం అబార్షన్లు చేయడం కాన్పులు నిర్వహించడం చేయరాదు అని హెచ్చరించినారు. కేవలము ప్రథమ చికిత్స మాత్రమే అందించి అర్హతగల ఆసుపత్రులకు పంపించవలెనని సూచించినారు. గతంలో కూడా వీరికి నోటీసులు ఇవ్వనైనది, నిబంధనలను అతిక్రమించి చికిత్స చేసిన వారిపై ప్రభుత్వ ఆదేశానుసారం కఠిన చర్యలు తీసుకొనబడతాయని హెచ్చరించినారు. పక్కనున్నటువంటి మెడికల్ షాపులను సందర్శించి ఆర్.ఎం.పి ల యొక్క ప్రిస్క్రిప్షన్ నందు మందులు అమ్మ రాదని హెచ్చరించినారు. నిబంధనలు ఉల్లంఘించిన మెడికల్ షాపులు సీజ్ చేయాల్సి వస్తుందని సూచించారు. ఈ కార్యక్రమములో పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోహిణి, డెమో శ్రీదేవి, భూపాలపల్లి హెచ్ వి, ఏఎన్ఎం లు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ మధుమేహ పరీక్షలు చేయించుకోవాలి
### లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కే గోవర్ధన్ రెడ్డి




ఆమనగల్లు,జులై08(నేటి శుభోదయ):లయన్స్ క్లబ్ ఆమనగల్లు పత్య నాయక్ సేవా ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆమనగల్లు పత్య నాయక్ క్లినిక్ లో ఏర్పాటు చేసిన మధుమేహ (షుగర్) పరీక్ష కేంద్రాన్ని క్లబ్ అధ్యక్షుడు లయన్ కే గోవర్ధన్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు లయన్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఖచ్చితంగా మధుమేహ పరీక్షలు చేయించుకోవాలని అన్నారు.లయన్స్ క్లబ్ ఉచితంగా నిర్వహించే మధుమేహ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వృద్ధులు,యువకులు మహిళలు ఎవరైనా సరే తప్పకుండా షుగర్ పరీక్షలు చేసుకోవాలని సూచించారు.షుగర్ అదుపులో ఉంటేనే ఆరోగ్యం సమతుల్యతతో ఉంటుందని అన్నారు.ఈ శిబిరంలో 120 మందికి గానూ 70 మందికి మధుమేహం ఉన్నట్లు గుర్తించినట్లు క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ ఎం చంద్రశేఖర్,ఉపాధ్యక్షులు ఎంగలి బాలకృష్ణ,సంయుక్త కార్యదర్శి కొరివి వెంకటయ్య, క్లబ్ సభ్యులు ఉప్పల రాములు,రామ్మోహన్,కర్నాటి కొండల్ రెడ్డి,క్లబ్ పిఆర్ఓ పాషా,ల్యాబ్ టెక్నీషియన్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి అధికారులను వెంటనే బదిలీ చేయాలి
### మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎం. శ్రీనివాస్



మంథని/రామగిరి, జూలై - 08 (నేటి శుభోదయ) : మంథని నియోజకవర్గం రామగిరి మండలం లోని సెంటినరీకాలని లో విలేకరుల సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ ల ఫోరం జిల్లా అధ్యక్షులు ములుమూరి శ్రీనివాస్ మాట్లాడుతూ... సింగరేణి వ్యాప్తంగా ఉన్న లాంగ్ స్టాండింగ్ అధికారులను ఎందుకు బదిలీ చేయడం లేదని ప్రశ్నించారు. వీరిని బదిలీ చేయకపోవడం వల్ల ఒకే ఏరియాలో ఉంటు అవినీతికి పాల్పడే అవకాశం ఉన్నదని అంతే గాక ఫోకల్ పాయింట్ లలో ఉన్న అధికారులు మూడు సంవత్సరాలకు మించి ఉండకూడదు అనే నిబంధన ఉన్న కూడా గత పది సంవత్సరాలుగా ఒకే ఏరియాలో కొనసాగుతున్నారని,ఇది ఎంత వరకు సమంజసం అని అన్నారు.సింగరేణి లో ఉన్న లాంగ్ స్టాండింగ్ అధికారులను వెంటనే బదిలీ చేయాలి. బదలి చేయకుంటే ఈ అంశాన్ని బొగ్గు గనుల శాఖామంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు తీగల శ్రీధర్, మెరుగు శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

## శంషాబాద్ కల్లు కాంపౌండ్ లో బాలిక కిడ్నాప్..







శంషాబాద్ ప్రతినిధి.జులై 8, ( నేటి శుభోదయ) : శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని ఓ కల్లు కాంపౌండ్ లో బాలిక కిడ్నాప్ అయిన సంఘటన ఆర్జిఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సిఐ బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్నగర్ జిల్లా మిడ్జిల్ మండలం కంచన్ పల్లి గ్రామానికి చెందిన లక్ష్మమ్మ ఇద్దరు కూతురులతో ఈనెల 1వ తేదీన బతుకుదెరువు కోసం శంషాబాద్ పట్టణానికి వచ్చి కల్లు కాంపౌండ్ కు వెళ్ళింది. ఈ క్రమంలో ఆమె చిన్న కూతురు అర్చనను దగ్గరికి తీసుకున్నా గుర్తుతెలియని మహిళ మాయ మాటలు చెప్పి కల్లు తాగించి తీసుకొని వెళ్ళిపోయింది గమనించిన లక్ష్మమ్మ ఆమె పెద్ద కూతురు చుట్టుపక్కల వెతికిన ఫలితం లేకపోయింది ఆమె వెంటనే ఆర్జిఐఏ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నమన్నారు.

## కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ
# సర్వసభ్య సమావేశం ఏర్పాటు
### వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనంద్ బాబు గారు ఆధ్వర్యంలో క)



(8-7-2025 నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు/ కృష్ణ/ ప్రకాశం): వేమూరు నియోజకవర్గంలో కొల్లూరు మండలంలో మాజీ మంత్రివర్యులువేమూరు శాసనసభ్యులు నక్కా ఆనంద్ బాబు ఆధ్వర్యం లో కొల్లూరు మండలం లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ఇంటింటికి వెళ్లి వివరించడం జరిగింది తదుపరి కొల్లూరు మండల పార్టీ కమిటీ ఎంపిక కోసం కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసినారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులుగా వెళ్లిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వంగా సాంబిరెడ్డి పాల్గొన్నారు.



## సుమాంజలికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం
# అంద చేసిన డాక్టర్ జోయా చిట్టి రెడ్డి



ఖమ్మం, మధిర(**నేటి శుభోదయ**): ఖమ్మం జిల్లా, మధిర నియోజకవర్గం నుంచి ఇటీవల ఆత్కూరు గ్రామం నుండి ఐ.ఐ.టి. కాన్పూర్ లో ఇంజనీరింగ్ కళాశాలలో ప్రవేశం పొంది ఆర్థిక ఇబ్బందులతో కాన్పూర్ వెళ్ళడానికి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న పెరుమాళ్ళపల్లి రాజు, శాంతి కుమారి కుమార్తె సుమాంజలికి, టెక్సాస్ రాష్ట్రం, అమెరికా నుండి జోయా చిట్టి రెడ్డి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు. కేంద్రీయ విద్యాలయం, ఎన్ టి సి రామగుండంలో విద్యాభ్యాసం చేసి, డాక్టరుగా అమెరికాలో స్థిరపడినది జోయా. సుమాంజలికి అత్త వరుస అయిన జోయా చిన్ననాటి స్నేహితురాలు, పాఠశాల సహావిద్యార్థి, సిరిపురం గ్రామానికి చెందిన గుజ్జు అరుణ, అడ్వకేట్ ద్వారా విషయం తెలుసుకొని, లక్ష రూపాయలు పంపించడం జరిగింది. తన విద్యాభ్యాసానికి లక్ష రూపాయలు సహాయం చేసినందుకు, పెరుమాళ్ళపల్లి సుమాంజలి, ఆమె తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియచేశారు. తను జీవిత కాలం గుర్తుంచుకొనే వ్యక్తి జోయా అని, ఇండియా వచ్చినపుడు తనను కలుసుకొని ధన్యవాదాలు తెలియచేస్తానని సుమాంజలి తెలియచేశారు. తన చిన్ననాటి స్నేహితురాలు సుమాంజలికి సహాయం చేసినందుకు అరుణ కూడా జోయాకు అభినందనలు తెలియచేసింది. సుమాంజలి చదువులో ఇంకా రాణించి అత్యున్నత స్థాయికి చేరుకోవాలని జోయా ఆకాంక్షించారు.

## పాశమైలారం సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో
# 44 కు చేరిన మృతుల సంఖ్య




సంగారెడ్డి,(**నేటి శుభోదయ**): పాశమైలారం సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో మృతుల సంఖ్య 44కు చేరింది. ఈ ఘటనలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిలో మరో ఇద్దరు మృతి చెందారు. పనేషియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆరిఫ్, ధ్రువ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అఖిలేశ్వర్ మృతి చెందారు. ఇవాళ ఇద్దరి మృతితో ఈ ఘటనలో ఇప్పటి వరకూ ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 44కు చేరింది. మరోవైపు నేడు పాశమైలారం సిగాచీ పరిశ్రమకు నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ బృందం రానుంది. ఘటనా స్థలాన్ని బృందం పరిశీలించనుంది. పరిశ్రమలో పేలుడుకు గల కారణాలపై ఎన్‌డీఎంఏతో కలిసి అధ్యయనం చేయనుంది. ప్రమాదానికి గల కారణాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదిక ఇవ్వనుంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో సూచనలు చేయనుంది.

## నియోజవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో పిఏసి కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం ఆధ్వర్యంలో ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు



కాకినాడ జిల్లా/ప్రత్తిపాడు ప్రతినిధి, జులై 8 (నేటి శుభోదయ): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర ప్రజల హృదయాలలో చిరస్మరణీయుడిగా నిలిచారని మాజీ మంత్రి పీఏసీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం అన్నారు. మంగళవారం ప్రత్తిపాడు లయిన్స్ క్లబ్ లో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా వైసిపి ప్రత్తిపాడు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ముద్రగడ ప్రారంభించారు. అనంతరం వైయస్సార్ జయంతి పురస్కరించుకుని కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముద్రగడ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రాజశేఖర్ రెడ్డి పాలన స్వర్ణ యుగమన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కొనసాగించేందుకే జగన్ ఒక ఒక ఆశయంగా పనిచేశారన్నారు.తన తనయుడు గిరిబాబును నియోజకవర్గంలో పార్టీ శ్రేణులంతా తమ సహకారం అందించాలని ఏ కార్యక్రమం చేపట్టిన అందరూ కలిసిమెలిసి పని చేయాలన్నారు. శిబిరంలో రక్తదానం చేసిన దాతలకు ముద్రగడ పద్మనాభం, గిరిబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముందుగా స్థానిక పంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న వైయస్సార్ విగ్రహానికి పార్టీ నాయకులు, శ్రేణులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుడాల విజయలక్ష్మి, ఎంపీపీ సుధాకర్, జడ్పిటిసి రాజేశ్వరి, మండల కన్వీనర్ రామిశెట్టి నాని, బెహరా దొరబాబు, వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ గుడాల వెంకటరత్నం, దలే చిట్టిబాబు, పినిశెట్టి ప్రకాష్, పిల్లా చిన్న, గోళ్ల శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు






# రాచకొండ రైతులకు న్యాయం చేయాలి

**ఆర్డీఓ తహసీల్దార్ కు వినతి పత్రం అందజేత**

**కాంగ్రెస్ పార్టీ నాయకులు మాధగోని జంగయ్య గౌడ్ - మెగావత్ లక్ష్మణ్ నాయక్**

ఇబ్రహీంపట్నం జూలై 8 (నేటి శుభోదయ):మంచాల మండలం రంగారెడ్డి జిల్లా సారి



హద్దుజిల్లాయాదాద్రి.భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంరాచకొండరెవెన్యూ273సర్వేనెంబర్లో సాగుచేసుకొనిజీవనంసాగిస్తున్న మంచాల మండలం పటేల్ చెర్వు తండా నారయణ పురం మండలం ఐదు జొన్నల తండా కాడిల బాయి తండా గిరిజనులకు భూములుసర్వే చేసి రికార్డులు సక్రమంగా సారి చేసి రైతు భరోసా డబ్బులుఅందేలాచేసిరైతులకున్యాయంచేయాలనికోరతూరైతులతోకలిసి. తహసీల్దార్.కార్యాలయనికివిచ్చేసినచౌటుప్పల్ఆర్డీఓశేఖర్.రెడ్డికినారయణపురంమండలంతహశీల్దార్.శ్రీనివాస్.రెడ్డికిచెందినవినతిపత్రంఅందజేసినఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోనిజంగయ్య.గౌడ్.కాంగ్రెస్.పార్టీ నాయకుడు మెగవత్ లక్ష్మణ్ నాయక్.ఈసందర్భంగా. జంగయ్య.గౌడ్.మాట్లాడుతూ గతబిఅర్ఎస్. పార్టీప్రభుత్వం తీసుకు వచ్చిన ధరణి పోర్టల్.వల్లనేరికార్డులుతారుమారు అయ్యిఅర్హులైన రైతులకుఅన్యాయంజరుగుతుందిఅన్నారుతెలంగాణరాష్ట్ర.ముఖ్యమంత్రిరేవంత్.రెడ్డిప్రభత్వ భూమిలో సాగుచేసుకొని.జీవనంసాగిస్తున్నప్రతిఒక్కరైతుకుకాంగ్రెస్.పార్టీ.ప్రభుత్వం అండగా ఉంటుంది అని పలుమారు మీడియాతోమాట్లాడడం.జరిగిందిఅన్నారు.రాచకొండరెవెన్యూ ప్రాంతంలోని.సర్వే నెంబర్ 273లో తాతల నాటి నుండి సాగు చేసుకొని జీవనం సాగిస్తున్న అర్హులైన గిరిజన రైతులుభూములుసర్వేచేసిరికార్డులు సారి చేసి భూ భారతి అన్ లైన్ లో పొంది పర్చి రైతులకు న్యాయం చేసి ప్రభుత్వంఅందజేసేరైతుభరోసాడబ్బులు అందేలా చూడాలనుకోరారు రైతుల పట్ల రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంవహిస్తేకాంగ్రెస్.పార్టీప్రభుత్వం బదలం అవుతుంది అన్నారు నిర్లక్ష్యంచేయకుండారాచకొండరైతుల సమస్యలు వెంటనే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆర్డిఓ గారిని తహసీల్దార్ గారిని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు కావాలి బుగ్గ రాములు ముదిరాజ్ రైతులు మేగవత్ రవి నాయక్ మేఘవత్ జుల నాయక్ ,మెగవాత్ నరేందర్ నాయక్ మేఘావత్ శ్రీధర్ నాయక్ ,మోతీరాం నాయక్ వివిధ తండాల గిరిజన రైతులు పాల్గొన్నారు

# సమస్యలను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆర్జీయం కమిషనర్ జే. అరుణ శ్రీ కీ వినతి పత్రం

### డివిజన్ల పెంపుదలతో రిక్షా కార్మికుల సంఖ్యని పెంచండి

### రిక్షా కార్మికులను అవుట్ సోర్సింగ్ కార్మికులుగా గుర్తించండి

### ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్



మంథని/రామగుండం, జూలై-08 (నేటిశుభోదయ): పెద్దపల్లి జిల్లా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో పని చేస్తున్న రిక్షా




కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో కమీషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కార్పొరేషన్ పరిధిలో 50 డివిజన్లలో ఇంటింటి చెత్త సేకరణ చేసే రిక్షా, ట్రాలీ కార్మికులు 118 మంది వరకు ఉన్నారని, కార్మికుల సంఖ్య తక్కువ ఉండటం వలన, వారి పై పని భారం పెరిగి అనేక ఇబ్బందులు పడుతున్నారని , రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ని రాష్ట్ర ప్రభుత్వం పెంచి నందున , ప్రస్తుతం 50 డివిజన్ల ను 60 డివిజన్లు పెంచడం వల్ల పని విస్తరణ పెరుగుతున్నదని, కార్మికుల సంఖ్య తక్కువ ఉండటం వలన అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన తెలిపారు. కార్మికుల సంఖ్యను పెంచాలని ఆయన కమీషనర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రస్తుతము ఉన్నటువంటి కార్మికులకు ఇస్తున్న జీతాలు అతి తక్కువ గా చెల్లిస్తున్నారని, వీళ్ళకు కనీస వేతనాలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. రాక్ పిక్కర్ కార్మికులను అవుట్సోర్సింగ్ కార్మికులుగా గుర్తించి అన్ని డివిజన్లో కార్మికుల పని విభజన చేసి అందరికీ సమానమైన జీతాలను అందించ వలసిందిగా ఆయన కోరారు. నిత్యం ఈ పని పైనే ఆధారపడి జీవించే బడుగు బలహీన వర్గాలకు చెందిన మహిళ కార్మికులే కనుక వీళ్ళ జీతాలను రివాల్వింగ్ పందుతో సరిపెట్టకుండా కనీస వేతనాలు అమలయ్యే విధంగా కార్పొరేషన్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇట్టి కార్మికులు పారిశుద్ధ్య ఇంటింటి చెత్త సేకరణ తోపాటు వార్డులో పూడవటం, ట్రాక్టర్ పైన వెళ్లడం, కాలువలు మరియు ఇతర పనులకు కూడా ఇంటింటి చెత్త కార్మికులను వాడుకుంటున్నారని, వీరికి సంబంధించిన సంక్షేమాన్ని ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. దీనివల్ల కార్మికులు అనారోగ్యాలకు గురవుతున్నారని, వీరికి కనీస వైద్య సౌకర్యం లేక అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తున్నదని ఆయన పేర్కొన్నారు. కొంత మంది డ్రైవర్లు, ఒక్కరిద్దరు సూపర్వైజర్ లు వారి నోటికి వచ్చిన విధంగా మాట్లాడడం మహిళా కార్మికులను అగౌరవం పరచడం సరైంది కాదని, మహిళా కార్మికులను వేదింపులకు గురి చేస్తున్న వారిని ప్రభుత్వం పరంగా తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో మహిళ నాయకులతో పాటు మహిళ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గుంటూరు టిడిపి పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ పెట్టిన గుంటూరు జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్

### ప్రసన్నకుమార్ రెడ్డిపై జగన్ చర్యలు తీసుకోకపోవడం మహిళలను అవమానించడమే: వేములకొండ శ్రీనివాస్




(ది. 08.07.2025 మంగళవారం నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు/ కృష్ణ/ ప్రకాశం): గుంటూరు జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. గుంటూరు జిల్లా బిసి విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలను గౌరవించడం సామాజిక సభ్యత, సంస్కారం.. తెలుగుదేశం పార్టీ మొదటినుండి మహిళలను గౌరవించి వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు.. కానీ వైసీపీ నేతలు హేయమైన వ్యాఖ్యలతో, అసభ్య పదజాలంతో మహిళలను రోజుకో విధంగా అవమానిస్తున్నారు. మహిళలు పిశాచులు, సంకరజాతి అని సజ్జల రామకృష్ణారెడ్డి... రాష్ట్రంలోని మహిళలు వేశ్యలంటూ వైసీపీ నాయకులు నిస్సిగ్గుగా, అత్యంత అవమానకరంగా మాట్లాడుతున్నా జగన్ రెడ్డి స్పందించకుండా ప్రోత్సహిస్తున్నారు. పొదిలిలో జగన్ పర్యటన సందర్భంగా శాంతియుతంగా నిరసన చేస్తున్న మహిళలపై బీరు బాటిల్స్ తో దాడి చేయించాడు. ఇప్పుడు సొంత పార్టీ నేతలతో మహిళా ఎమ్మెల్యేపై విష ప్రచారానికి తెరలేపారు. మహిళా శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు వైసీపీ దిగజారుడుతనానికి పరాకాష్ట. మహిళల వ్యక్తిత్వ హననానికి పాల్పడుతూ ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన అశ్లీల పదజాలాన్ని ఖండించడానికి కూడా జగన్ రెడ్డి ముందుకు రాకపోవడం మహిళలను అవమానించడమే. మహిళలను చులకనగా చూడటం, వారిపై తప్పుడు ప్రచారం చేయడం వంటి నీచమైన చర్యలు సమాజంలో మహిళల గౌరవాన్ని దెబ్బతీసే కుట్రే. మహిళలను కించపరిచే, అడుగడుగునా అవమానపరిచే నీచ సంస్కృతిని పెంచి పోషిస్తున్నది నిస్సందేహంగా జగన్ రెడ్డే. అసెంబ్లీ సాక్షిగా సీఎం చంద్రబాబు నాయుడు గారి సతీమణిపై వైసీపీ ఎమ్మెల్యేలు అత్యంత జుగుప్సాకర వ్యాఖ్యలు చేశారు. ఫలితంగా 11 సీట్లకే వైసిపి పరిమితమైంది. బాబాయి హత్య కేసులో న్యాయం చేయమని ప్రశ్నించినందుకు వైయస్ సునీతారెడ్డిపై, ఆస్తిలో న్యాయబద్ధమైన వాటా అడిగినందుకు వైయస్ షర్మిలపై సోషల్ మీడియాలో అత్యంత నీచంగా పోస్టులు పెట్టించారు. కన్నతల్లిని, సొంత చెల్లిని తరిమేసిన జగన్ రెడ్డికి మహిళల త్యాగాలు, గొప్పతనం గురించి ఏం తెలుస్తుందని ప్రశ్నించారు.. జగన్ రెడ్డి అండతోనే ప్రసన్నకుమార్ రెడ్డి లాంటి వ్యక్తులు మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడుతున్నారు. వైసీపీ నేత ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు జగన్ రెడ్డి బేషరతుగా మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి. మహిళల ఆత్మగౌరవాన్ని, ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన వైసీపీ నేతలపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ సమావేశంలో ప్రత్తిగడుపు హనుమంతరాజు, దూదేకుల షాహిద్, దుడికి సాంబయ్య, వంగర ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా శీతల పండుగ వేడుకలు



నేలకొండపల్లి, (**నేటి శుభోదయ**): మండలం లోని మంగాపురం చిన్నతండా లో మంగళవారం శీతల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు అంతా కుటుంబ సభ్యులు, బంధువుల తో సందడి నెలకొంది. గిరిజనులు సాంప్రదాయ నృత్యాలతో ఆటా, పాటలతో బోనాలు ఎత్తుకుని ప్రదర్శన నిర్వహించారు. ఆరాధ్య దైవం వద్ద మొక్కులు తీర్చుకున్నారు.. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా నాయకులు ధీరావత్ రాధాకృష్ణమూర్తి మాట్లాడారు...శీతల పండుగ ను ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు, రాము, వసంత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మణికర్ణిక యువజన సంఘ ఉప అధ్యక్షునిగా బాధ్యతను చేపట్టిన మొగలంక శ్రీనివాస్



కాకినాడ జిల్లా, జగ్గంపేట జులై 8 (నేటి శుభోదయ): జగ్గంపేట మణికర్ణిక టీం గత మూడు సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఉన్నారు ఈ రోజు జరిగిన సంఘ కార్యాచలన మీటింగ్ లో సంఘ వ్యవస్థాపక సభ్యులుగా ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన మొగలంక శ్రీనివాస్ గారిని మణికర్ణిక యువజన సంఘ ఉప అధ్యక్షునిగా సంఘ సభ్యులు అందరు కలిసి ఎన్నుకోవడం జరిగింది అని వ్యవస్థపక అధ్యక్షులు గున్నాబత్తుల పూజా అనూష తెలిపారు ఈ సందర్భంగా శ్రీనివాస్ గారిని టీం సభ్యులు అందరు కలిసి సత్కారించారు ఈ కార్యక్రమంలో టీం సభ్యులు వీరబాబు,మణికంఠ, స్వామి, రమేష్, కృష్ణర్జున,లోవ లక్ష్మి పాల్గొన్నారు

# ఘనంగా జరిగిన స్వర్గీయ వైయస్సార్ 76వ జయంతి వేడుక

### స్వర్గీయ వైయస్సార్ విగ్రహానికి ఘన నివాళులర్పించిన నేతలు

### స్వర్గీయ వైఎస్ఆర్ ఆశయాలకు అనుగుణంగా కొడాలి నాని నాయకత్వంలో ముందుకు సాగుతాం

### దేశంలో సంక్షేమ విప్లవం తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి వైఎస్సార్ ం - వైసిపి నాయకులు



గుడివాడ, జులై 8 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వర్గీయ వైయస్సార్ 76వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.పార్టీ రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మట్టా జాన్ విక్టర్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ ఖాసీం అబు, యూత్ అధ్యక్షుడు మెరుగు మాల కాళీ, సీనియర్ నాయకులు పాలేటి చంటి, ఎంపీపీ పేయ్యల ఆదాం, తదితర నేతలు ఈ సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొన్న వైసిపి శ్రేణులు జోహార్ వైయస్ఆర్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం పార్టీ నాయకులు మీడియాతో మాట్లాడుతూ ప్రజల గుండెల్లో ఎప్పుడు చిరస్థాయిగా ఉండిపోయే వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు.పేదవాడి గుండె చప్పుడు బాగా తెలిసిన వ్యక్తినీ పేర్కొన్నారు. వైయస్సార్ చేసిన ఎన్నో గొప్ప పనులు ద్వారా తెలుగువారికి బ్రాండ్ అంబాసిడర్ గా, తెలుగు జాతి ఉన్నంత కాలం చరిత్రలో నిలిచి ఉంటారని పేర్కొన్నారు. దేశంలో సంక్షేమ విప్లవం తీసుకువచ్చిన వ్యక్తి వైఎస్ఆర్ అని కొనియాడారు. తండ్రి బాటలోనే సీఎం వైఎస్ జగన్ పయనిస్తున్నారన్నారు. వైయస్సార్ ఆశయాలకు అనుగుణంగా గుడివాడలో మాజీ మంత్రి కొడాలి నాని నాయకత్వంలో తామంతా ముందుకు సాగుతామని నాయకులు పేర్కొన్నారు. అనంతరం వైయస్సార్ జయంతి కేకులు కట్ చేసిన నాయకులు పార్టీ శ్రేణులకు తినిపించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## “ఆపరేషన్ సేవ్ క్యాంపస్ జోన్” కార్యక్రమం ప్రారంభం



ది.08.07.2025.నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు కృష్ణ ప్రకాశం: “ఆపరేషన్ సేవ్ క్యాంపస్ జోన్” కార్యక్రమం ప్రారంభం.విద్యా సంస్థల పరిసరాల్లో మత్తు పదార్థాల రహిత వాతావరణం కోసం పోలీస్ చర్యలు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ గౌరవ శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, ఈగల్ ఐజీ శ్రీ ఆకే. రవికృష్ణ ఐపీఎస్ గారి మార్గనిర్దేశనలో, గుంటూరు జిల్లా పోలీస్ అధికారి శ్రీ సతీష్ కుమార్ ఐపీఎస్ నేతృత్వంలో “ఆపరేషన్ సేవ్ క్యాంపస్ జోన్” అనే ప్రత్యేక డ్రైవ్‌ను ది.08.07.2025 తేదీ నుండి ది.12.07.2025 తేదీ వరకు జిల్లాలోని అన్నిపోలీస్ స్టేషన్ల పరిధిలో నిర్వహించనున్నారు.



ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు (ది.08.07.2025) జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు తమ స్టేషన్ల పరిధిలోని స్కూల్స్, కాలేజీలకు 100 మీటర్ల దూరంలో ఉన్న షాపులు, బడ్డీ కొట్టులు, కిరాణా దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో పొగాకు ఉత్పత్తులు, సిగరెట్లు, గంజాయి, ఇతర మత్తు పదార్థాల విక్రయాలపై దృష్టి సారించారు. అనుమానిత విక్రయదారులపై తగిన విధంగా చర్యలు తీసుకొని, ఇకపై మత్తు పదార్థాలు అమ్మకుండా స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు.



ఈ సందర్భంగా ఎస్పీ శ్రీ సతీష్ కుమార్ ఐపీఎస్ మాట్లాడుతూ... “యువత భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాల విక్రయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించము. పాఠశాలలు, కాలేజీల సమీపంలో ఈ తరహా చట్ట విరుద్ధ కార్యకలాపాలపై నిరంతరం ప్రత్యేక దాడులు కొనసాగుతాయి.ఎవరైనా మత్తు పదార్థాలు నిల్వ చేసినా, విక్రయించినా వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు.” అలాగే, విద్యాసంస్థల పరిసరాలలోని షాపుల యజమానులు తమ సామాజిక బాధ్యతను గుర్తించి, “ఈ షాపులో సిగరెట్లు మరియు మత్తు పదార్థాలు అమ్మబడవు” అనే బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు, కాలేజీల యాజమాన్యం వారు తమ పిల్లల ప్రవర్తన మరియు నడవడికపై పర్యవేక్షణ కొనసాగించాలని కోరారు. ఎవరి పిల్లలైనా మత్తు పదార్థాలకు బానిసలుగా మారినట్టు తెలిసినట్లయితే, వెంటనే మీ దగ్గరలోని పోలీస్ వారికి సమాచారం అందించాలని, వీరిని డీ-అడిక్షన్ కేంద్రాలకు తరలించి అవసరమైన మార్గదర్శనం అందిస్తామని తెలిపారు. పోలీసు శాఖ మత్తు రహిత సమాజ నిర్మాణం కోసం కట్టుబడి పని చేస్తోందని, ప్రజలు ఈ లక్ష్య సాధనలో పూర్తి సహకారం అందించాలని ఎస్పీ కోరారు.

## గాంధీ భవన్ లో వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు





రాజేంద్రనగర్ ప్రతినిధి.జులై8(నేట శుభోదయ): దివంగత వై ఎస్ రాజశేఖర్ జన్మదిన అన్ని పురస్కరించుకొని గాంధీభవన్లో రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. అనేక ప్రముఖులు రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పిసిసి జనరల్ సెక్రెటరీ కుమారి అబ్దేశి సదాలక్ష్మి సమక్షంలో రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల సందర్భంగా సదాలక్ష్మి ఆధ్వర్యంలో గాంధీభవన్లో నిర్వహించిన వైస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సదాలక్ష్మి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి పూలతో ఘనంగా నివాళులర్పించారు. స్వాతంత్రంలో ఉమ్మడి తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా పని చేసిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి రెండు రాష్ట్రాల ప్రజల కోసం ఎంతో కృషి చేశారని ఆమె కొనియాడారు.చేసిన వినలేని కృషిని ఆమె కొనియాడారు. రాజశేఖర్ రెడ్డి లేకుంటే బ్రిటిష్ పరిపాలన నుంచి భారతదేశానికి విముక్తి కల్పించారని ఆమె అన్నారు. పోరాటాలు అనేక ఉద్యమాలు నిర్వహించి బ్రిటిష్ వారిని తరిమికొట్టి వారి నుంచి భారతదేశానికి విముక్తి కలగజేసిన మహనీయుడని సదాలక్ష్మి కొనియాడారు. ప్రతి ఒక్క భారతీయుడుస్వాతంత్ర సమరయోధుల్లో తన పోరాటాలను గుర్తు చేసుకుని ఆయన ఆశయ సాధన కోసం పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. దేశం కోసం ఎన్నో ఉద్యమాలు పోరాటాలు నిర్వహించిన విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలని ఆమె ఇటు పలికారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఆమె అన్నారు. మహనీయుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి మహనీయుడని పలువురు అభివర్ణించారు.

## రాచపల్లిలో మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



కాకినాడ జిల్లా/ప్రత్తిపాడు ప్రతినిధి, జులై 8 (నేటి శుభోదయ): పండ్ల తోటలు సాగు చేసే చిన్న,సన్న కారు రైతులకు ప్రభుత్వం ప్రోత్సా హం అందిస్తుందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ అన్నారు.



మంగళవారం ప్రత్తిపాడు మండలం రాచపల్లి గ్రామంలో ఉపాధిహామీ పథకం లో రైతులకు పండ్ల తోటలు, పూల తోటలు పెంపకంపై రైతులకు అవగాహన కల్పించారు. అధికారులు, కూటమి నాయకులు రైతులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యప్రభ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గంలో ఉద్యాన వన తోటలు, పండ్ల,పూల తోటలు పెంపకంతో సన్న, చిన్న కారు రైతులు వృద్ధి సాధించడం జరుగుతుంది అన్నారు. ఈ పథకం ద్వారా సన్నకారు, చిన్నకారు రైతులకు కొబ్బరి, మామిడి, జీడి మామిడి, నిమ్మ , నారింజ,సపోటా, పామాయిల్, గులాబీ, మల్లె తోటలు పెంచుకోవచ్చు అని ఎమ్మెల్యే తెలిపారు. ఏడాది కి ఎకరాకు 40 వేలు రూపాయలు చొప్పున మూడు సంవత్సరాలు పాటు రైతుకి ప్రభుత్వం నిర్వహణ ఖర్చులు ఇస్తుంది తెలిపారు. పొలాల్లో కోతుల బెడద అధికంగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి రైతులు తీసుకొని వచ్చారు. త్వరలోనే అటవి సిబ్బంది తో మాట్లాడి ఆ సమస్య పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొమ్ముల కన్నబాబు, అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ మెంబర్, మాజీ సర్పంచ్ బుద్ధరాజు గోపిరాజు, నియోజవర్గ జనసేన సమన్వయకర్త మేడిశెట్టి సూర్యకిరణ (బాబీ) మార్కెట్ కమిటీ చైర్మన్ బద్ది మణి రామారావు, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ సింగిలి దేవి సత్తిరాజు, సత్యం శెట్టి సీతబాబు, ఎంపీడీవో ఎం వి ఆర్ కుమార్ బాబు, ఏపీవో కుమార్ స్వామి, టెక్నికల్ అసిస్టెంట్ మహేంద్ర, గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ కూటమి శ్రేణులు పాల్గొన్నారు

# గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ ఆరో వార్డులో సుపరిపాలన మన ఎమ్మెల్యే తొలి అడుగు కార్యక్రమం నిర్వహణ

**ఇది మనసున్న ప్రభుత్వం**
**ఏడాది పాలనలోనే అన్ని వర్గాలకు మేలు**
**జాబ్ మేళా ద్వారా యువతకు ఉద్యోగాలు**
**కార్పొరేషన్ లోన్లతో జీవనోపాధి**
**వార్డుల్లో అభివృద్ధి పరుగులు**
**గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**

(నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు/ కృష్ణ /ప్రకాశం): ఆరో వార్డులో సుపరిపాలన-మన ఎమ్మెల్యే తొలి అడుగు కార్యక్రమం



నిర్వహణ ఇది మనసున్న ప్రభుత్వమని, నిరుపేదల తలరాతలు మార్చే



ప్రభుత్వమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. సుపరిపాలన-మన ఎమ్మెల్యే తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని ఆరో వార్డు రైలుపేటలో ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. సుపరిపాలనకు సంబంధించిన కరపత్రాలను స్థానికులకు అందజేసి.. ఏడాది కాలంలో ప్రభుత్వం సాధించిన విజయాల గురించి వివరించారు. ప్రతి పథకం తమ జీవితాలను మార్చే వెలుగు రేఖ అని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. చిన్నారుల నుంచి వృద్ధులకు వరకు తమకు అందిన పథకాల గురించి ఎమ్మెల్యే నసీర్ అడగకుండానే వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైలుపేట ప్రాంతంలో అడుగుపెట్టాలంటే దుర్భరంగా ఉండేదని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పరిస్థితులను పూర్తిగా మార్చేశామని తెలిపారు. గుంతల రోడ్లకు మహర్దశ తీసుకొచ్చామని, వీధి లైట్లు ఏర్పాటు చేశామని వెల్లడించారు. మంచినీటి సరఫరా విషయంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ప్రజల దాహార్తిని తీరుస్తున్నామని వెల్లడించారు. ఇవే కాకుండా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం తల్లికి వందనం, పింఛన్ల పెంపు, కార్పొరేషన్ లోన్లు అందిస్తున్నామని తెలిపారు. ఇదే కాకుండా గుంటూరు తూర్పు



నియోజకవర్గంలో జాబ్ మేళా ద్వారా సుమారు వెయ్యి మంది నిరుద్యోగులకు బతుకు బాట చూపించామని చెప్పారు. అందుకే సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఇది మనసున్న ప్రభుత్వమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సజీలా, రాజా మాస్టర్,కార్పొరేటర్ సమత, శ్రీను నాయక్, పూర్ణ సింగ్, పోతురాజు చంద్ర శేఖర్,బాజీ మాస్టర్, మస్తాన్ రెడ్డి, కొనకల్ల సత్యం,ఫిరోజ్, గంట కిరణ్, లోకేష్, కొత్తూరి వెంకట్, వలి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వై.యస్. రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

**కాంగ్రెస్పార్టీ మండల అధ్యక్షులు అయిలి ప్రసాద్**



మంథని, జూలై -08 ( నేటిశుభోదయ): వై.యస్. రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వోడ్నాల



శ్రీనివాస్, ఎరుకల ప్రవీణ్, మంథని సత్యం, అజీమ్ ఖాన్, అయిలి ప్రసాద్ మాట్లాడుతూ.....మంథనిలో డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నత విద్యను అభ్యసించి ఐదు రూపాయలకే వైద్యాన్ని అందించి వారు ప్రజాసేవను ప్రారంభించడం జరిగింది.1983లో మొదటిసారిగా శాసనసభకు ఎన్నికై మంత్రిగా బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా ప్రతిపక్ష నాయకునిగా పార్టీకి ప్రజలకు ఎన్నో సేవలు అందించడం జరిగింది. 2003లో పాదయాత్ర ద్వారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొత్తం పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకొని తన పాదయాత్ర ద్వారా అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రావడానికి వారు ఎంతో కృషి చేశారు.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం రోజు మొదటి సంతకం రైతులకు ఉచిత కరెంటు ఫైల్ మీద సంతకం చేయడం జరిగింది.సంక్షేమం అభివృద్ధి అంటే రాజశేఖర్ రెడ్డి అనే విధంగా వారు రైతులకు రుణమాఫీ, జలయజ్ఞం అనే పేరుతో ప్రాజెక్టులు రూపకల్పన చేసి సాగునీరు తాగునీరు అందించడం జరిగింది.ఇల్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లులు, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా అనేక మందికి ఉచిత వైద్యాన్ని అందించడం జరిగింది.పేదింటి బిడ్డల ఉన్నత విద్య కోసం ఫీజు రియంబర్స్మెంట్, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి 108 సదుపాయం, మహిళలకు పావుల వడ్డీకి రుణాలు, అభయహస్తం పేరుతో వృద్ధులకు పింఛన్లు అనేక పరిశ్రమలు, విశ్వవిద్యాలయాలు, ఐఐటి లు నెలకొల్పడం జరిగింది. వై.యస్. రాజశేఖర్ రెడ్డి సహాయ సహకారంతోటి శ్రీధర్ బాబు,శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును పూర్తి చేయడం జరిగింది.మంథని ప్రాంతంలో అనేక విద్యాసంస్థలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమ%శీ%లో మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# సమగ్ర ప్రణాళికతో గుంటూరు నగరాభివృద్ధి

**ఆటోనగర్ లో సౌకర్యాలు కల్పించాలి**
**శానిటేషన్, మంచినీరు కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలి**
**జీజీహెచ్ కు దాతల సహకారం అభినందనీయం**
**శాశ్వత అభివృద్ధికి చర్యలు చేపడితే ప్రయోజనం**
**వెల్ఫేర్ సెంటర్ పనులు వేగవంతం చేయాలి**
**డీఆర్సీ సమావేశంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**



(నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు/ కృష్ణ/ ప్రకాశం): ఆటోనగర్ ప్రాంతం ఎందరో కార్మికులకు గుండెవంటిది. ఇక్కడ వందల మంది కార్మికులు తమ జీవనోపాధిని కొనసాగిస్తున్నారు. గత ప్రభుత్వం ఆటోనగర్ ను గాలికొదిలేసింది. దీంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా మంచినీటి సౌకర్యం, శానిటేషన్, అవసరమైన రుణాలు వంటి సౌకర్యాలు కల్పించాలి. దీని కోసం సరైన ప్రణాళికలు రూపొందించాలి. నిధులు ఎక్కువగా కేటాయించాలి. అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ కోరారు. గుంటూరులోని కలెక్టరేట్ లో మంగళవారం నిర్వహించిన డీఆర్ సీ సమావేశంలో గుంటూరు నగరాభివృద్ధిపై ఎమ్మెల్యే సమగ్ర ప్రణాళికను సమావేశం ముందుంచారు. జిల్లా ఇన్చార్జి మంత్రి కందుల దుర్గేశ్, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర, వెస్ట్ ఎమ్మెల్యే గల్లా మాధవి, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ పాల్గొన్న సమావేశంలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడారు. గుంటూరు ప్రభుత్వాస్పత్రి అభివృద్ధికి దాతల చేయూత బాగుందని, ఇప్పటి వరకు తాము పిలుపునిచ్చిన వెంటనే ఎందరో దాతలు స్పందించారని తెలిపారు. తద్వారా నూతన బిల్డింగ్ నిర్మాణాలు, వైద్య పరికరాలు సమకూర్చు కోగలుగుతున్నామని వెల్లడించారు. దీంతోపాటు ప్రభుత్వం అందించే నిధులను సమగ్రంగా వినియోగించుకుని శాశ్వత ప్రాతిపదికన వైద్య సేవలందించేలా ప్రణాళికలు రూపొంచాలని సూచించారు. అదే సమయంలో వెల్ఫేర్ సెంటర్ లో చేపట్టిన నిర్మాణాలను త్వరగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇవి అందుబాటులోకి వస్తే పేదలకు మరింత మెరుగైన వైద్యం అందుతుందని చెప్పారు. ఆటోనగర్ లో శానిటేషన్ మెరుగుపరిస్తే కొత్త దుకాణాలు ఏర్పాటు చేస్తారని, దీనికి నిధులు కేటాయించాలని కోరారు. ఇక్కడ పని చేసే వారు ఇప్పటికీ మంచినీరు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి సమగ్ర ప్రణాళిక అవసరమని వివరించారు.

## బోనాల పండుగ నేపథ్యంలో రాజనర్ సర్కిల్ పరిధిలో మౌలికసదుపాయాలు కల్పించాలి

రాజేంద్రనగర్ ప్రతినిధి.జులై8(నేటి శుభోదయ):రాజేంద్ర నగర్ నియోజక వర్గ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని రానున్న బోనాల పండుగ సందర్భంగా ముందస్తు ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలు కోసం రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి జిహెచ్ఎంసి - హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ శివరాజ్ బోర్డ్, మాన్ సూన్ , రాంకీ హైడ్రా అధికారులతో కలిసి డివిజన్ లోని అమ్మవారి దేవాలయాలను పరిసర ప్రాంతాలను పర్యటించడం జరిగింది. రానున్న ఆదివారం బోనాల పండుగ సందర్భంగా దేవాలయ పరిసర ప్రాంతాల్లో రోడ్లు, ప్యాచ్ వర్క్ మరమ్మతు పనులు, భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ గని, విద్యుత్ దీపాలు గని, టెంపరరీ లైట్స్ గానీ, దేవాలయాలకు వచ్చే భక్తులకు ఇబ్బందుకు తలెత్తకుండా పూర్తి స్థాయిలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. అదే విధంగా డివిజన్ పరిధిలోని పల్లెచెరువు ఊర పోచమ్మ, కట్ట మైసమ్మ, దేవాలయంలో సోమవారం, మరియు మంగళ వారం బోనాలు జరుగుతాయి కాబట్టి జిహెచ్ఎంసి సిబ్బంది టెంపరరీ లైట్స్ ఫిట్టింగ్ ప్రజలకు అసౌకర్యంగా కలగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాటు దేవాలయ సుందరీకరణ పనులు పూర్తి చేసి భక్తులకు అసౌకర్యంగా కలగకుండా ఉండే విధంగా చూడాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బలరామ కృష్ణ భక్త భజన మండలి, ఉమ్మడి దేవాలయ కమిటీ సభ్యులు నోముల ప్రకాష్ రావుల భాస్కర్ కాశమౌని అనిల్ ముదిరాజ్ ప్రతాప్ రెడ్డి సురేష్ ముదిరాజ్ డివిజన్ ప్రెసిడెంట్ పాండు యాదవ్ బబ్లు శంకర్ రెడ్డి రాజు జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, హైదరాబాద్ మెట్రో



వాటర్ వర్క్స్ శివరాజ్ బోర్డ్ సూపర్ వైజర్ లోక్ నాథ్, టి ఎస్ డి సి, ఎస్ పి డి సి, ఎస్ పి డి సి సిబ్బంది సురేందర్ రాంకీ సిబ్బంది నరసింహ జిహెచ్ఎంసి జవాన్ శేఖర్ సిబ్బంది, పార్టీ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## సింగరేణి అభివృద్ధికి కృషిచేసిన జనరల్ మేనేజర్లు వీరే

ఇల్లందు,(**నేటి శుభోదయ**): సింగరేణి కాలరీస్ కంపెనీ ఇల్లెందు ఏరియాలో ఎంతో మంది జనరల్ మేనేజర్లు సమర్థవంతంగా పనిచేసి సింగరేణి సంస్థ అభివృద్ధికి కృషిచేసారు. 1986 నుండి 2024 వరకు 38 సంవత్సరాలలో ఇల్లెందులో సింగరేణి సంస్థకు 21 మంది జనరల్ మేనేజర్లుగా పనిచేసారు. 1984, 1985లో సింగరేణి కాలరీస్ కంపెనీ ఇల్లెందు ఏరియాలో సి. ఎస్. పనాస్కర్ ఎడిషినల్ చీఫ్ మైనింగ్ ఇంజినీర్ గా పనిచేసారు. అప్పట్లో ఎడిషినల్ చీఫ్ మైనింగ్ ఇంజినీర్ ఇల్లెందు ఏరియాకు అధిపతిగా వుండేవారు. తర్వాత కాలంలో ఇల్లెందులో సింగరేణి సంస్థకు జనరల్ మేనేజర్లుగా టి. గోపాలరావు, ఎన్.బి.కె.మూర్తి, ఆర్.వి.ఎస్.ఎన్.రాజు, కె.ఆర్.సి.రెడ్డి, ఎస్.ఆర్. సోన్వాల్కర్, ఎం.కె. బెంజమిన్, జి. సంగమేశ్వరరావు, ఎ.పురుషోత్తం, కె.జె. అమర్ నాథ్, ఆర్.ఎస్.మంత్రి, డి.సురేష్, కె. సుగుణాకర్ రెడ్డి, కె.వి.రమణమూర్తి, యం.విజయబాబు, వై.రాజేశ్వర రెడ్డి, కె. లక్ష్మీనారాయణ, ఎం. సురేష్, పి.వి. సత్యనారాయణ, ఎం.సుబ్బారావు, ఎం. షాలెం రాజు, జాన్ అహ్మద్ పనిచేసారు. ప్రస్తుతం ఇల్లెందు ఏరియా జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్య 2024 డిసెంబర్ 1వ తేదీ నుండి పనిచేస్తున్నారు. గతంలో పనిచేసిన జనరల్ మేనేజర్లలో నలుగురు చీఫ్ జనరల్ మేనేజర్లు ఉండడం విశేషం. ఇల్లెందులో చీఫ్ జనరల్ మేనేజర్ ఎ. పురుషోత్తం నాలుగు సంవత్సరాల ఏడు నెలల పాటు అత్యధిక కాలం పనిచేసారు. జనరల్ మేనేజర్ జి. సంగమేశ్వరరావు నాలుగు సంవత్సరాలు పైగా పనిచేసారు. జి. సంగమేశ్వరరావు అక్టోబర్ 14, 1996 నుండి నవంబర్ 30, 2000 వరకు పనిచేయగా ఎ. పురుషోత్తం డిసెంబర్ 1, 2000 నుండి జూన్ 30, 2005 వరకు పనిచేసారు. ఈ వివరాలను సీనియర్ జర్నలిస్ట్ ఎస్.వి. సూర్యనారాయణ నేటి శుభోదయ ప్రతినిధికి తెలియజేసారు.

## పురుగులన్నం తినలేక పస్తులుంటున్నాం

### రేవంత్ పాలనలో గురుకుల విద్యార్థుల కన్నీటి గోడు



కామారెడ్డి,(**నేటి శుభోదయ**): అన్నంలో పురుగులు, పప్పుచారులోనూ పురుగులు, చివరికి తాగే నీళ్లలోనూ అవే దర్శనమిస్తుండటంతో గిరిజన గురుకుల కళాశాల విద్యార్థినులు ఆందోళనకు దిగారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డిలో నిజాంసాగర్ ప్రధాన రహదారిపై సోమవారం రాస్తోరోకో చేపట్టారు. విషయం తెలిసి అక్కడికి చేరుకున్న తహసీల్దార్ ప్రేమ్‌కుమార్, అదనపు కలెక్టర్ విక్టర్‌తో విద్యార్థినులు తమ గోడు వెల్లబోసుకున్నారు. అన్నంతోపాటు కూరలు, స్నాక్స్‌లోనూ పురుగులే ఉంటున్నాయని, వాటిని తినడం వల్ల తమకు తరచూ కడుపునొప్పి వస్తున్నదని రోదిస్తూ చెప్పారు.

## ప్రతి పేదవారి ముఖంలో చిరునవ్వు చూడాలన్నది చంద్రబాబు లక్ష్యం

### గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

పట్టణంలోని 32,22 వార్డుల్లో సుపరిపాలనలో తొలి అడుగు...ఇంటింటి ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే

ప్రజలతో మమేకమవుతూ ఇంటింటికి వెళ్లి కూటమి సంక్షేమాన్ని వివరించిన ఎమ్మెల్యే రాము



గుడివాడ జులై 8 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాలకు ఇది తొలి అడుగు మాత్రమేనని, రానున్న నాలుగేళ్లలో మరింత అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు అందిస్తామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గుడివాడ పట్టణంలోని 32,22 వార్డుల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలతో మమేకమవుతు ఇంటింటికి తిరిగి ఎమ్మెల్యే రాము ఏడాదిగా కూటమి ప్రభుత్వ సంక్షేమ ,అభివృద్ధి పాలనను వివరించే కరపత్రాలను ప్రజానీకానికి పంపిణీ చేశారు. ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, సంక్షేమ పథకాల అమలులో ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజల ప్రశ్నలకు ఆయన ఓపికగా సమాధానం చెబుతున్నారు. రైలు పేటలో స్థానికులు డ్రైనేజీ సమస్య చెప్పడంతో తక్షణమే అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే రాము... సమస్యను పరిష్కరించాలని సూచించారు. 24 గంటల్లో నివేదిక అందించాలని అధికారులకు ఎమ్మెల్యే రాము చెప్పారు.వార్డు పర్యటనలో భాగంగా ప్రజలు తెలిపిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే రాముతో పాటుగా కూటమి నాయకులు, టిడిపి శ్రేణులు ఎమ్మెల్యే రాముతో కలిసి ఇంటింటి ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వం ప్రధాన ధ్యేయమని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని అందిస్తుండడంతో ప్రజలు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. సుపరిపాలనలో తొలి అడుగు ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకొని మరింత అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే రాము అన్నారు. ముందుగా వార్డు పర్యటనలకు వస్తున్న ఎమ్మెల్యే రాముకు మంగళ హారతులతో మహిళలు, పూలమాలలతో స్థానిక ప్రజలు,కూటమి శ్రేణులు ఘన స్వాగతం పలుకుతున్నారు. ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, సీనియర్ టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య, లింగం ప్రసాద్, డాక్టర్ గోర్జీ సత్యనారాయణ, గోకవరపు సునీల్, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే రాము వెంట ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.

## పేదల అభివృద్ధి , సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

### రైతులకు విత్తనాలు పంపిణీ చేసిన వైరా ఎమ్మెల్యే.




ఏన్కూర్,(**నేటి శుభోదయ**): దశలవారీగా ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ తప్పక నెరవేరుస్తుంద ని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. మంగళవారం ఏన్కూర్ రైతు వేదికలో పెసర, కందులు ,మినుములు వరి,విత్తనాల పంపిణీ చేశారు . ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ.... రైతు బంద్ పేరుతో 14 కోట్ల 85 లక్షల రూపాయలు రైతులకు తొమ్మిది రోజుల్లోనే రైతుల ఖాతాల్లోకి జమ చేసిన ఘనత దేశంలోనే కాంగ్రెస్ పార్టీకి దక్కిందని, దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతులకు బోనస్ ఇచ్చామని తెలిపారు. పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందజేస్తుందని దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు ఉచితంగా సన్న బియ్యం అందిస్తుందని, మహిళలకు ఉచిత బస్సు పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని




ఆయన తెలిపారు. గత ప్రభుత్వం పనికిరాని ప్రాజెక్టులను ప్రవేశపెట్టి అప్పుల పాలు చేసి కెసిఆర్ ఫామ్ హౌస్ కూర్చున్నాడని, గత ప్రభుత్వంలో ఏ ఒక్క ఇల్లు ఇవ్వకుండా కాలయాపన చేసి ప్రజలను మభ్య పెట్టారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవారు గర్వంగా బతకాలని ఉద్దేశంతో అనేక సంక్షేమ పథకాలను తీసుకువస్తుందని అన్నారు.ఏన్కూర్ మండలంలో సుమారు 600 ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసినట్లు తెలిపారు. ఎంత కష్టమైనా ఏన్కూరు మండలంలో ఉన్న మారుమూల గ్రామాలలో సిసి రోడ్లను వేయిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 2 లక్షల రూపాయల వరకు బోనస్ ఇచ్చిందని తెలిపారు. ఏన్కూరు మండలంలో సుమారు 28 కోట్ల ఆరు లక్షల 49,428 రూపాయల రైతులకు రుణమాఫీ చేసిందని, 3761 మంది రైతులకు రుణమాఫీ ద్వారా లబ్ధి పొందినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, ఏవో నరసింహారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, మాజీ ఎంపీటీసీ లచ్చిరాం నాయక్, మేడ ధర్మారావు, మాలోతు నరసింహారావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, పంతగాని నరేష్, సురేష్ లెనిన్, నిమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ విస్తరణ అధికారులు లహరి, బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ఐటీ వింగ్ జిల్లా కార్యదర్శిగా అమర్నాథరెడ్డి



పులిచెర్ల, జూలై 8,(నేటి శుభోదయ) :పులిచెర్ల మండలం పోశంవారిపల్లికి చెందిన అమర్నాథరెడ్డిని వైసిపి ఐ ట్రైనింగ్ చిత్తూరు జిల్లా కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు కేంద్ర పార్టీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. తనను నియమించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన 76వ వేడుకల్లో యాచారం కాంగ్రెస్ పార్టీ నాయకులు

### యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మస్కు నరసింహ



ఇబ్రహీంపట్నం జూలై 8 (నేటి శుభోదయ): యాచారం మండల పరిధిలోని యాచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మస్కు నరసింహ మాట్లాడుతూ స్వర్గీయ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి 76వ జన్మదిన వేడుకల్ని ఘనంగా జరిపారు ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రజలు మరువలేనటువంటి పథకాలను అమలు చేశారు రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు ఇప్పటికీ ప్రజలకు అందుబాటులోనే ఉన్నాయి అప్పట్లో 108 అంబులెన్స్ సేవలు సామాన్యుడికి చాలా దగ్గరగా అందుబాటులో ఉండేటట్టు చూశారు ఆరోగ్యశ్రీ పేద ప్రజలకు దేవుడిచ్చిన వరం లాగా అందరి మనసులో



మరిచిపోలేని నాయకునిగా నిలిచాడు ఉచిత విద్యుత్ రైతులకు అందించి మరొకసారి ఆయన సేవలు గుర్తు చేసుకునేటట్టు నిలిచిపోయాయి రైతులకు రైతు రుణమాఫీ అదేవిధంగా రైతులకు క్రాప్ లోన్స్ కూడా ఇవ్వాలని పట్టుబట్టి ప్రభుత్వంలో అమలు చేసిన ఘనత స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి చెందుతుంది అన్నారు ఈ సందర్భంగా కేకును కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు జన్మదిన వేడుక కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అక్బర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఓబీసీ సెల్ అధ్యక్షులు తిరుమలేష్ కిసాన్ సెల్ అధ్యక్షులు పాండురంగారెడ్డి యువత కాంగ్రెస్ అధ్యక్షులు జగన్ ఈశ్వర్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సుబేధార్ నాగేశ్వరావు కు ఘన నివాళులు అర్పించిన ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు డా.బూర్ల రామాంజనేయులు గారు

### నాగేశ్వరావు కుటుంబానికి న్యాయం చేస్తాం స్థానిక శాసన సభ్యులు రామాంజనేయులు

### నల్గొండ ఆసుపత్రి సిబ్బంది వ్యవహారం పై అక్కడి ముఖ్యమంత్రి కి పిర్యాదు చేస్తాం



పల్నాడు జిల్లా పత్తిపాడు నియోజకవర్గం (నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు కృష్ణ ప్రకాశం)పెదనందిపాడు మండలం వరగాని గ్రామం నందు బుధవారం ఉదయం గ్రామం లోని స్వగృహం వద్ద నాగేశ్వరావు భౌతికాయాన్ని సందర్శించిన ప్రత్తిపాడు శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రమాద వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం పై కుటుంబ సభ్యులు ఆయనకు వివరించారు.ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ దేశం కోసం పోరాడే సైనికుల పట్ల వారు వ్యవహరించిన తీరు పై రామాంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలియపరిచి విచారణ





జరిపిస్తామని కుటుంబ సభ్యులకు తెలియపరిచారు. మా ప్రభుత్వం ద్వారా కుటుంబాన్ని ఆదుకుంటామని చెప్పారు. అయన వెంట తహసీల్దార్ హేనప్రియ, పంచాయతీ కార్యదర్శి నాగయ్య, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.. తదనంతరం నాగేశ్వరావు కుమారుడు వెంకట అభిషేక్ మృతదేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## శంషాబాద్ లో వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జన్మదిన వేడుకలు



శంషాబాద్ ప్రతినిధి. జులై8 (నేటి శుభోదయ): పంజాగుట్ట లోని వైయస్సార్ సర్కిల్ వద్ద వైఎస్ఆర్ విగ్రహానికి శంషాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దలు తెలంగాణ ఉప ముఖ్యమంత్రివర్యులు బట్టి విక్రమార్క తెలంగాణ పిసిసి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారు కేవీపీ రామచంద్ర రావు గిడుగు రుద్ర రాజు, మంత్రులు ఎమ్మెల్యేలు అంజన్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ శివసేన రెడ్డి గారితో కలిసి పాల్గొన్న శంషాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వెంకట్ అన్న కార్పొరేషన్ చైర్మన్లు నాగేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్, ఎస్ ఏ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది పాల్గొనడం జరిగింది

## ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డుల ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

### - జిల్లా సంక్షేమ అధికారి కీసర రాంగోపాల్ రెడ్డి

ఖమ్మం,(**నేటి శుభోదయ**): సాహసాన్ని ప్రదర్శించి ఆపదలో ఉన్న బాలబాలికలను రక్షించిన బాలలు, స్వచ్ఛంద సంస్థలకు జిల్లా మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ 2025%-%26 సంవత్సరానికి ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డుల కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి కీసర రాంగోపాల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన ఆవిష్కరణలు, అసాధారణ ప్రతిభాపాటవాలు, ఆటలు, కళలు, సాహిత్యం, సామాజిక సేవ, ధైర్య సాహస కార్యక్రమాలు తదితర అంశాలలో అవార్డులను అందజేయబడతాయని సంక్షేమ అధికారి తెలిపారు. ఈ అవార్డుల కోసం 5 ఏళ్ళు ఆ పైబడి, 18 ఏళ్ళు లోపు ఉన్న బాలబాలికలు (31 జూలై 2025 నాటికి) ఉండాలని తెలిపారు. అవార్డును పొందేందుకు స్వచ్ఛంద సంస్థలు, ఏడేళ్ల ఆపైన బాలబాలికల కొరకు అద్భుతంగా కృషి చేసి వారి జీవితాల్లో మార్పు తెచ్చినవై ఉండాలని సంక్షేమ అధికారి అన్నారు. అర్హులైన బాలబాలికలు, స్వచ్ఛంద సంస్థలు ఆన్ లైన్లో https://awards.gov.in అనే వెబ్ సైట్ లో 31 జూలై, 2025 లోపు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఇట్టి వెబ్ సైట్ నందు దరఖాస్తును సమర్పించిన వారు, అట్టి దరఖాస్తు కాపీని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, కలెక్టరేట్, రెండవ అంతస్తు, రూమ్ నెం. ఎస్ 31, వి.వి. పాలెం, ఖమ్మం నందు సమర్పించాలని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటన లో పేర్కొన్నారు.

## ప్రజల మన్ననలు పొందిన ప్రజానాయకుడు వైయస్ఆర్



పులిచెర్ల, జూలై 8,(నేటి శుభోదయ) :పులిచెర్ల మండలం కల్లూరు లో మంగళవారం వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ మంత్రి మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల మన్ననలు పొందిన ప్రజానాయకుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర నాయకులు వల్లివేడు పృథ్వి రెడ్డి, ఎంపీపీ సురేందర్ నాథ్ రెడ్డి,వైసీపీ మండల అధ్యక్షులు నాదముని రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, గోవింద రెడ్డి,అమరనాథ రెడ్డి,సర్పంచులు గిరిధర్ రెడ్డి,నటరాజ వైసీపీ నాయకులు, రెడ్డి ప్రకాష్, నరసింహులు శెట్టి, మురవత్ భాష, మునీర్ ఖాన్, నాగిరెడ్డి, ఆనంద నాయుడు, రాజమూర్తి, నిరంజన్ రెడ్డి, షౌకత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిలో శాకంబరీ ఉత్సవాలు ప్రారంభం

### దుర్గమ్మని దర్శించుకుంటున్న భక్తులు



విజయవాడ, జులై 8 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) విజయవాడలోని ఇంద్రకీలాద్రి కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శాకంబరీ ఉత్సవాలు మంగళవారంనుంచి ప్రారంభమయ్యాయి. ప్రతి ఏడాది ఆషాఢ మాసంలో నిర్వహించే శాకంబరీ మహోత్సవాలు మంగళవారం నుంచి 10వ తేదీ గురువారం వరకు జరుగనున్నాయి. శాకంబరీదేవి రూపంలో దుర్గమ్మని కూరగాయలతో విశేషంగా అలంకరించారు. భక్తులకు మూడు రోజుల పాటు ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. భక్తులు భారీగా తరలి వస్తుండటంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. దుర్గమ్మ దర్శనం కోసం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అమ్మవారికి విరాళంగా భక్తులు కూరగాయలు సమర్పిస్తున్నారు. ఆలయం పరిసర ప్రాంతాలను కూరగాయలతో దేవాలయ అధికారులు ప్రత్యేకంగా అలంకరించారు.ఆలయ పూజారులు, వలంటీర్లు ప్రత్యేక ఏర్పాట్లతో ఇంద్రకీలాద్రి కళకళలాడుతోంది. విఘ్నేశ్వర పూజ, రుత్విక్ వరుణ, పుణ్యాహ వచనం, అఖండ దీపారాధన, అంకురార్పణ నిర్వహించనున్నారు.సాయంత్రం కలశస్థాపన, అగ్నిప్రతిష్టాపన, మండపారాధన, హారతి, మంత్రపుష్పము, ప్రసాద వితరణ జరుగనుంది. ఉత్సవాల సందర్భంగా దుర్గమ్మ ఆలయం వద్ద భక్తులు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఆర్జిత సేవలకు ఆన్‌లైన్ బుకింగ్‌లో ఆలయ అధికారులు మార్పులు చేశారు.

## కొత్తపల్లి గ్రామ పలు అభివృద్ధి కార్యక్రమాల పర్యటన ఎమ్మెల్యేకి వినతిపత్రం

### సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం నాయకులు కోరారు

### కొత్తపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ కావలి జగన్



ఇబ్రహీంపట్నం జూలై 8 (నేటి శుభోదయ): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మల్రెడ్డి రంగారెడ్డికి కొత్తపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 32,178,182,222,242, వివిధ రైతుల పట్టా భూములకు రైతు భరోసా రావడం లేదు ఇట్టి భూమి లో అందరూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నిరుపేదలు ఉన్నారని అన్నారు. అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు . గ్రామంలో బస్తి దావకాన ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి పోలె శివ, శాఖ సభ్యులు శ్రీను, యాదయ్య, చంద్రయ్య, కృష్ణ,జంగయ్య, మొగులయ్య, రాములు పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ క్యాంటీన్ లో అన్నదానం

### తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యం లో ప్రతీ మంగళవారం నిర్వహణ



కాకినాడ జిల్లా జగ్గంపేట జులై 08 (నేటి శుభోదయ): జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట పట్టణం స్థానిక పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో జగ్గంపేట జనసేన ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారు.ఈ రోజు అన్నదానం కార్యక్రమం ని జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరై క్యాంటీన్ ను ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ మా నాయకుడు పవన్ కళ్యాణ్ గారు స్ఫూర్తితో డొక్కా సీతమ్మ క్యాంటీన్ గత సార్వత్రిక ఎన్నికల అనంతరం నుంచి నిర్వహిస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో మాధరపు వీరబాబు,కురుముల్లా నాగేశ్వరావు, బుదిరెడ్డి శ్రీనివాస్,సూరపురెడ్డి నరేష్,సత్తి సోమరాజు,గంధం శ్రీను,మొగిలి గంగాధర్,అంకం ఓం,గోన శివ కనకరాజు,శ్రీమన్నారాయణ,ముత్యాల సుబ్బారాయుడు,పులి ప్రసాద్ ఇతరులు పాల్గొన్నారు

## ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు

### స్థానిక మండల కేంద్రంలో గల వైయస్సార్ విగ్రహం వద్ద ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్



దమ్మపేట ప్రతినిధి నేటి శుభోదయ- రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు దమ్మపేట వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్బంగా మండల వైస్సార్సీపీ సీనియర్ నాయకులు చారుగుండ్ల ప్రదీప్, అడపా సాయి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ఆర్ వివిధ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్టాన్ని అభివృద్ధిపథంలో నడిపారని అయన ఉమ్మడి రాష్ట్ర ప్రజలకు అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి కార్యకర్తలు బొల్లిన ఉదయ్, మొహ్మద్ బాబ్జాన్, శ్రీరామ్, బత్తుల సాయి,కొండా యుగంధర్,అన్నవరపు నాగేంద్ర, శ్రీకాంత్, గోపి తదితరులు పాల్గొన్నారు